సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

సంపుటి 18 | సంచిక 263
సోమవారం | 14 జూలై 2025 | హైదరాబాద్
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, అషాఢ మాసం శుక్ల పక్షం బహుళ చవితి రా.11.51 వరకు, ధనిష్ట ఉ.7.40 వరకు వర్జ్యం సా.2.42 నుంచి 4.16
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.30 నుంచి 1.22 వరకు తిరిగి మ.3.06 నుంచి 3.58 వరకు

# రాజ్యసభకు నలుగురు

## నామినేట్ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- వివిధ రంగాలలో అనుభవజ్ఞులకు చోటు
- ఎక్స్ వేదికగా అందరికీ అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



6లో

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యసభకు నలుగురిని నామినేట్ చేశారు. ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ నికం, మాజీ దౌత్యవేత్త హర్ష్ వర్ధన్ శ్రింగ్లా, చరిత్రకారిణి డాక్టర్ మీనాక్షి జైన్, కేరళకు చెందిన ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త సదానందన్ మాస్టర్‌లను రాజ్యసభకు నామినేట్ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేసిన ప్రముఖ వ్యక్తులకు ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు.

# ఇరాన్ అధ్యక్షుడి హత్యకు కుట్ర



6లో

బయటపడ్డ సంచలన నివేదిక

గత నెలలో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. అనంతరం ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించడంతో దాడులు ఆగిపోయాయి. అయితే తాజాగా ఓ సంచలన నివేదిక బయటకొచ్చింది. యుద్ధంలో భాగంగా జూన్ 16న ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడిలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజిష్కియాన్ గాయపడ్డారని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) అనుబంధ ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదిక తెలిపింది.

## ఇజ్రాయెల్ డ్రోన్ దాడి



### ఆరుగురు చిన్నారుల దుర్మరణం

ఇజ్రాయెల్ ఇటీవల జరిపిన డ్రోన్ దాడిలో ఆరుగురు చిన్నారులు సహా పది మంది దుర్మరణం చెందారు. మంచి నీరు తెచ్చుకునేందుకు వెళ్లిన సమయంలో వారిపై దాడి జరిగినట్టు స్థానిక ఎమర్జెన్సీ సర్వీసుల అధికారులు ఆదివారం ఈ విషయాన్ని వెల్లడించారు.

వివరాలు-6లో

## జాతిపిత గాంధీ మనవడికి ఘోర అవమానం



6లో

### తుషార్ గాంధీని అవమానించి మీటింగ్ నుంచి వెనక్కి పంపిన తుర్కౌలియా జెడియు నేత

జాతిపిత మహాత్మా గాంధీ జన్మస్థలమైన మోతీహారిలో బాపు ముని మనవడు తుషార్ గాంధీకి ఘోర అవమానం జరిగింది. మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీని అవమానించి మీటింగ్ నుంచి వెనక్కి పంపారు.

## వైవిధ్య నటనకు పెట్టని కోట

- మేటి నటుడికి కడసారి వీడ్కోలు
- జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ముగిసిన కోట అంత్యక్రియలు
- తెల్లవారుజామున కన్నుమూసిన కోట శ్రీనివాసరావు
- గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వైనం
- అంతిమ సంస్కారాలు నిర్వహించిన పెద్ద మనవడు శ్రీనివాస్

తెలుగు తెరపై క్యారెక్టర్ ఆర్టిస్టుగా, కామెడీ విలన్ గా , కమెడియన్ గా , విలన్‌గా, వందల సినిమాల్లో నటించారు కోట శ్రీనివాసరావు. ఈయనని అభిమానించే వారందరు ముద్దుగా కోట అని పిలుస్తారు. సినిమాల్లోకి రాకముందు స్టేట్ బ్యాంకులో పని చేసిన కోట.. మంచి ఉద్యోగం, మంచి జీతం వదిలేసి తనకు సినిమాల్లోకి అడుగులు వేశారు. ప్రాణం ఖరీదు (1978) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యాడు.



8లో

## దేశంలో కొత్త 'బ్రహ్మోస్' పరీక్షా కేంద్రం

- రక్షణ రంగంలో భారత్ మరింత స్ట్రాంగ్'
- రాజకీయ విభేదాలు ఉండొచ్చు కానీ, శత్రుత్వాలు ఉండొద్దు
- అధికారం అంటే బాధ్యత, త్యాగం, ప్రజా ప్రయోజనాల పరిరక్షణ
- 'కాకోరీ ఘటన' శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తాం
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు

లఖ్‌నవూలో కొత్తగా ఏర్పాటైన బ్రహ్మోస్ ఏరోస్పేస్ పరీక్షా కేంద్రంతో రక్షణ రంగంలో భారత్ ఆత్మ నిర్భరత మరింత బలోపేతం అవుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దాని వల్ల ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు.



6లో

## సరికొత్త శకానికి నాంది



- సహకార రంగానికి కొత్త దిశ
- త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన
- విశ్వవిద్యాలయం స్థాపన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించిన తెలంగాణ ఐసీఎం ఉద్యోగులు

వివరాలు-3లో

## ఘనంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

పట్టువస్త్రాలు, బోనం సమర్పించిన సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ

- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి విచ్చేసిన రేవంత్ రెడ్డి
- ఇతర మంత్రులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు

సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించిన మంత్రి కొండా సురేఖ. సీఎంతో పాటు అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, తదితరులు.



3లో

## అంతా ఇంతే!




ఇద్దరూ కలిసి 'పుష్ప'ని ఫాలో అవుతున్నట్టున్నారు

## రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమైంది

- వచ్చేది బీసీల రాజ్యమే, ఇది ఇక ఎవరూ ఆపలేరు
- బీసీ రిజర్వేషన్లపై దీర్ఘకాలికంగా పోరాటం చేస్తాం
- పార్టీలకతీతంగా బీసీలు ఏకం కావాల్సిందే
- 42% రిజర్వేషన్లకు ఎవరు అడ్డొచ్చినా పోరాటం చేయాల్సిందే
- భద్రాచలం బీసీల సమర శంఖారావం సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్

మెజార్టీగా ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు కరివేపాకు లాగా వాడుకుని, తరతరాలుగా బీసీలను రాజకీయంగా దగా చేస్తున్నారని, ఇక బీసీలంతా ఒక్కటై రాజకీయంగా యుద్ధం మొదలైంది.



2లో

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజల కోసమే
- విద్యా, వైద్య, రంగాల అభివృద్ధికి పెద్దపీట
- ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



3లో

## తీన్మార్ మల్లన్నపై అగ్రకుల దాడి

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడిని ఖండిస్తున్నాం
- బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం
- ఇది పూర్తిగా అప్రజాస్వామిక చర్య
- గూండాలను పెంచి పోషించడం తగదు
- ఎమ్మెల్సీ కవితకు హితవు
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



7లో

## రాజకీయ హంగులు, ఆర్భాటాలేనా ?



3లో

- పరిపాలన అంటే శంకుస్థాపనలు చేయడం కాదు
- పక్కా ప్రణాళికలతో ప్రాజెక్టులను నిర్మించాలి
- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు సాక్ష్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

సూర్య
హైదరాబాద్
సోమవారం
14 జూలై 2025





# బీసీల చైతన్యం కోసం పర్యటన

### మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు (మాస్) కటకం నర్సింగరావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలను చైతన్యం చేసేందుకు జిల్లాల పర్యటన చేస్తున్నట్లు మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు తెలిపారు. ఆదివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం రోజు సంగారెడ్డి జిల్లా లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని గళ్ళు గళ్ళు నుండి ఢిల్లీ స్థాయి వరకు బీసీ ఉద్యమాన్ని చేపట్టి బీసీలకు రావలసిన రాజ్యాధికార వాటాను సాధించేంత వరకు నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల్లోకి వెళ్తామన్నారు. తమతో కలిసి వస్తున్న వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, డా. ఆవుల వెంకట్ యాదవ్, పెద్దపూర బ్రహ్మయ్య రజక, జలబోయిన కృష్ణ యాదవ్ తో సంగారెడ్డి నియోజకవర్గంలో బీసీ మేధావులను, విద్యావేత్తలతో, కుల సంఘాల నాయకులతో ముఖా ముఖి సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగట్ల మనోహర్, అంబటి విశ్వనాథం, ప్రకాశం, మధునాల నర్సింలు దొడ్ల శ్రీనివాస్, ఈశ్వరయ్య, చింత ఆనంద్ కుమార్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహంకాళీ బోనాలు

- ప్రత్యేక పూజ నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు
- తెలంగాణ సాంస్కృతిక సారథి డాక్టర్ వెన్నెల గద్దర్ ప్రత్యేకంగా ఆధ్వర్యంలో బోనాలు
- బోలకపూర్ నుంచి ప్రారంభమైన బోనాలు శ్రీ ఉజ్జయిని ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించి తొలి బోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు. తెలంగాణ సాంస్కృతిక సారథి డాక్టర్ వెన్నెల గద్దర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బోనాలు సమర్పించారు బోలాపూర్ నుండి ప్రారంభమైన బోనాల ఊరేగింపు సికింద్రాబాద్ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయానికి చేరుకొని సమర్పించారు. అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి బోనాల ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయని, తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జూన్ 26 న గోల్కొండ బోనాలతో ప్రారంభమైన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు జూలై 1 బల్కంపేట శ్రీ రేణుకా ఎల్లమ్మ కళ్యాణం ఈరోజు చారిత్రాత్మక లష్కర్ బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. సర్వేజన సుఖినోభవంతు అందరూ బాగుండాలని తెలంగాణ సంక్షేమం అభివృద్ధి బాగుండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.



## గాంధీభవన్లో గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ వారోత్సవాలు



హైదరాబాద్ : గాంధీభవన్లో గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ వారోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సుస్థిర విజ్ఞాన సదస్సు - స్వదేశీ మేళా కార్యక్రమం జరిగింది. సదస్సులో డిప్యూటి స్పీకర్ రామచంద్రనాయక్, కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ పాల్గొన్నారు. సదస్సులో ఏర్పాటు చేసిన గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలతో నివాళులర్పించిన, డిప్యూటీ స్పీకర్, కార్పొరేషన్ చైర్మన్ . మహాత్మా గాంధీ వేషధారణలో ఆకట్టుకున్న చౌటుప్పల్ ట్రినిటీ విద్యాసంస్థల విద్యార్థులు.

# తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి

- గాల్లోకి కాల్పులు జరిపిన గన్మెన్
- కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి
- కవితపై తీన్మార్ మల్లన్న ఆగ్రహం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లిలోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై ఆదివారం ఉదయం దాడి జరిగింది. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మల్లన్న కార్యాయలంపై దాడికి దిగారు. కవిత చేస్తున్న బీసీ ఉద్యమాన్ని మల్లన్న తప్పుబడుతూ వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయంలోని ఫర్నిచర్, కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ఈ క్రమంలో ఆందోళనకారులను అడ్డుకునేందుకు తీన్మార్ మల్లన్న గన్మెన్ గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరిపినట్టు సమాచారం. ఈ ఘటనలో జాగృతి కార్యకర్త సాయికి బుల్లెట్ గాయాలయ్యాయి. దీంతో అతన్ని రామ్నగర్లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని మల్కాజిగిరి డీసీపీ పద్మజ తెలిపారు. దీనికి సంబంధించి ఇంకా తమకు ఫిర్యాదు అందలేదన్నారు. ఫిర్యాదు వస్తే సీసీటీవీ ఫుటేజ్లు పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

**కవితపై తీన్మార్ మల్లన్న ఆగ్రహం**

తన కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడిపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత, ఆమె కుటుంబం తనపై హత్యాయత్నానికి తెగబడిందని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో బీసీ ఉద్యమం ఆగిపోతుందనుకుంటే అది భ్రమేనని మల్లన్న చెప్పారు. హైదరాబాద్లో మీడియాతో ఆయన మాట్లాడారు. కవిత అనుచరుల దాడిలో నా చేతికి గాయమైంది. నా గన్మెన్ నుంచి తుపాకీ లాక్కుని కాల్పులు జరిపేందుకు యత్నించారు. ఈ తరహా దాడులు చేసినంత మాత్రాన బీసీలు, అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకొచ్చేందుకు మేం చేసే ప్రయత్నం ఇసుమంత కూడా తగ్గదు. మరింత రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తాం. ఇలాంటి వాటికి నేను భయపడను. రాసి పెట్టుకోండి.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత మాదని హెచ్చరించారు. బీసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై మేం పోరాడుతుంటే కవితకు ఎందుకు బాధ? ఉనికి కోసం అయితే కేసీఆర్ను అడగాలని సూచించారు. కేసీఆర్, కేటీఆర్పై ఉన్న ఫ్రస్టేషన్ మాపై చూపిస్తామంటే కుదరదని, ఈ ప్రభుత్వం మా సలహాలను స్వీకరిస్తోందన్నారు. పొరపాట్లు జరిగితే సరిచేసుకుంటోందని, ఇలాంటి దాడులతో మరింత దిగజారి ప్రజల్లో చులకన కావడం తప్ప ఇంకేమీ ఉండదన్నారు. సహచర ఎమ్మెల్సీపై దాడులకు ప్రేరేపించిన కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు.



### ఆడబిడ్డలను గౌరవించే

# తెలంగాణలో ఇలాంటి వ్యాఖ్యలేంటి

- మహిళల పై అనుచిత వ్యాఖ్యలు చేసే వాళ్లు రాజకీయాల్లోకి ఎలా వస్తరు
- నిరసన తెలిపేందు కు వెళ్లిన జాగృతి కార్యకర్తలపై కాల్పులేంటి?
- తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించాలి
- కాల్పులు జరిపిన గన్ మెన్లను డిస్మిస్ చేయాలి
- తీన్మార్ మల్లన్న పై శాసన మండలి చైర్మన్, డీజీపీకి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫిర్యాదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆడబిడ్డలను ఎంతగానో గౌరవించే తెలంగాణలో చట్టసభలో సభ్యుడిగా ఉన్న వ్యక్తి హేయమైన వ్యాఖ్యలు చేయడం దారుణమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని చైర్మన్ నివాసంలో గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు లేఖతో పాటు తనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలతో కూడిన పెన్ డ్రైవ్ అందజేశారు. చైర్మన్ కు ఉన్న విచక్షణ అధికారాలను ఉపయోగించి తీన్మార్ మల్లన్న సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలను శాసన మండలి ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలోనూ కాల్పులు జరపలే

తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతోన్న రోజుల్లోనూ పోలీసులు, నాయకుల గన్ మెన్లు ఏ ఒక్క రోజు కాల్పులు జరిపిన దాఖలాలు లేవని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆదివారం మండలి చైర్మన్ ను కలిసి ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన నివాసం ఎదుట మీడియాతో మాట్లాడారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు జాగృతి కార్యకర్తలు ఆయన కార్యాలయానికి వెళ్లారని తెలిపారు. వాళ్లు దాడి చేస్తేనే తమ వాళ్లు ప్రతిదాడి చేశారని.. ఇంతమాత్రానికే గన్ ఫైర్ చేస్తారా అని ప్రశ్నించారు. ఒక ఆడబిడ్డ ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారా అని నిలదీశారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోబోనని తేల్చిచెప్పారు. తాను మామూలు ఆడబిడ్డను కాదు.. అగ్గిరవ్వను అని హెచ్చరించారు.

సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారని ఇద్దరు మహిళా జర్నలిస్టులను అరెస్టు చేశారని.. తనపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేసినా సీఎం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. తన కుటుంబ సభ్యులపై ఒకతీరు.. తెలంగాణ ఆడబిడ్డనైన తన వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డ వారిపై మరోలా వ్యవహరిస్తారా అని నిలదీశారు. తీన్మార్ మల్లన్నపై సీఎం చర్యలు తీసుకోకపోతే ఈ వ్యాఖ్యలు వెనుక ఆయన ఉన్నారని భావించాల్సి వస్తుందన్నారు. జాగృతి కార్యకర్తలపై కాల్పుల ఘటనను సీరియస్ గా తీసుకోవాలన్నారు. సీఎం, డీజీపీ వెంటనే స్పందించి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాలన్నారు. ఎమ్మెల్సీనైనా తనపై చేసిన వ్యాఖ్యలనే పట్టించుకోకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటన్నారు. తాను ఏడాదిన్నరగా బీసీల కోసం ఉద్యమిస్తున్నానని.. ఏ ఒక్కరోజు కూడా తాను తీన్మార్ మల్లన్నను ఒక్కమాట కూడా అనలేదన్నారు. అలాంటప్పుడు తనపై అనుచిత వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలతో రాజకీయాల్లోకి రావాలంటేనే మహిళలు భయపడే పరిస్థితి ఇలాంటి ఘటనలతో ఉత్పన్నమవుతుందన్నారు. తీన్మార్ మల్లన్న బీసీ కాబట్టి ఏది పడితే అది మాట్లాడితే చెల్లుతుందని అనుకోవడం సరికాదన్నారు.

**కాల్పుల ఘటన వెనుక ప్రభుత్వమే ఉంది**

తెలంగాణ జాగృతి కార్యకర్తల ఘటన వెనుక ప్రభుత్వ హస్తం ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. జాగృతి కార్యకర్తలపై కాల్పులు, దాడి, తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీపీ ఆఫీస్ లో ఫిర్యాదు చేశారు. ఆదివారం లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఐజీ రమణ కుమార్ ను కలిసి ఫిర్యాదు అందజేశారు.

అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ, తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై కంప్లైంట్ చెయ్యడానికి డీజీపీ ఆఫీసుకు వచ్చానన్నారు. జాగృతి కార్యకర్తలపై తొపాకులతో కాల్పులు జరిపించింది తీన్మార్ మల్లన్న నా? లేక ప్రభుత్వమా? అనేది తెలియాలన్నారు. సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. ఇంత పెద్ద ఘటనపై ఫిర్యాదు చేయడానికి వస్తే డీజీపీ ఆఫీస్ కు రాలేదు అంటే దీని వెనుక ప్రభుత్వమే ఉందన్న అనుమానం కలుగుతుందన్నారు. తీన్మార్ మల్లన్న ఆదేశాలతోనే గన్ మెన్ కాల్పులు జరిపారని.. గన్ మెన్లను వెంటనే డిస్మిస్ చేయాలని దమాండ్ చేశారు.

# ఇప్పటికీ కార్టూనిస్ట్ శేఖర్ అవసరం ఉంది

### కార్టూనిస్ట్ శేఖర్ మెమోరియల్ అవార్డుల ప్రదానంలో వక్తలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:కార్టూనిస్ట్ శేఖర్ అవసరం సమకాలీన రాజకీయ పరిస్థితుల్లో కచ్చితంగా ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కార్టూనిస్ట్ శేఖర్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది ఇస్తున్న శేఖర్ మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవ సభ ఆధివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగింది. నమస్తే తెలంగాణ కార్టూనిస్ట్ మృత్యుంజయ, చిత్రకారులు చిత్ర 2025 సంవత్సరానికి గాను అవార్డులు అందుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎస్. వినయ కుమార్ మాట్లాడుతూ కార్టూనిస్టులకు బొమ్మలు గీయడం ఒక్కటే తెలిస్తే సరిపోదని, సరైన రాజకీయ కామెంట్ ను కూడా దానికి జోడించే నైపుణ్యం ఉండాలని అన్నారు. శేఖర్ బొమ్మతో పాటు వ్యాఖ్యానం కూడా సరిపడా ఉండేదని, శేఖర్ తరువాత అలాంటి పదునైన బొమ్మల సంఖ్య తగ్గిపోతున్నదన్నారు. కార్టూనిస్టులకు సమకాలీన అంశాలతో పాటు సాహిత్యం మీద కూడా పట్టు ఉండాలని, అప్పుడే తాము చెప్పదలచుకున్న అంశాన్ని ప్రభావంతంగా చెప్పగలుగుతారని అభిప్రాయపడ్డారు. తెలంగాణ విద్యావంతుల వేదిక చైర్మన్ తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ కార్టూనిస్ట్ శేఖర్ ఎక్కడ ఉంటే అక్కడ ఓ అర్థవంతమైన చర్చ ఉండేదని, ఎప్పుడు ఓ కొత్త ఆలోచనలు చేస్తూ సమాజ పురోగమనానికి తన వంతు ప్రయత్నం చేశాడని అన్నారు. నల్లగొండలో గోడలపై బొమ్మలతో పయనం మొదలు పెట్టి మెయిన్ స్ట్రీమ్ పత్రికల్లో పొలిటికల్ కార్టూన్ వేసే స్థాయికి శేఖర్ చేరిన విధానం ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చిందని చెప్పారు. ఎ బ్రష్ అగైనెస్ట్ ప్రెజుడస్, ది ప్రొ పీపుల్ ఆర్ట్ ఆఫ్ శేఖర్ అనే అంశంపై సీనియర్ జర్నలిస్టు కె.వి. కూర్మనాథ్ స్మారకోపన్యాసం చేస్తూ ఇప్పుడున్న రాజకీయాలపై శేఖర్ కార్టూన్లు వేస్తే ఎప్పుడో అరెస్ట్ చేసే వారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో గట్టిగా సాగుతున్న సమయంలోనే శేఖర్ గిదీ తెలంగాణ అనే పుస్తకం తెచ్చారని, క్యాస్ట్ క్యాన్సర్ అనే పుస్తకం తీసుకువచ్చి అగ్రకులాల మీద తన యుద్ధాన్ని ప్రకటించాడని గుర్తు చేశారు. సామాన్యుల సమస్యలను ఎలిగెత్తి చాటడంలో, దుర్మార్గాన్ని ఎదిరించడంలో కార్టూనిస్ట్ గా శేఖర్ ఎప్పుడూ వెనక్కి పోలేదని చెప్పారు. అవార్డు గ్రహీతలు మృత్యుంజయ మాట్లాడుతూ కార్టూనిస్ట్ శేఖర్ ను చూసి చాలా విషయాలు నేర్చుకున్నామని, జీవితంలో చెప్పినవన్నీ ఆచరించడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేశారని అన్నారు. కార్టూన్ కు ఉన్న ప్రయోజనాన్ని విస్తృతం చేసిన వ్యక్తి శేఖర్ అని, అలాంటి వ్యక్తి స్మారకార్థం ఇస్తున్న అవార్డును తీసుకుంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మరో అవార్డు గ్రహీత సీనియర్ చిత్రకారులు చిత్ర మాట్లాడుతూ శేఖర్ బతికుండగా ఆయనకు ఒక బొమ్మ గీసి ఇవ్వలేకపోయానని, ఆ చనిపోయిన వార్త తెలిసాక బాధతోనే ఒక బొమ్మ గీశానని చెప్పారు. ప్రజల కోసం పాటు పాడే కార్టూనిస్టుగా శేఖర్ ఎంతో ఎత్తుకు ఎదిగారని, ఆయన గుర్తుగా ఓ అవార్డు తీసుకోవడం జీవితంలో మరచిపోలేని విషయమన్నారు.

కార్టూనిస్ట్ శంకర్ మాట్లాడుతూ తనకు ముగ్గురు గురువులు ఉంటే అందులో మొదటి గురువు శేఖరే అని, ఆయనతో ఉంటే ఓ ఉద్యమాన్ని నడిపించేనట్టు ఉంటుందని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రఘు మాట్లాడుతూ శేఖర్ ఏ విషయాన్నైనా నిర్భయంగా చెప్పేవాడని, యాజమాన్యాలు ఎంత వత్తిడి చేసినా తాను నమ్మిన అంశాల కోసం బలంగా పనిచేశాడని అన్నారు.

ప్రముఖ పాటల రచయిత, గాయకులు చింతల యాదగిరి శేఖర్ తో తనకు ఉన్న పరిచయాన్ని గుర్తుకు చేసుకుంటూ శేఖర్ స్మరణ కోసం రాసిన పాటను ఆలపించారు. శేఖర్ కుమారుడు నందు వందన సమర్పణ చేయగా, మరో చిత్రకారులు కూరెళ్ళ శ్రీనివాస్, శేఖర్ సతీమణి చంద్రకళా శేఖర్ పాల్గొన్నారు. శేఖర్ అవార్డు కింద 10,116 రూపాయాల నగదు, ప్రశంసాపత్రం, జాపికను అందచేశారు. ఇప్పటి వరకు ప్రముఖ కార్టూనిస్టులు సురేంద్ర, సుభాని, శంకర్, నర్సిం గతంలో అవార్డులు అందుకున్నారు.

# నా మీద హత్యాహత్నం చేస్తారా..

### ఇక తేల్చుకుదాం :ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: క్యూ న్యూస్ ఆఫీస్పై దాడి ఘటనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించారు. ఆఫీస్ ఎదుట మీడియాతో మాట్లాడారు. హత్యాయత్నాలతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఇలాంటి దాడులకు మల్లన్న భయపడుతాడు అనుకుంటే అది మీ భ్రమే అవుతుందని విమర్శించారు. 'మా గన్మెన్ వద్ద నున్న తుపాకీ లాక్కొని మరీ మా సిబ్బందిపై దాడి చేశారు. నాతో సహా పలువురికి గాయాలు అయ్యాయి. కల్వకుంట్ల కవిత ఆమె కుటుంబం మాపై హత్యాయత్నానికి పాల్పడింది. ఇక మేము ఊరుకోం.. మీరో, మేమో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. కంచం-మంచం అనేది తెలంగాణలో ఊతపదం.. నేను చేసిన వ్యాఖ్యలకు ఇంకా కట్టుబడే ఉన్నాను. నేనేం తప్పు మాట్లాడానో ప్రజలు నిర్ణయిస్తారు. రౌడీల్లా మాపై దాడి చేయడమే కాకుండా.. మళ్లీ నామీదే కేసు పెట్టారు. నా ఆఫీస్లో నా రక్తం కళ్లజూశారు. ఈ రక్తం మరకలతోనే ప్రజల్లోకి వెళ్తాను. ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించాలి. ఈ దాడి ఘటనపై ఇప్పటికే కంప్లైంట్ చేశాం. పోలీసులపై, వ్యవస్థపై మాకు నమ్మకం ఉంది. న్యాయం జరుగుతుందనే నమ్ముతున్నామని తీన్మార్ మలన్న అన్నారు.



# రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమైంది

- వచ్చేది బీసీల రాజ్యమే, ఇది ఇక ఎవరి ఆపలేరు
- బీసీ రిజర్వేషన్లపై దీర్ఘకాలికంగా పోరాటం చేస్తాం
- పార్టీలకతంగా బీసీలు ఏకం కావాల్సిందే
- 42% రిజర్వేషన్లకు ఎవడు అడ్డొచ్చినా తొక్కుకుంటూ పోవుడే
- భద్రాచలం బీసీల సమర శంఖారావం సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మెజార్టీగా ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు కరివేపాకు లాగా వాడుకుని, తరతరాలుగా బీసీలను రాజకీయంగా దగా చేస్తున్నారని, ఇక ఇది ఎంతో కాలం సాగదని బీసీలలో రోజురోజుకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ వాదం బలపడిందని ఇక బీసీలంతా ఒక్కటై రాజకీయంగా యుద్ధం మొదలు పెట్టడటంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమైందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని శుభం గార్డెన్ లో జరిగిన బీసీల శంఖారావం సభకు ముఖ్యఅతిథిగా పాల్గొనగా, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు ఈ సభకు బీసీ ఐక్యవేదిక భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు అధ్యక్షత వహించారు. ముందుగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం రాకముందు రాష్ట్రము వచ్చిన తర్వాతే బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం జనాభా దామశ ప్రకారం దక్కడం లేదని 60 మంది ఎమ్మెల్యేలు ఉండాల్సింది చోట నేడు 18 కూడా లేకపోవడం, అందులో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఒక్క బీసీ శాసనసభ్యులు, ఒక్క బీసీ పార్లమెంట్ సభ్యులు, ఒక్క బీసీమంత్రులు లేకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కే వరకు గల్లి నుంచి ఢిల్లీ వరకు రాజకీయ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 42 శాతం రిజర్వేషన్లు పెంచడాని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచితే కొన్ని రాజకీయ పార్టీలు కడుపుమంటతో వ్యతిరేకిస్తూ న్యాయస్థానాలను వేదికలుగా చేసుకుని బీసీల నోటికాడు ముద్దను గుంజేసుకోవాలని చూస్తున్నారని దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42% అమలు జరిగే వరకు తమ పోరాటం ఉంటుందని, బీసీ రిజర్వేషన్లకు ఎవడు అడ్డు వచ్చినా ఇక తొక్కుకుంటూ పోవడం కాయమని అని ఆయనే హెచ్చరించారు. బీసీలు రాజకీయ పార్టీలకు అతీతంగా సంఘటితమై ఓటు బ్యాంకుగా ఏర్పడి ఓటు మనదే సీటు మనదే అనే నినాదంతో, మేమెంతో -మాకంతనే హక్కుతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్రంలో 60 మంది బిసి ఎమ్మెల్యేలను, 9 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించుకొని బీసీల సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీల్లో ఉన్న బీసీలు జనరల్ స్థానాలలో కూడా పోటీ చేయాలని, జనరల్ స్థానంలో పోటీ చేసిన బీసీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత బీసీ సంఘాలు తీసుకుంటాయని ఆయన తెలిపారు.

భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ బీసీలకు తాను అండగా ఉంటానని రాజకీయ ఎదుగుదలకు సహకరిస్తానని ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచడం అన్నారు బీసీ రిజర్వేషన్లు పెంపులో తాను భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని, ఏజెన్సీ ప్రాంతాలలో బీసీలకు ఎలాంటి అన్యాయం జరగకుండా మంత్రులు అధికారులతో మాట్లాడి న్యాయం చేయడానికి కృషి చేస్తానని వారు తెలిపారు.

ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తటికొండ విక్రమ్ గౌడ్, కనకల శ్యాం కురుమ, భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అంకినీడు ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బుర్ర సోమేశ్వర్ గౌడ్, కుడికెలా సమ్మయ్య, కార్యనిర్వాక అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు మీనాక్షి, బీసీ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరరావు, తంబళ్ల వెంకటేశ్వరరావు, తాళ్ల రవికుమార్, శాంతారావు, మల్లు బాబు యాదవ్, ఆలేటి నాగేశ్వర చారి, జీ వెంకటేశ్వర్లు, సరిత గౌడ్ పద్మప్రియ, రాధ దేవకి నాగమణితో పాటు వందలాది మంది బీసీ సంఘాల శ్రేణులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమం ఎవరు చేసినా స్వాగతించాలి

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న బీసీ ఉద్యమానికి స్పందన లభిస్తుంది
- మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు ఆగ్రహిస్తారు
- నిరసన తెలిపేందు కు వెళ్లిన జాగృతి కార్యకర్తలపై కాల్పులేంటి?
- పూలే యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ బొల్ల శివశంకర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాల అయినా బీసీలకు జరిగిన అన్యాయంపై ఎవరు పోరాటం చేసిన స్వాగతించాలని పూలే యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ బొల్ల శివశంకర్ అన్నారు. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన విమర్శలను ఖండించారు.

బీసీల కోసం ఉద్యమం చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు జాగృతి కార్యకర్తలు ఆయన కార్యాలయానికి వెళ్లారని తెలిపారు. వాళ్లు దాడి చేస్తేనే తమ వాళ్లు ప్రతిదాడి చేశారని ఇంతమాత్రానికే గన్ ఫైర్ చేస్తారా అని ప్రశ్నించారు. ఒక ఆడబిడ్డ ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారా అని నిలదీశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏడాదిన్నరగా బీసీల కోసం ఉద్యమిస్తున్నారనిఅలాంటప్పుడు తనపై అనుచిత వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలతో రాజకీయాల్లోకి రావాలంటేనే మహిళలు భయపడే పరిస్థితి ఇలాంటి ఘటనలతో ఉత్పన్నమవుతుందన్నారు.

తీన్మార్ మల్లన్న బీసీ ఉద్యమం గురించి పోరాటం చేస్తే స్వాగతిస్తామని కానీ ఉద్యమం చేసే మహిళా నాయకురాలు నిలుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అన ప్రశ్నించారు. ప్రశ్నించడానికి వెళ్లిన జాగృతి కార్యకర్తలపై కాల్పులకు జరపడం దారుణం అన్నారు. ఈ కాల్పుల ఘటన వెనుక ప్రభుత్వమే ఉంది.తెలంగాణ జాగృతి కార్యకర్తల ఘటన వెనుక ప్రభుత్వ హస్తం ఉందని బొల్ల శివశంకర్ ఆరోపించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై పడిన చర్యలు తీసుకోవాలని బొల్ల శివశంకర్ డిమాండ్ చేశారు.

# నటుడు కోటా శ్రీనివాసరావుకు

### డాక్టర్ కే లక్ష్మణ్ సంతాపం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సినీనటుడు బిజెపి మాజీ ఎమ్మెల్యే కోటా శ్రీనివాసరావు మృతి పట్ల సంతాపం ప్రకటించారు. డాక్టర్ కె లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు నేడు తేదీ 13 జులై 2025న హైదరాబాదులో ప్రకటన విడుదల చేశారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు సినీ నటులు కోట శ్రీనివాసరావు మరణించారు అన్న వార్త తీవ్రంగా బాధించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బిజెపి శాసనసభ్యులుగా మాతో కలిసి పనిచేసిన వ్యక్తి. అందరితో కలివిడిగా ఉన్నటువంటి వ్యక్తి. నిజజీవితంలోనూ అందరినీ నవ్వేస్తూ ఉత్సాహంగా ఉండేవారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వారి పాత్ర ఎనలేనిది. సినిమా సంబంధించినటువంటి అంశాలకు శాసనసభ దృష్టికి తీసుకొచ్చి సమస్యల పరిష్కారంలో వారి పాత్ర ఎనలేనిది. వారి మరణం భారతీయ జనతా పార్టీకి వారి అభిమానులకు తీరని లోటు. శ్రీ కోట శ్రీనివాసరావు మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నా బిజెపి రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి.

# సెప్టెంబర్లో జైపూర్లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

- జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి
- ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ డిమాండ్



న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సమావేశాలు సెప్టెంబర్ రెండవ వారంలో రాజస్థాన్ లోని జైపూర్ లో నిర్వహించాలని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. మీడియా సంస్థల వివాదాలు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది. దేశవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ కు అధికారాలు కల్పించాలని సమావేశం కోరింది. శనివారం ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ లో జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు దివంగత కే. విక్రమ్ రావు మరణం కారణంగా ఐఎఫ్ డబ్ల్యూజే లో ఏర్పడిన అధ్యక్ష స్థానాన్నిభర్తీ చేయడానికి త్వరలో ఎన్నికల ప్రక్రియకు వెళ్లాలని వర్కింగ్ కమిటీ సమావేశం నిర్ణయించింది. యూనియన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారిని నియమించి ఫెడరేషన్ నియమావళి ప్రకారం నూతన కార్యనిర్వాహక వర్గాన్ని వర్కింగ్ కమిటీని, జాతీయ కౌన్సిల్ సభ్యులను ఎన్నుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న మహిళలకు ఫెడరేషన్ లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా సమావేశం అభిప్రాయపడింది. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉపేంద్ర సింగ్ రాథోడ్, పి. పరమేశ్వర రావు, కార్యదర్శులు విశ్వదేవ్ రావు, కోశాధికారి రజత్ కే మిశ్రా,వర్కింగ్ కమిటీ సభ్యులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, ఎల్గొయి ప్రభాకర్, సల్మాన్ ఖాన్, హసీబ్ సిద్ధిఖీ, సుధీర్ మధూకర్ తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి గాంధీ సిద్ధాంతమే శ్రీరామరక్ష

**పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారతదేశానికి గాంధీ సిద్ధాంతమే శ్రీరామరక్ష అని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాల సందర్భంగా గాంధీ భవన్ లో మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు - స్వదేశీ మేళ లో భాగంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాలకు మంత్రి సీతక్క పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఏర్పాటు చేసి 50 సంవత్సరములు పూర్తయింది ఈ సందర్భంగా మహాత్మా గాంధీ గారి ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయం 1500 గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేసి వారి త్యాగాన్ని, ఆలోచన విధానాన్ని దేశానికి సమాజానికి గుర్తు చేస్తున్నారు ఎప్పటికైనా భారతదేశానికి గాంధీ సిద్ధాంతమే శ్రీరామరక్ష శాంతియుత మార్గంలోనే మనకు విజయం వరిస్తోంది గాంధీ బాటలోనే మనమంతా నడిచి నియంతలను దుర్మార్గులను తరిమి కొట్టాము మల్లికార్జున ఖర్గే,రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళు_న్నాము అందులో భాగంగా జై బాపూ, జై భీమ, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టాము.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కోటా

**● కోటా శ్రీనివాసరావు మృాఎతి పట్ల సీఎం సంతాపం ● విలక్షణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కోట ● ఆయన తి సినీ రంగానికి తీరని లోటు.. ● ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి : సీఎం రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృాఎతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. విలక్షణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కోట శ్రీనివాసరావు మృాఎతి సినీ రంగానికి తీరని లోటని తెలిపారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు సీఎం. అలాగే, నటుడు కోటా శ్రీనివాసరావు మృాఎతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు.

750కి పైగా సినిమాల్లో విలక్షణమైన పాత్రల్లో తన నటనతో అలరించాలని గుర్తు చేసుకున్నారు. కోట శ్రీనివాసరావు మృాఎతి సినీ లోకానికి తీరని లోటని అన్నారు. ఆయన చేసిన పాత్రలు సమాజంలో మార్పు తెచ్చేలా ఉండేవని పేర్కొన్నారు. కోట శ్రీనివాసరావు మృాఎతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరోవైపు, నటుడు కోటా శ్రీనివాసరావు మృాఎతి పట్ల తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

కోటా శ్రీనివాసరావు మృాఎతి బాధాకరం.. ఆయన మరణం నన్ను వ్యక్తిగతంగా కలిచి వేసిందన్నారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలను ఆయన పోషించారు.. ఆయన ప్రతిభకు గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న గొప్ప నటుడు.. 9 నంది పురస్కారాలు అందుకున్న కోటా.. శాసన సభ్యునిగా ప్రజా సేవలో నిమగ్నం అయ్యారని చెప్పుకొచ్చారు.

ఆయన సినీ ప్రయాణంలో పిసినారిగా పొట్ట చెక్కలయ్యేలా నవ్విస్తూనే, విలన్ గా ముచ్చెమటలు పట్టించి అన్ని వర్గాల ప్రజల ప్రజలను మెప్పించాడని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**● ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజల కోసమే ● విద్యా, వైద్య, రంగాల అభివృద్ధికి పెద్దపీట**
**● ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం**
**● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వము పనిచేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని లక్షేటి పేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ, సంక్షేమ శాస్త్ర సాంకేతిక శాఖామంత్రి దామోదర రాజనర్సింహా, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర అబ్కారి - మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి- జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అటవీశాఖ అధికారి శివ ఆశిష్ సింగ్ , జిసిసి చైర్మన్ పొట్నాక తిరుపతి కనీస వేతన బోర్డు చైర్మన్ జన ప్రసాదులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ అధిక ప్రాధాన్యతను ప్రజల ఆరోగ్యానికి ఇస్తూ ఆసుపత్రుల ఏర్పాటు, నవీకరణ కార్యక్రమాలను చేపట్టుతున్నదని, అందులో భాగంగానే లక్షేటి పేట మండల కేంద్రంలో 8 కోట్ల 50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధి, ఒక కోటి రూపాయల సింగరేణి నిధులతో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించుట కొరకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మండల కేంద్రంలో 10 కోట్ల 20 లక్షల రూపాయల సిఎస్ఆర్, డి. ఎం. ఎస్. టి .నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తరగతి గదులు, మధ్యాహ్న భోజన నాణ్యత పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచడంతోపాటు, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించి, విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ఉపాధ్యాయుల నియామకాన్ని సైతం చేపట్టడం జరిగిందని, విద్యార్థులకు దీని ద్వారా నాణ్యమైన విద్య బోధించడం జరుగుతుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ, మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు నడిపించేందుకు 600 బస్సుల ప్రతిపాదనలో 150 బస్సులు ఇవ్వడం జరిగిందని, త్వరలో 450 బస్సులను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, పాల డైరీ, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా శక్తి భవనాల ఏర్పాటు, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.

రైతు సంక్షేమంలో భాగంగా 70 లక్షల రైతు కుటుంబాలకు రైతు భరోసా కింద 9 రోజులలో 9000 కోట్ల రూపాయల పెట్టుబడి సహాయం అందించడం జరిగిందని, 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు పంట నష్టపరిహారాన్ని అందించడం జరిగిందని తెలిపారు. 29 లక్షల పంపుసెట్లను 17 వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని, 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యాన్ని అందిస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల కు పెంచడం, అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను 22 500 కోట్ల రూపాయలతో లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్లు, పేద ఆడ పిల్లల వివాహానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకము ద్వారా డబ్బులు అందించడం జరుగుతుందని అన్నారు.

ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు పనులను తిరిగి మొదలు పెడతామని ,రాజీవ్ యువ వికాసం పథకము ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అందించడం జరుగుతుందని, ఇందిరా సౌర గిరి జల పథకం ద్వారా ఆరు లక్షల 70 వేల ఎకరాలకు సోలార్ పంపుసెట్లను అమర్చడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమానికి ప్రతి రూపాయిని ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# బీసీలు స్థానిక సంస్థలకే పరిమితమా ?

**● బీసీలకు 42శాతం రిజర్వేషన్‌తో ఒరిగేది ఏమీ లేదు ● తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వల్ల బీసీలకు ఒరిగేదేమీ లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశర థ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్ వల్ల చట్టసభల్లో బీసీ,లు ఎలా అడు గు పెడతారో కాంగ్రెస్ ప్రభుత్వం చె ప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్ని కలకు మాత్రమే వర్తిస్తాయని చట్ట సభల ఎన్నికలకు ఏమాత్రం వర్తించ వని ఎద్దేవా చేశారు. చట్టాలు చేయ డానికి వీలు గాని విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి బీసీలను మోసం చేస్తుందని అన్నారు.

కాంగ్రె స్, బిఆర్ఎస్, పార్టీలు అంతర్గ తంగా ఒక్కటి గా నిలిచి బీసీలకు నష్టం కలిగించే విధానాలను తీసుకు వస్తున్నారని విమర్శిం చారు. పార్ల మెంట్, అసెంబ్లీలోని ఆగ్రకులాలను పంపిస్తూ స్థానిక సంస్థలకే బీసీలను పరిమితం చేయడం ఎంతవరకు సమంజస మని ప్రశ్నించారు. ఎన్ని కల ఎత్తుగడలో భాగంగానే ఈ 42 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చా రని, కాంగ్రెస్ తీరును ఎండగట్టే రోజులో దగ్గరలోనే ఉన్నాయని వివరించారు.

జిల్లా కలెక్టర్ నుండి మొదలు కొని ఉన్నత స్థాయి అధి కారులు అనుకుంటే తీసివేసే ఈ రిజర్వేషన్లతో బీసీ లకు ఎలాంటి ప్రయోజనం ఉండదనే విషయాన్ని ప్రజలు ఒక్కసారి గుర్తించుకోవాలని గుర్తించుకోవాలని పేర్కొన్నారు. బీసీలకు న్యాయబద్ధంగా దక్కా ల్సిన వాటా గురించి మాట్లాడ కుండా చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన విధానాలను బీసీలు గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చట్ట సభల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కోట శ్రీనివాసరావు మృతి.. ప్రముఖుల సంతాపం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు మృాఎతికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం వ్యక్తం చేశారు. వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ఆయన మరణం విచారకరమన్నారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు సినీ, నాటక రంగాలకు ఆయన చేసిన కళా సేవ, పోషించిన పాత్రలు చిరస్మరణీయమని తెలిపారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఆయన పోషించిన ఎన్నో మధురమైన పాత్రలు తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. ఆయన మృాఎతి తెలుగు సినీ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. 1999లో విజయవాడ నుంచి కోట శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాసేవ చేశారని గుర్తుచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**కోట శ్రీనివాసరావు మృాఎతి సినీ రంగానికి తీరని లోటు: ఏపీ సీఎం చంద్రబాబు** కోట శ్రీనివాసరావు మృాఎతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విలక్షణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని తెలిపారు. ఆయన మృాఎతి సినీ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**మంచి సంస్కారం కలిగిన నటుడిని కోల్పోయాం: వెంకయ్యనాయుడు** ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణం చాలా బాధాకరమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. కోట భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన విలక్షణ నటుడు, మానవతావాది. వందలాది సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు. శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారు. కుమారుడి అకాల మరణంతో కోట బాగా కుంగిపోయారు. మంచి సంస్కారం కలిగిన నటుడిని కోల్పోయాం. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా అని వెంకయ్యనాయుడు తెలిపారు.

**తెలుగు భాష.. యాస తెలిసిన నటుడు: పవన్‌కల్యాణ్**
తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణమైన నటనకు చిరునామాగా నిలిచిన కోట శ్రీనివాసరావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. తెలుగు తెరపై ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్నమైన పాత్రలు పోషించారు. తెలుగు భాష... యాసలపై ఆయనకు మంచి పట్టు ఉంది. ఓ పిసినారిగా, ఓ క్రూరమైన విలన్‌గా, ఓ మధ్య తరగతి తండ్రిగా, ఓ అల్లరి తాతయ్యగా.. ప్రతి పాత్రలో ఒదిగిపోయారు. నా మొదటి చిత్రం అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి..లో ఆయన ముఖ్యమైన పాత్రలో ప్రేక్షకులను అలరించారు. ఆ తర్వాత పలు సినిమాల్లో కలిసి నటించాం. కోట శ్రీనివాసరావు డైలాగ్ చెప్పే విధానం, హావభావాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను

**విభిన్న పాత్రలను పోషించిన విలక్షణ వెండితెర నటుడు: కేసీఆర్** కోట శ్రీనివాసరావు మృాఎతికి మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విభిన్న పాత్రలను పోషించిన విలక్షణ వెండితెర నటుడు అని తెలిపారు. ప్రేక్షక హృాఎదయాల్లో తన స్థానాన్ని పదిలపరుచుకున్నారని చెప్పారు. కోట మరణంతో సినీరంగం ఒక గొప్ప నటుడుని కోల్పోయిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

**పాత్ర ఏదైనా ఆయన మాత్రమే చేయగలడు: చిరంజీవి**
లెజెండరీ యాక్టర్, బహుముఖ ప్రజ్ఞాశాలి కోట శ్రీనివాసరావు ఇక లేరనే వార్త ఎంతో కలచివేసింది. ప్రాణం ఖరీదు తో ఆయన నేనూ ఒకేసారి సినిమా కెరీర్ ప్రారంభించాం. ఆ తర్వాత వందల కొద్దీ సినిమాల్లో ఎన్నెన్నో విభిన్నమైన పాత్రల్లో నటించి, ప్రతి పాత్రని తన విలక్షణ, ప్రత్యేక శైలితో అలరించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు. కామెడీ, విలన్, సపోర్టింగ్ క్యారక్టర్ ఇలా ఏ పాత్ర అయినా తను మాత్రమే చేయగలడన్న గొప్పగా నటించారు. ఇటీవల ఆయన కుటుంబంలో జరిగిన వ్యక్తిగత విషాదం ఆయన్ని మరింత మానసికంగా కుంగదీసింది. కోట శ్రీనివాసరావులాంటి నటుడు లేని లోటు చిత్ర పరిశ్రమకి, సినీ ప్రేమికులకి ఎన్నటికీ తీరనిది. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా

**సినీ పరిశ్రమ కోట కూలిపోయింది: తనికెళ్ల భరణి**
కోట శ్రీనివాసరావు పార్థివదేహానికి.. నటుడు తనికెళ్ల భరణి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాసరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సినీ పరిశ్రమ కోట కూలిపోయిందన్నారు. ఆయనతో వ్యక్తిగతంగా దశాబ్దాలకు పైగా పరిచయం ఉందని చెప్పారు. సామాన్య మధ్యతరగతిలో వుట్టి అంచలంచెలుగా సినీ శిఖరంగా ఎదిగిన ఆయన ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. వేసిన ప్రతి వేషం సంపూర్ణ నటుడిగా ఆయనకు గుర్తింపు తెచ్చిందని వివరించారు. నాటకాలు అంటే కోట శ్రీనివాసరావుకు ఎనలేని ఆసక్తి అని.. అదే సినీ రంగ ప్రవేశానికి వునాది వేసిందని గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

కోట శ్రీనివాసరావు గారు.. ఆ పేరే చాలు. ఎనలేని నటనా చాతుర్యం. ప్రతి పాత్రకు తనదైన శైలిలో ప్రాణం పోసిన మహానటుడు. నా సినీ ప్రయాణంలో ఆయనతో నటించిన, పంచుకున్న క్షణాలు ఎప్పటికీ చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా - ఎన్టీఆర్

కోట శ్రీనివాసరావుగారి మరణ వార్త నన్నెంతో కలచివేసింది. నటనలో నిష్ణాతుడు, పోషించిన ప్రతి పాత్రకు ప్రాణం పోసిన లెజెండ్. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి - రాజమౌళి

ఒక దిగ్గజ నటుడు.. మంచి మనసు ఉన్న వ్యక్తి.. పద్మశ్రీ కోట శ్రీనివాసరావు గారు తెలుగు సినిమాపై చెరగని ముద్ర వేశారు. నాకెంతో ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. ఆయన మరణ వార్త విని నా హృాఎదయం ముక్కలైంది - మంచు మనోజ్

విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గారి మరణం తెలుగు ఇండస్ట్రీకి మాత్రమే కాదు ఇండియన్ సినిమాకు తీరని లోటు. ఎన్నో సినిమాల్లో ఆయన నటన అద్భుతం. స్క్రీన్ మీద కొన్నిసార్లు భయపెట్టి.. ఇంకొన్నిసార్లు కోపం తెప్పించి.. మరికొన్నిసార్లు కడుపులు చెక్కలయ్యేలా నవ్వించి.. చివరికి ఇలా మనకు బాధ మిగిల్చి వెళ్లిపోయారాయన. ఆయన గురించి చెప్పేంత అనుభవం నాకు లేదు కానీ, అలాంటి నటుడు మళ్లీ తెలుగు ఇండస్ట్రీకి దొరకరు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నా - సాయి దుర్గా తేజ్

కోట శ్రీనివాసరావు మరణ వార్త నన్నెంతో కలచివేసింది. వెండితెర ఒక గొప్ప నటుడిని కోల్పోయింది. సత్యం సినిమా వల్ల ఆయనతో కలిసి వర్క్ చేసే అవకాశం నాకు లభించింది. ప్రతి నాయకుడిగా వివిధ భాషా చిత్రాల్లో ఆయన నటించారు.



రాంగోపాల్ వర్మ రూపొందించిన సర్కార్‌లో ఆయన నటన ఎప్పటికీ మరవలేనిది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా - విశాల్

సినీ రంగంలో ఉన్న అతి కొద్దమంది గొప్ప నటుల్లో కోట శ్రీనివాసరావు ఒకరనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన నటనతో నా సినిమాలు శివ, గాయం, మనీ, సర్కార్, రక్త చరిత్ర మరింత ప్రభావవంతంగా వచ్చాయి. అది వెలకట్టలేనిది. కోట శ్రీనివాసరావు గారు మీరు ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయి ఉండవచ్చు. కానీ, మీ పాత్రలు బతికే ఉంటాయి - దర్శకుడు రాంగోపాల్‌వర్మ

కోట శ్రీనివాసరావును చూస్తూ, ఆరాధిస్తూ.. ఆయన్నుంచి నేర్చుకుంటూ పెరిగాను. ఆయన నా కుటుంబంలో వ్యక్తిలాంటి వారు. ఆయనతో కలిసి పని చేసిన క్షణాలు.. నాకు తీపి జ్ఞాపకాలు. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా - సినీనటుడు రవితేజ

కోట శ్రీనివాసరావు లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నా. నటన ఉన్నంత కాలం ఆయన ఉంటారు. కోట శ్రీనివాసరావు నటరాజపుత్రులు. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. దాదావు 4 దశాబ్దాల పాటు మేము కలిసి పనిచేశాం -బ్రహ్మానందం.

# కోటా శ్రీనివాస రావు మృతి పట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంతాపం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విలక్షణ నటుడు, మాజీ ఎమ్మెల్యే బీజేపీ సీనియర్ నాయకుడు కోటా శ్రీనివాస రావు గారు పరమపదించారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కోటా శ్రీనివాసరావు అనేక అంశాలపై లోతైనా అవగాహనా కలిగిన వ్యక్తి వారితో నాకు ఆత్మీయ అనుబంధం ఉంది. సనాతన ధర్మం, సామాజిక విలువలు, భాషా పరిరక్షణ తదితర విషయలపై సమాజంలో మరి ముఖ్యంగా యువతలో చైతన్యం నింపేందుకు ఎంతో కృషి చేశారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో 750కి పైగా చిత్రాల్లో విభిన్న పాత్రలను పోషించి తెలుగు సినీ రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును చాటుకున్నారు. 1999లో విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వారి సేవలను గుర్తించి 2015లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించుకుంది. వారి మృతి సినీ రంగానికి తెలుగు సమాజానికి తీరనిలోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుకు అభినందనలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు కు అభినందనలు తెలిపారు. బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి ఆధ్వర్యంలో స్వగృహంలో కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా ఎంపిక అవడం బ్రాహ్మణులకే కాకుండా యావత్తు తెలంగాణకి సరైన నాయకున్ని అధిష్టానం ఎంపిక చేసిందని మీ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమై అధికారం చేపట్టడానికి కృషి చేస్తుందని ఆశిస్తున్నట్లు మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు మురుకుంట్ల రాజేశ్వరశర్మ కార్యనిర్వాహక అధ్యక్షులు పోపూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎం. వి. సోమేశ్వరులు మురళి కృష్ణమాచార్యులు సురేష్ శిరీష శైలజ సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ హంగులు, ఆర్భాటాలేనా..?

**● పరిపాలన అంటే శంకుస్థాపనలు చేయడం కాదు..**
**● పక్కా ప్రణాళికలతో ప్రాజెక్టులను నిర్మించాలి**
**● సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు సాక్ష్యం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని.. అభివృాఎద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు ఏమాత్రం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. నిజమైన నాయకుడు ఒక తరం లేదా ఒక ఎన్నిక గురించి మాత్రమే ఆలోచించరని చెప్పుకొచ్చారు. తరతరాలపాటు తెలంగాణ రాష్ట్రానికి ప్రయోజనాలు కలిగించే ప్రణాళికలే నిజమైన నాయకుడి పనితనమని తెలిపారు కేటీఆర్. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. అలాంటి నాయకుడు కేసీఆర్ దూరదృాఎష్టి ఫలితంగా రెండు అద్భుత ఫలితాలను తెలంగాణ ఈరోజు సాధించిందని ఉద్ఘాటించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు మరో జీవన సాక్ష్యమని నొక్కిచెప్పారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మోటార్లు ఆన్ చేయడంతో.. ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి, వ్యవసాయ భూమికి సాగునీరు అందుతోందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలోని మరో అద్భుతం యాదాద్రి థర్మల్ ప్లాంట్. దామరచర్ల అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌లోని యూనిట్ వన్‌లో 72 గంటల కోడ్ (సీవోడి)ని విజయవంతంగా పూర్తి చేసిందని చెప్పుకొచ్చారు. తమ నాయకుడు కేసీఆర్ పాలన, విజన్ మా అందరికీ గర్వకారణమని కేటీఆర్ పేర్కొన్నారు.

## సరికొత్త శకానికి నాంది

**● సహకార రంగానికి కొత్త దిశ**
**● త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన**
**● విశ్వవిద్యాలయం స్థాపన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించిన తెలంగాణ ఐసీఎం ఉద్యోగులు**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: భారతదేశంలో సహకార రంగానికి కొత్త శకానికి నాంది పలుకుతూ, కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా గుజరాత్ లో మొట్టమొదటి జాతీయ స్థాయి సహకార విశ్వవిద్యాలయం, 'త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయం'కి శంకుస్థాపన చేయడం పట్ల తెలంగాణ ఐసీఎం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విశ్వవిద్యాలయం స్థాపన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించిన తెలంగాణ ఐసీఎం ఉద్యోగులు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులు డాక్టర్ ఆర్. గణేశన్, డైరెక్టర్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్ మాట్లాడారు. త్రిభువన్ విశ్వవిద్యాలయం శ్రీ త్రిభువన్దాస్ పటేల్ పేరు మీద పెట్టబడింది. ఆయన సర్దార్ పటేల్ మార్గదర్శకత్వంలో, 1946లో ఖేడా జిల్లా మిల్క్ ప్రొడ్యూసర్స్ కోఆపరేటివ్ యూనియన్ అనే కొత్త ఆలోచనకు బీజం వేశారు మరియు రైతులను సాధికారపరచడానికి మరియు ఇప్పుడు 36 లక్షల మంది మహిళలు రూ. 80,000 కోట్ల వ్యాపారం చేస్తున్న ఒక ఉద్యమానికి స్ఫూర్తినిచ్చారు. ఆయన దార్శనికత సహకార నమూనాను విజయవంతం చేసింది, మరియు ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మద్దతుతో, నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు ఏర్పడింది, ఒక తాలూకా ప్రయత్నాన్ని దేశవ్యాప్త ఉద్యమంగా మార్చింది. ఇప్పుడు, ఈ విశ్వవిద్యాలయం 'సహకార్ సే సమృాఎద్ధి' దార్శనికతకు కేంద్ర బిందువు అవుతుంది అని తెలపడం హర్షనీయం అన్నారు.

## శ్రీ మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం అమ్మవారికి బోనం సమర్పించిన మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించిన మంత్రి కొండా సురేఖ. సీఎంతో పాటు అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, తదితరులు.

## కవితను రాష్ట్రంలో తిరగనీయం

**తీన్మార్ మల్లన్న**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృాఎతి నేత కల్వకుంట్ల కవితను రాష్ట్రంలో తిరగనీయమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. మొన్న మహా టీవి ఆఫీస్.. నేడు క్యూ న్యూస్ కార్యాలయాలపై దాడి జరిగిందని.. రేపు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి జరుగుతుందని పేర్కొన్నారు. తమపై దాడులు చేయ వచ్చు కానీ.. తమ ఆత్మాభిమానాన్ని చంపలేరని పేర్కొన్నారు. ఇది నా మీద జరిగిన దాడి కాదని.. యావత్తు బీసీలపై జరిగిన దాడి అని ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న అభివర్ణించారు. తాను మాట్లాడిన భాష.. తెలంగాణ మాండలీకంలోనే ఉందని చెప్పారు. తాను ఎక్కడా అగౌరవంగా మాట్లాడ లేదన్నారు. 40 మంది ఒకే సారి తన కార్యాలయంపై దాడి చేశారని వివరించారు. తనకు, తన సిబ్బందికి రెగ్యులర్‌గా క్యూ న్యూస్‌కు వచ్చే వాళ్లకు గాయాలయ్యాయన్నారు. ఈ దాడిపై ప్రభుత్వ పెద్దలు, మంత్రులు, ఉన్నతాధికారులు.. తనను వివరాలు అడిగారని తెలిపారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 14 జూలై 2025

suryaeditpage@gmail.com

# సత్యవ్రతుడి చరిత్ర, మత్స్యావతార కథ



## శ్రీ మహాభాగవత కథ-44



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

గత కల్పంలో ద్రవిడ దేశ రాజైన సత్యవ్రతుడు కృతమాలికా నదీతీరంలో నిష్టగా తపస్సు చేస్తుండేవాడు. ఒకనాడు ఆ రాజు జలతర్పణం చెయ్యడానికి నీటిని దోసిట్లో తీసుకున్నాడు. అందులో ఒక చిన్న చేప పిల్ల కనిపించగానే ఉలిక్కిపడి దాన్ని తిరిగి నీటిలో వదిలిపెట్టాడు. అప్పుడా చేప పిల్ల రాజును, ఆ నదిలో చిన్న-చిన్న చేప పిల్లలను పట్టుకుని మింగే పెద్ద చేపలున్నాయని, అందువల్ల వుండలేక ఆయన దోసిట్లోకి వచ్చానని, తనను అలా నీటిలో తిరిగి విడిచి పెట్టడం న్యాయమేనా అని ప్రశ్నించింది. తనమీద రాజుకు దయలేదా అని అడిగింది. అంతే కాకుండా జాలరులు కూడా వచ్చి వల విసిరి తనను పట్టుకు పోయే ప్రమాదం వున్నదని, అందువల్ల తనను రక్షించమని వేడుకుంది.

ఆ మాటలకు కరుణాకరుడైన రాజు నీళ్లలో వున్న చేప పిల్లను మెల్లిగా తన కమండలం జలంలో పెట్టి, తాను వుండే చోటుకు తీసుకుపోయాడు.

ఒక్క రాత్రి అయ్యేసరికి ఆ చేప పిల్ల కమండలమంతా నిండిపోయి, అందులో కదలడానికి చోటు లేక, తనను వేయడానికి కొంచెం పెద్ద పాత్ర తెమ్మని అడిగింది రాజును. క్షణంలో ఆ పాత్ర అంతా నిండింది చేప పిల్ల. మరొక పాత్ర కావాలని అడిగింది రాజును. అప్పుడు దాన్ని ఇక చిన్న మడుగులో విడిచాడు రాజు. అప్పుడా చేప ఆ సరోవర జలం కంటే కూడా పెద్దదై, తాను తిరగడానికి అది కూడా చాలదని అనేసరికి, రాజు దాన్ని మరొక పెద్ద జలాశయంలో విడిచాడు. చేప పిల్ల ఆ జలాశయం కంటే అధికంగా పెరిగేసరికి, చేసేదేమీలేక దాన్ని మహాసముద్రంలో విడిచిపెట్టాడు. వెంటనే, పెద్ద-పెద్ద మొసళ్లు తనను మింగుతాయని, బయటకు తీయమని ఎలుగెత్తి అరిచింది ఆ చేప. అప్పుడు, ఇది సాధారణ మత్స్యం కాదని నిశ్చయించుకున్నాడు రాజు. ఎవారా చేప అని, ఒక్క రోజులోనే ఎలా ఇన్ని యోజనాలు విస్తరించావని, దాని లాంటి చేపను తానెప్పుడూ చూడలేదని, ఎందుకు తనను ఇలా తిప్పుతున్నావని అడిగాడు రాజు ఆ చేపను. ఆపన్నులను రక్షించే శ్రీహరిగా ఆ చేపను గుర్తించిన రాజు,'వందనాలు పురుషోత్తమా!' అని అన్నాడు. ఎందుకు మత్స్యావతారం ఎత్తావని భగవంతుడిని ప్రశ్నించాడు సత్యవ్రతుడు. యుగాంతంలో ప్రళయ సమయంలో ఒంటరిగా విహరించడానికి వచ్చానని జవాబిచ్చాడు మత్స్య రూపంలో వున్న శ్రీమన్నారాయణుడు. ఇంకా ఇలా అన్నాడు: 'ఈ రాత్రి గడిచిన తరువాత రాబోయే ఏడవ రోజుతో బ్రహ్మకు ఒక పగలు పూర్తవుతుంది.

అప్పుడు భూలోకంతో సహా ముల్లోకాలు ప్రళయ సముద్రంలో మునిగిపోతాయి. అప్పుడు నా ఆజ్ఞానుసారం ఒక పెద్ద నావ నీ దగ్గరికి వస్తుంది. దాంట్లో ఓషధీ సమూహం, సమస్త బీజరాసులు వుంచి ఆ ప్రళయ సముద్ర జలాలలో విహరించు. సప్తర్షులు నీతో కలిసి వుంటారు. అప్పుడు పెనుచీకటి కమ్ముకుంటుంది. మిణుకు-మిణుకుమనే మునుల శరీర కాంతిలో నావ తేలుతూ వుంటుంది. దాన్ని సముద్ర అలలకు లోను కాకుండా, ప్రమాదం జరగకుండా నేను కాపాడుతాను. నా ఆజ్ఞానుసారం ఒక పెద్ద సర్పం కనిపిస్తుంది. నావ తిరగబడకుండా అ అపాముతో నా కొమ్ము చివర నావకు కట్టి బంధించు. నీకూ, మునులకూ ఎలాంటి అలజడి లేకుండా ఆ రాత్రి పూర్తయ్యేదాకా నేను రక్షిస్తాను. దీనికొరకే మత్స్యావతారం ధరించాను' అని చెప్పి అదృశ్యమయ్యాడు. తరువాత దర్భశయ్యను తలగడగా చేసుకుని పడుకుని, సత్యవ్రతుడు ప్రళయ కాలం కోసం వేచి చూడసాగాడు.

ఇంతలో కల్పాంతం ప్రవేశించింది. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. జలరాశి చెలియలి కట్ట దాటి భూమండలాన్ని ముంచేసింది. సముద్ర జలాలు హద్దులు దాటి ఆకాశమంతా వ్యాపించాయి. సమస్త జీవరాశులూ ప్రాణాలు కోల్పోయాయి. బ్రహ్మ శరీర బడలికతో సృష్టికార్యాన్ని మానేశాడు. గురక పెట్టూ నిద్రపోయాడు. ఆయన ముఖం నుండి వేదరాశి ఉత్పన్నమైంది. హయగ్రీవుడనే రాక్షసుడు వాటిని అపహరించి, సముద్రంలోకి ప్రవేశించాడు. లక్ష యోజనాల పొడవు కల మత్స్యరూపాన్ని ధరించిన మహా విష్ణువు ఆ వేదాలను రక్షించాలని నిర్ణయించుకున్నాడు.

సాగర గర్భంలో, ఆ ప్రళయ జలాలలో వేదాలను అన్వేషించడం ప్రారంభించాడు. ఇది జరగడానికంటే ముందు నారాయణుడు చెప్పినట్లే వచ్చిన నావలో సత్యవ్రతుడు, మునులు ప్రయాణిస్తుండగా మహా మీనాన్ని చూశారు. దాని కొమ్ముకు పెద్దపామును తాడుగా కట్టాడు. మహావిష్ణువును కీర్తించసాగారు. ఇలా కీర్తిస్తున్న మునులకు మత్స్యరూపాంలో మహా సముద్రంలో విహరిస్తున్న శ్రీహరి సాంఖ్య యోగంతో కూడిన వేద సంహితను ఉపదేశించాడు. ఆ విధంగా ప్రళయరాత్రి పూర్తయ్యేదాకా జలచరాకారంలో నారాయణుడు సంచరిస్తూనే వున్నాడు. ఇంతలో వేదాల దైన్యాన్ని చూసి, తోకను సారించి, పెద్ద చేప ఆకారంలో వున్న శ్రీమహావిష్ణువు హయగ్రీవుడిని వధించాడు. అంతటితో ప్రళయకాలం ముగింపుకు వచ్చింది. బ్రహ్మ మేల్కొని సృష్టి చెయ్యడం ప్రారంభించాడు. హయగ్రీవుడిని చంపిన శ్రీహరి వేదరాశిని తెచ్చి బ్రహ్మదేవుడికి ఇచ్చాడు. విష్ణువుకు అర్ఘ్యం ఇచ్చిన సత్యవ్రతుడు తదుపరి కల్పానికి మనువయ్యాడు. విష్ణువు మత్స్యావతార కథ చదివినవారికి, విన్నవారికి పరమపదం లభిస్తుంది. కోరికలన్నీ నెరవేరుతాయి.

(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,
రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)

## శతమానం భవతి శతాయుః



నీ పుట్టుక ఓ భావోద్వేగం
నీ పుట్టుక ఎన్నాళ్ళో వేచిన క్షణం
నీ పుట్టుక చెప్ప శక్యంకాని అనుభూతి
నీ పుట్టుక ఓ కొత్త బంధపు పులకింత
నీ రాక తెచ్చే మా ఇంట లక్ష్మీ కళ
నీ రాక చేసే మా హృదయానందం
నీ రాక కల్పించే కన్నవారికి గగన విహారం
నీ రాక జరిపే మా అందరికీ ఓ సంతోష సంబరం
నీ బుజ్జి బుజ్జి చేష్టలకపుడే
వసంతమా...ఆశ్చర్యం!
నీ బుజ్జి బుజ్జి బోసి నవ్వులకపుడే
వర్షమా...సంబరమాశ్చర్యం!
నీ బుజ్జి బుజ్జి అల్లరికపుడే
వత్సరమా...ఆనందాశ్చర్యం!
నీవు ఇంతింతై,
విద్యాసంపదపై నంతై,
కీర్తి మండలాగ్రమున కల్లంతై,
అష్టైశ్వర్యాలపై నంతై,
మానవత్వాని కంతయై,
దేశ ప్రతిష్టాత్మక పదోన్నతుండగుచూ...
ఎదగాలి నిండు నూరేళ్లు.
అమ్మానాన్న దీవించే...
దీర్ఘాయుష్మతీ భవని
నాయనమ్మ తాతయ్యలు దీవించే...
సకలైశ్వర్య సిద్ధిరస్తని
అమ్మమ్మా తాతయ్యలు దీవించే...
ఆయురారోగ్య సకల విద్యాప్రాప్తిరస్తని
మేనమామ మేనత్తలు దీవించే...
విజయీభవ దిగ్విజయీ భవని
ఆ వేదమంత్రమే దీవించే...
శతమానం భవతి శతాయుః
పురుషశ్శతేంద్రియ
ఆయుష్యేవేంద్రియే ప్రతితిష్ఠతి!...బుజ్జి తల్లీయని.

ననుబోలు రాజశేఖర్,
8330969808

## మనసు



నీ కళ్ళెదుటే
పదే పదే పగిలిన
అద్దపు ముక్కలను
ఎన్నెన్ని సార్లు
అతికించానో !
నీ ప్రక్కనే
జో కొట్టలేదని
అలిగిన రాత్రులెన్నిటిని
జాగారణ ఉండి
నిద్రపుచ్చానో !
నీ ఎరుకలోనే
చిన్న బుచ్చుకున్న
క్షణాలన్నిటిని
ఎక్కడా కనిపించకుండా
హృదయాన్ని ఎంత
విశాలపరిచేసానో !
అయినా
అన్ని సార్లూ
నీ చూపు ఎప్పుడూ
నాకు 'మనసు' లేదనే
చెప్పింది !
కానీ
ఒకే ఒక్కసారి
" నీ అస్థిత్వాన్ని
వదిలేయాల్సినంత ప్రేమ
నీకు నా మీద ఉండాలని"
నువ్వు అన్నప్పుడు మాత్రం
నా గుండె కొట్టుకుంటూ
చెప్పింది ప్రియా !
నాకూ
ఒక మనసుందని !
అది
ఎప్పటకీ నీకివ్వలేనని !
కలుద్దాం
ఇక నీ మనసుకు
ఎప్పటికైనా అర్థమైతే !!

– తిప్పాన హరి రెడ్డి
9493832412

## నిద్రనివ్వని రాత్రి



ఓ సంధ్యవేళ..
సరస్సులో సడిచేయని కెరటాలకు,
నీలాభ్రంలో ఉదయించి
తళుకులీనుతూజి
కాంతిని వెదజల్లబోయే చుక్కలకు
మనసును పారేసుకున్న నేను,
ఆ రేయి కలతనిద్రలో
జంబూఫలరంగువంటి చీకటిమాటున
ఆలోచనలతో కలగంటున్నవేళ,
ఉన్నట్టుండి నిద్రలేచా,
విడివడని నిద్రరెప్పల్ని
వేళ్ళతో రుద్దుకొంటూ,
దర్వాజావైపు నడిచా.
బయటకు చూస్తే
గుహలనుండి వెలువడిన
గజరాజులను పోలిన చీకటి,
వీరభద్రుని జడలవంటి చీకటి.
అంతవరకు అటునిటు అశాంతిగా
తిరుగుతూఉండిన పాదపాలు
నన్నుచూసి అనుకుంటా
మునుల్లా మౌనంధరించాయి.
నన్నునేను ఆవిష్కరించుకొంటానని
బహుశా వాటికీ తెలుసేమో.
ఎందుకంటే ప్రతిసారీ,
నాకు దారి చూపించే సూచిక నేనే.
అందుకై
నాకై ఒక దారి వేసుకోవాల్సింది నేనే.
అందుకోసం
నన్నునేను నుగ్గునుగ్గు చేసుకుని,
నా ఎముకల తెల్లనిపొడితో
చీకటిపలకమీద చుక్కలముగ్గు వేసి,
వాటి మధ్యలో
వెన్నెల దుప్పటి పరుచుకుని
పడుకుందామనుకుని,
కిటికీలోంచి ఎంతచేయిచాచినా
ఆకాశం అందట్లేదు,
నిద్రనివ్వని ఈ చీకటీ వదలట్లేదు.

వేమరి శ్రీనివాస్, 9912128967

## ఒంటరి ప్రయాణం

ఓటమి
నన్ను కృశింపచేసింది
జీవితాన్ని వెనక్కి లాగేసి
మరో మార్గంలో
ముందుకు నడిపింది
ఒంటరి ప్రయాణం మొదలెట్టాను
ఈ ప్రయాణంలో
సముద్రం లోతునూ చూశాను
పర్వతపు శిఖరాగ్రాన చేరి
ఎత్తునూ చూశాను
ఎన్నో ఆటు పోటులకి ఎదురు నిలిచి
నా ప్రయాణం సాగించాను
వందల మందితో సంభాషించాను
భాష రాకపోయినా
భావాన్ని గ్రహించాను
వేల మందితో కలసి
ఒంటరి ప్రయాణం సాగించాను
గెలుపు నిన్ను ఎటూ కదలక కుర్చీకి కట్టేస్తే
ఓటమి నన్ను ప్రపంచాన్ని చుట్టేలా చేసింది
గెలుపుటంచు వరకు వెళ్లి
ఏర్పడ్డ ఓటమి
జీవిత పాఠాన్ని నేర్పింది.

– కోనేటి నరేష్, 8499847863.

## అక్షరాలపై నిలబడ్డ అనంత విశ్వమే 'శూన్యం'

విశ్వవనంలో అక్షర సేద్యం చేస్తూ, జ్ఞానారుణకాంతి కిరణాలతో, సత్యశాంతి ప్రయోగాలతో, తనకుతాన్కె ప్రకాశించే, ఓ ఫిజిక్స్ సూత్రం గురువు!.. అంటూ అక్షరాల ను తారాజువ్వలుగా చేసి, విను వీధుల్లో ఎగరేసిన కవి. కవిత్వానికి శాస్త్రీయ సొబగులు అద్ది, సాహిత్య పేజీకే సైన్స్ చురుకుదనం రప్పించిన కవి ఫిజిక్స్ అరుణ్ కుమార్. తార్కికత, హేతుబద్ధతతో 21వ శతాబ్దపు ఆలోచనలకు అనుగుణంగా ఈ తరానికి దిక్సూచి కవిత్వం అందిస్తూ, కవిత్వంలో తనకంటూ ఒక సైంటిఫిక్ బ్రాండ్ను సొంతం చేసుకున్నాడు. హైస్కూల్లో చదువుకునే రోజుల నుండే వివేకనంద, గాంధీజీ, ఐన్స్టీన్, రవీంద్రనాథ్ ఠాగూర్, సి.వి రామన్, శ్రీనివాస రామానుజన్, అంబేద్కర్, మదర్ థెరిసా లాంటి మరెంతో మంది మహామహుల జీవిత చరిత్రలను అధ్యయనం చేసి, ఎన్నో వేదికలపై విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని, సామాజిక సేవా భావాన్ని అందించడంలో సఫలీకృతులయ్యారు. తన అనుభవ సారాన్ని, నేర్పరి తనాన్ని కవిత్వంలోకి రంగరించుకున్నారు. అరుణ్ కుమార్ నిత్య కవి.

చాన్నాళ్ళుగా మనసు పొరల్లో లావాల రగులుతున్న కవిత్వ మంట బయటకు పెల్లుబుకిందేమో, ఇప్పుడు ఆయన కవిత్వం, సాహిత్య వ్యాసాలు దావానంలా పాఠక లోకంలోకి వ్యాపిస్తున్నాయి. ఈ విధంగా కొన్ని నెలల వ్యవధిలోనే ఆయన కలం నుండి జాలువారిన కవితలతో పాఠక లోకం ముందు తన ప్రచురణ 'శూన్యం' తీసుకువచ్చారు. శూన్యంలోనూ వినిపించే శబ్ద తరంగాల మేళవింపే తన తొలి కవితా సంపుటి 'శూన్యం'. పుస్తకంలో ఉన్న 58 కవితలలో వస్తు వైవిధ్యం ఉన్నా, నా మనసును తట్టి లేపిన కవితలు మెండుగానే ఉన్నాయి.

ఈ సారి **'విశ్వం మన విశ్వాసానికి/ గట్టి శబ్దమై ప్రతిధ్వనిస్తూనే వుంది/ విక్రమ్ ల్యాండర్ జాబిల్లి ఉపరితలపు/ పురిటినొప్పులు దాటి అడుగుల/ కలల రెక్కలను విప్పుకుంది..!/ 'ప్రజ్ఞాన్ రోవర్' కెమెరా గన్నుతో/ శాస్త్రీయ రహస్యాలను కాల్చేసింది...** అంటూ 'ఆగస్టు 23, 2023' కవితలో చంద్రునిపై పరిశోధనలో మన దేశం 'చంద్రయాన్3' ద్వారా సాధించిన కీర్తిని 'దశాబ్దాల ప్రయత్నాల ప్రయాణం దాటి పున్నమి వెన్నెల గుండె గుర్తులపై నిలబడ్డాం' అంటూ ఘనంగా కీర్తించారు. మన దేశంలో నోబెల్ బహుమతి అనగానే టక్కున గుర్తొచ్చే కవి, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్. మన దేశానికే కాకుండా ఆసియా ఖండానికే తొలి నోబెల్ ప్రైజ్ అందుకున్న మన కవీంద్రు ని 'మళ్ళీ ఓసారి నా దేశాన్ని మేల్కొలుపు' అనే కవితలో.. **విశ్వసమానత్వపు యవనికపై విశ్వకవి/ హృదయ నివాసపు నినాదం/ గీతాంజలి కవిత్వమై అక్షర ఆకసంలో/ అనంత నక్షత్రాల వెలుగుల మధ్య/ ఆసియా తొలి నోబెల్ ప్రకాశిస్తుంది...**



అంటూ రవీంద్రుని 'గీతాంజలి'లోని, జాతి గీతం 'జనగనమన' మానవతా శిఖరంపై మతసా మరస్యపు సందేశంతో ప్రతిధ్వనిస్తుంది.. అంటూ కీర్తించాడు. సమాజంలో నేడు యువత చిన్న చిన్న విషయాలకే మనస్థాపం చెందడం, ప్రయత్నాల నుండి విరమించుకోవడం, అచేతన స్థితిలో ఆత్మహత్యకు పాల్పడడం వంటివి సమస్యను పెంచుతాయే గానీ తగ్గించవనీ, దనిరంతర ప్రయత్నాల ద్వారా విజయాలు సుగమం అవుతాయని చెబుతూ.. అక్షరాలు తడబడకుండా, మహా కవుల మహా కావ్యాలు ఎలా నిలబడ్డాయి?, అడుగుల అలజడి లేకుండా మండేలా 'ఎ లాంగ్ వాక్ టూ ఫ్రీడం' ఎలా సాధ్య మ య్యిందంటూ 'చరితకు నువ్వే ఓ ట్యాగ్ లైన్'లో యువతలో ధైర్యాన్ని నింపుతారు. **నేడేమైనా జరగనీ మిత్రమా/ జయమో, అప జయమో/ రేపొకటి ఉందని../ గెలుపు వెలుగు చిమ్మే/ చీకటిని మ్రింగేస్తుందని/ నువ్వెప్పుడూ మరువకు..అంటూ చెబుతూ..జీవితం ఎప్పుడూ ఓ పరీక్షే/ పారిపోవడం, చనిపోవడం/ ఎప్పటికీ పరిష్కారం కాదు/ ఫలితం ఏద్కైనా కానీ../ ప్రయత్నించు.. మళ్ళీ ప్రయత్నించు/ ప్రపంచాన్ని పట్టించుకోకుండా/ నీ గమ్యం చేరే వరకు ప్రయాణించు ..** అంటూ విజయ రహస్యాన్ని తార్కికంగా బోధిస్తారు.

'విప్లవ క్షిపణుల వికిరణాలు' అనే కవితలో **శ్రీశ్రీ ను స్పృశిస్తూ..శ్రీశ్రీ రెండక్షరాల శిఖరం/ ఈ శతాబ్దపు సాహితీ/ వినీలాకాశంలో/ నూతన మహా ప్రస్థానపు/ తేజస్సును ప్రసరించిన/ సూర్యచంద్రుల సంగమం...కొన్ని అలంకారాల మధ్య/ కొందరి ఆధిపత్యాల మధ్య/ బందీ అయిన తెలుగు/ వెలుగు సరిహద్దుల/ చెరసాలను బద్దలు కొట్టి/ సామాన్య జన జీవనంలో/ 'జీవంగా మార్చి/ నోబెల్ స్థాయికి మోసుకెళ్ళిన/ అక్షర రాకెట్ల ప్రభంజనం...** అంటూ శ్రీశ్రీ తెలుగు సాహిత్యంలో ఏ విధంగా ముద్ర వేశారో ఎరుక పరిచారు.

అరుణ కుమార్ కవిత్వంలో ఏ వస్తువు తడిమి చూసినా అంతర్గతంగా ఫిజిక్స్తో పోలిక పెట్టుకోవడం, బోధనలో ఫిజిక్స్ సబ్జెక్ట్లో ఎంతగా అంతర్లీనమైపోయినది తెలుస్తుంది. 'నా గుండె లోలకమై..' కవితలో **ఎడారి లాంటి నా జీవితపు అడవిలో/ ఎక్స్ కిరణాల్లా ఎదురుగా వచ్చి/ చిరునవ్వుల వెన్నెల కురిపించావు...నా ఎదలో ఏదో అలజడి మాటున/ నా గుండె లోలకమై/ నీ పేరుతో డోలనాలు చేస్తుంది...** అంటూ ఫిజిక్స్తో కవిత్వానికి ముడిపెట్టి నూతన ఒరవడిని తీసుకొచ్చారు.

శూన్యం సంపుటి మొత్తానికే కలికితురాయిగా నిలిచిన కవిత 'బ్లాక్ హోల్'. అరుణ్ కుమార్ పేరు ముందు 'ఫిజిక్స్' అనే లేబుల్కు సార్థకత చేకూర్చిన కవిత. **నీ చూపు వికిరణాలు/ ఎన్నో వేల సార్లు/ నా హృదయ మిర్రర్పై/ పడి పరావర్తనం చెందిన/ పట్టుకోలేకపోయాను నేను..!/ కాలం దృక్ భ్రమ వల్ల/ నా నుండి నేను/ ఏనాడో వక్రీభవనం చెంది/ నువ్వయిపోయాను... నా జ్ఞాపకాల ప్రిజం/ గుండా ప్రయాణించిన/ నీ ధ్వని తరంగాలు/ విక్షేపణం చెంది/ నా జీవిత గగనానికి/ అనుభూతుల సప్తస్వరాల/ ఇంద్రధనుస్సును ఏర్పర్చాయి/ అద్భుతాల సప్తవర్ణాల/ సంగీతాన్ని సృష్టించాయి...** అంటూ సాగిన కవిత మళ్ళీమళ్ళీ చదవాలనిస్తుంది.

సంపుటిలో పర్యావరణ ఆవశ్యకతను తెలియపరుస్తూ రాసిన కవితలు సామాజిక బాధ్యతను ప్రస్ఫుటం చేస్తాయి. 'ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్' శీర్షికలో.. **పర్యావరణ పరిణామపు/ ప్లాస్టిక్ కనువిప్పు/ మన జీవన విధానాల్లో/ మార్పు రాకపోతే/ మానవ మనుగడకు/ కాలుష్యం తుప్పులా మారి/ జీవజాతుల ప్రాణ/ ముప్పు కలుగుతుంది** అంటూ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణ ముప్పు పరిణామాలను అవగతం చేశారు. సురక్షిత జలం అడుగంటుకుపోయే ప్రమాదాన్ని హెచ్చరిస్తూ 'జలం జ్వలించాలి' కవితలో .. ఇంకా అర్థం కాలేదా?/ మార్పు వేగవంతం చేయకపోతే/ మానవ మనుగడ అస్తమయం/ వైపు అడుగేస్తుందని/ భూగర్భపు జలగళపు/ నాట్య గర్జన వినిపించుకోకపోతే/ మరో విశ్వ విస్ఫోటనం జరగబోతుందని..నీటి పొదుపు ఆవశ్యకతను జాగురుక పరుస్తారు. నేడు పర్యావరణానికి పెను భూతంగా మారిన భూతాపంపై 'గ్లోబల్ వార్మింగ్' ఘంటికలు మ్రోగించారు. మండుటెండల్లో వర్షపు భీభత్సాలు/ వాతావరణంలో అర్థం కాని/ పర్యావరణపు పరిహాసాలు/ గ్లోబల్ వార్మింగ్ గట్టిగానే గర్జిస్తుంది/ అదే నేడు గ్లోబల్ వార్మింగ్ అంటూ పొంచి ఉన్న ముప్పును కవితలో సూచించారు.

ఆడవారిపై జరుగుతున్న అరాచకాలు, అన్నదాతలు ఆర్తనాదాలు, రాజ్యాంగ విలువలు, తను వృత్తి రీత్యా ఉంటున్న ప్రైవేట్ టీచర్ దీనావస్థ, మొబైల్ ఫోన్ వినియోగం లాంటి సామాజిక విషయాలపై రాసిన కవితలు ఆకట్టుకుంటాయి. టైటిల్ శీర్షికతో ఉన్న 'శూన్యం' కవితలో జీవితపు కొలమాని కోణాల్లో/ సంపూర్ణ కవిత్వమంటే/ 'అన్నింటిలో'/ అక్షర అడుగుతో/ అంకెల మలుపుతో/ కాసేపైనా కాలం కాళ్లలో/ కలం కల్లు రాసే పయనం/ పరిమళ ప్రభావం ప్రవాహం.. అంటూ కవి తను అనుకున్న సంపూర్ణ కవిత్వానికి న్యాయం చేసారనే చెప్పొచ్చు. ఈ సంపుటిని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ మరియు సి.వి. రామన్ కు అంకితమివ్వడం పట్ల తను నమ్ముకున్న సిద్ధాంతాలను ఎంతగా ప్రేమిస్తున్నారో తెలుస్తుంది. తన ప్రథమ అడుగులోనే నూతన పంథాలో అనంత లోకాన్ని అక్షరాలపై నిలబెట్టి, పాఠక లోకాన్ని విశ్వాంతరాల వైపు తీసుకెళ్ళిన అరుణ్ కుమార్ అభినందనీయుడు.

వినోద్ కుత్తుం
9634314502

## ముస్తాదు" కవిత్వం - గౌడన్న కళకు దర్పణం



ప్రాచీనమైన చరిత్ర పుటల్లో అనేక వృత్తులు కొలువైనాయి. ఒక్కో వృత్తిలో భాగంగానే ఒక్కో కులం ప్రావీణ్యత సాధించుకున్నాయి. నేటికీ మానవ జీవన క్రమంలో ఈత కల్లుకు వున్న ప్రాధాన్యత సమసిపోలేదు. గౌడ కులస్తుల వృత్తి నైపుణ్యతలో విశిష్టత చెరిగిపోలేదు. వారి జీవన విధానంలో ఎన్నో విశేషాలు వున్నాయి. గౌడ కులం వారు సాంప్రదాయంగా తాటిచెట్టు ( ఈత) నుంచి కల్లు తీయడం ప్రాచీన కాలం నుండి వస్తోంది వాటిని క్రోడీకరించుకుని తయారు చేయబడినదే " ముస్తాదు" కవిత్వ పుస్తకం.

తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా కు చెందిన కవి రచయిత శీలం భద్రయ్య గారి కవితా సంపుటి " ముస్తాదు" చక్కటి నిగూఢమైన భావంతో అలతి పదాలతోనే చిక్కగా అల్లుకున్న కవిత్వ సంపుటి. గౌడుల యొక్క సాంప్రదాయ వృత్తిలోని ప్రతి ఒక్క పనిని ఇందులో సంపూర్ణంగా తెలుపుతూ రాసిన పుస్తకం. దేవతలు మొదలు రాజుల వరకు నేటి విభిన్న సాంప్రదాయాల కాలం లో కూడా కల్లుకు ఒక సముచితమైన స్థానం వుంది.

శీలం భద్రయ్య రచించిన ముస్తాదు కవిత్వం అందుకు ప్రతీక.. – నేటి గీతం పాడుతాను – అనే శీర్షికతో రాసిన కవనం మొదటి పేజీలోనే ఆకట్టుకుంది – ఎద్దు తోలును వలిచి – తంగేడు చెక్కతో శుద్ధి చేసి – ఆరబెట్టి సాన బెట్టి – మురిపెంగా ముస్తాదు కట్టి – అంటూ ముస్తాదు తయారీ విధానాన్ని ఈ కవితలో స్పష్టంగా తెలియపరిచారు. ఎద్దు చర్మాన్ని తంగేడు చక్కతో మొదట శుద్ధి చేసి బాగా ఆరబెట్టిన తర్వాత ముస్తాదు కడతారు. – గౌడన్న జీవితం – ఆరుద్ర పురుగు – కార్తి వెనుక జీవన పరుగు. గౌడన్న జీవితం ఆరుద్ర కార్తితో పోల్చుతూ దాని వెనక ఉన్న జీవన ప్రయాణం కోసం పడే ఆత్రుతలాగా వుంటుందని చిత్రీకరించారు.

రచయిత ప్రత్యేకించి గౌడుల యొక్క జీవన విధానాన్ని కవిత్వంగా మలుచుకోవడం నూతనత్వాన్ని సంతరించుకుంది. – బతుకమ్మలా – మర్రిచెట్టును – నెత్తిన ఎత్తుకుంది తాటి చెట్టు – వనం బతుకమ్మ తాటి చెట్టు. తెలంగాణ ప్రాంతంలో కల్లుతో ముడిపడిన పండుగలు చాలా వున్నా యి కల్లు ముంతలతో ఊరేగింపు కూడా నిర్వహిస్తారు ఈత కల్లుకు నేటికి కూడా ఒక విశిష్టమైన స్థానం ఉంది. – తాడుపై – నిలువునా నడిచే దివి బాటసారి – అంటూ చాలా లోతైన భావంతో ఈ వాక్యాన్ని కూర్చారు నడుంకు తాడును కట్టుకుని నిలువునా నడుస్తూనే చెట్టు మొదటికి చేరుకుంటాడు కల్లు గీసి దిగ్విజయంగా దిగి వస్తాడు. కల్లు గీత కార్మికలోకానికి ఈ పుస్తకం ఒక దివిటీగా నిలబడుతుంది. అందులోని కష్ట సుఖాలను సంపూర్తిగా తెలుపుతుంది. మట్టి కుండలో పోసి విక్రయించే దుకాణాలు ఇప్పుడు కూడా మారుమూల గ్రామాల్లో కొనసాగుతూనే వున్నాయి. కల్లు గీతకు ఒక ప్రాధాన్యత నేటికి చెదరిపోలేదు – వెన్నులు – ధనువులా వంగినా – తాటిచెట్టు నిటారుగా నిలబెడుతుంది. ఇక్కడ సంకల్పబలం అనేది మెండుగా వుంది చెట్టును ఎక్కేటప్పుడు నడుం ధనువులా వంగిపోతుంది ఐనా కూడా తాటి చెట్టు తిరిగి నిలువునా నిలబెడుతుంది అంటే కష్టానికి ప్రతిఫలం చూపిస్తుంది – కల్లు మా కులదేవత – మండువా మా భరతమాత – తాటిచెట్టు మా జాతి పతాక – సర్వాయి మా జాతి పిత అంటూ చక్కటి పోలికలతో వాడే వస్తువులను పోల్చడం జరిగింది. ఈ సంపుటీలో గౌడుల యొక్క కర్తవ్యాల్లో గల ఒడిదుడుకులను ఆ వృత్తిలో గల నైపుణ్యాలను తెలియపరుస్తూనే రచయిత శీలం భద్రయ్య గారు గౌడ కళకు ( వృత్తికి) దర్పణంగా ఈ " ముస్తాదు" కవిత్వాన్ని పాఠకులకు అందించారు. చాలా కథలు రాశారు కానీ భిన్నమైన కోణంలో ఈ ముసాదు సంపుటిని వెలువరించారు.

సమీక్షకులు: నరెద్దుల రాజారెడ్డి
9666016636

## పుస్తకాల తోటలో (47)

డా: అమ్మిన @ 77298 83223



నేటి ఆధునిక బాలసాహిత్యంలో దూసుకుపోతున్న యువ బాలసాహితీ మూర్తి, వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు ప్రవృత్తిగా రచనలు చేస్తున్న కోనసీమ కుర్రాడు, కె.వి.లక్ష్మణరావు గా సుపరిచితుడైన కొక్కెరగడ్డ వెంకట లక్ష్మణరావు, ఆలస్యంగా సాహితీ రంగ ప్రవేశం చేసిన అద్భుతమైన రచనలు చేస్తూ రాసిలో ను వాసి లోనూ సమతూకం పాటిస్తూ ముందుకు పోతున్న కె.వి.ఎల్ మాస్టారు రాసిన కథల్లో 20 కథలతో "సమయం కన్నా సాయం మిన్న" అనే పేరుతో బాలల కథా సంపుటిని సాహితీ ప్రచురణలు వారు ప్రచురించారు. దీనిలోని కథలు వస్తువుల రీత్యా సాధారణంగా కనిపించిన ముగింపుల్లో భిన్నత్వం పాటిస్తూ కొత్తదనంతో ప్రతి కథకు ఒక నూతనత్వం ఆపాదిస్తూ నిజమైన సృజన కారుడు అనిపించుకున్నారు లక్ష్మణరావు, దేశభక్తికి సమానమైనదిగా సమయపాలన పాటించడం అత్యవసరము అంటూ పిల్లలకు కాలం విలువ తెలుపుతూ సమయపాలన అలవాటు చేసి అది ఒక మంచి అలవాటుగా నేర్పుతాం, అదేవిధంగా ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం మరింత ముఖ్యమైన మంచిగుణం ఈ రెండు పనులు ఒకేసారి చేయాల్సి వచ్చినప్పుడు సాయం చేయడమే ప్రధానం అనే చక్కని పరోపకార గుణాన్ని తెలిపిన మంచి కథ పుస్తక శీర్షికపు కథ, దీనిలో వనరాజు సింహం తన బిడ్డ పుట్టిన రోజు వేడుకలకు సమయపాలనతో వచ్చిన వారిని సన్మానించే సంప్రదాయం పక్కనపెట్టి, గున్న ఏనుగును ఎలుగుబంటిని ఎందుకు సన్మానించిందో తెలియాలి అంటే ఈ కథ విధిగా చదవాలి, పని మీద శ్రద్ధ ప్రతిభకు నిదర్శనం అని నిరూపించిన చక్కని కథ "మృగరాజు ఎంపిక" , మాట విలువ గురించి చెబుతూ ఆడిన మాట తప్పరాదని గొప్ప నీతిని కొత్తదనంతో చెప్పిన ఎంచక్కని కథ "నా పేరు ముత్యం నేను పలికేది సత్యం" ముత్యం అనే కప్ప తన మాట నిజాయితీతనంతో తన స్నేహితులైన చేపలను కొంగ బారి నుంచి రక్షించడమే కాక తనను పాము బారినుండి రక్షించిన కొంగకు నిజం చెప్పడానికి సిద్ధమై చివరికి మాట తప్పడం కన్నా మరణించడం మేలు అని భావించిన కప్ప నిజాయితీ గుణానికి కొంగ అభినందించడం, ఈ కథలోని సారాంశం. "కొత్తగా వచ్చిన వారిని నమ్మరాదు" అనే భావనతో పంచతంత్రంలో గల కథ మనకు తెలుసు, దానికి భిన్నమైన ముగింపుతో ఉగాది పండుగను జత చేసి చెప్పిన కొత్తదనం కథ "కోకిల కూత బాగుంది" వస్తువు ఏదైనా చెప్పే తీరు ఉపయోగించే భాష శైలి బాగుంటే ఆ కథకు మంచి ఆదరణ లభిస్తుంది అనే సత్యాన్ని చూపిస్తాయి లక్ష్మణరావు గారి కథలు,

అమ్మ ప్రేమలోని స్వచ్ఛత చూపిన కథ "అమ్మ మీద అలక" తో పాటు పావురంలోని అహంకారం అనురాగంగా మార్చి కొత్తదనం చేకూర్చిన కథ "చిట్టి ప్రయత్నం గట్టి ఫలితం"తో పాటు జాతిని బట్టి కాదు గుణాన్ని చూసి ఆదరించాలి అని చక్కని సందేశం అందించిన మంచి కథ "చిట్టి చిలకమ్మా చిన్ని కాకమ్మ" వంటి కథలు ఆసక్తిదాయకంగా సాగినా ....,పక్షులకు పేర్లు అందునా ఒకే ప్రాస గల ఒకే తీరు పేర్లు పెట్టడం చదవరులకు అయోమయం కలిగిస్తుంది పక్షులకు జంతువులకు వాటి గుణగణాలను బట్టి ఆ తీరు పేర్లు పెట్టే విధానం పంచతంత్రం కథల్లో కనిపిస్తుంది కానీ లక్ష్మణ రావు గారి కథలు ఆధునిక పంచతంత్రంకు చెందినవి వాటి గుణగణాలు కూడా ఆధునీ కరించారు కనుక ఆ పేర్లు అవసరం లేదు అని అనిపిస్తుంది, మొత్తానికి ఈ కోనసీమ బాల సాహితీవేత్త కథలన్నీ కొంగొత్తగా ఉండి పాఠకులకు మధురానుభూతిని మిగిల్చి ఆలోచింపచేస్తాయి, ఈ కథావళి ని బాలసాహితీ అభిమానులంతా దాచు"కొని" చదవాల్సిందే!!

సమయం కన్నా సాయం నిన్న (బాలల కథలు) పేజీలు: 80, ధర:100/– రూ, ప్రతులకు: రచయిత సెల్:90146 59041.

## రక్తసిక్తమైన నేలలో గాయాలెన్నో...

ఝగాలు సంధి వ్యవస్థలో విద్వేషాలు
యుద్ధ గర్జనలలో మ్రోగిన తూటాల శబ్దాలు
తరతరాల జ్ఞాపకాల్లో యుద్ధ తంత్రాలెన్నో
మనస్తత్వాన్ని గెలవలేని నిజాలు అన్నీ...
కరుణచూపని కవాతుల మెరుపులు
వెలుగులను చీకట్లోకి నెట్టేసుకుంటూ
ప్రేమ పువ్వులను సమాధుల పై చల్లుతూ
శాంతి మంత్రం దిక్సూచులు కనుగొనలేక...
యుగయుగాల సంస్కృతిని మరిచిపోతూ
వారసత్వపు గీతాన్ని ఆలపించలేక
గాంధీ ,బుద్ధుడిల బోధనలు అందించలేక
ఆధునికపు అవతారం కొత్త ఆయుధం
సమకూర్చే..
జాతి వైరాల అడ్డ నిలువు గీతల్లో
జగతి అంతా ముక్కలుగా చీలుతుంటే
మతాల భిన్నత్వములో ఏకత్వం లేక
ఆలోచనలు మౌనపు యుద్ధం చేస్తున్నాయి..
రక్తసిక్తపు భూమి మీద గాయాలెన్నో
ఆధిపత్యపు దరహాసం లో కూలిన కంఠాలన్నీ
చరిత్రలో నిలిచిన తారీకుల జ్ఞాపకాల్లో
నేలరాలి చిరునామాలేని సైనికులు ఎందరో..
ఆయుధపు పోటీల్లో గెలుపోటముల పోరాటం
రాజ్యంపై రాజ్యం చలాయించే పెత్తనం
తిండికి లేకుండా గర్జనలు చేసే దేశాల్లో
అన్యాయాలు అక్రమాలే రాజ్యమేలుతాయి

కొప్పుల ప్రసాద్ , 9885066235



## 20న 'కున్నెమ్మ-మరికొన్ని కథలు' పుస్తకావిష్కరణ



జూలై 20, 2025 ఆదివారం , విజయనగరం జిల్లా రాజాం శ్రీ విద్యానికేతన్ పాఠశాల, లో 'రా.ర.వే' ఆధ్వర్యంలో జరిగే 126 వ సభలో ప్రొ.కాశీం 'సమాజం-సాహిత్యం-సాంస్కృతిక చైతన్యం' అనే అంశం మీద ఉపన్యాసం ఇవ్వనున్నారు. ఇదే సభలో ఇటీవల 'ఛాయ పబ్లిషర్స్' తీసుకొచ్చిన బాలసుధాకర్ మౌళి కథా సంపుటి 'కున్నెమ్మ-మరికొన్ని కథలు' పుస్తకాన్ని డాక్టర్ గార రవిప్రసాద్, డాక్టర్ గార సూర్యశైలజ లు ఆవిష్కరిస్తారు. ఈ సభలో కళింగాంధ్ర ప్రముఖ రచయితలు అట్టాడ అప్పల్నాయుడు, గంటేడ గౌరునాయుడు పాల్గొనున్నారరారి రాజాం రచయితల వేదిక నిర్వహకులు, పిల్లా తిరుపతిరావు తెలిపారు.

## సమాజంలో మంచిని కాంక్షించే "మనిషే చెట్టైతే"..!



**"విశ్వవ్యాప్తమైన 'అమ్మకు' / వీధి బ్రతుకు నెలవయింది!"** పాపగా పుట్టి బామ్మగా మారే క్రమంలో ఆడపిల్ల అవతారా లను, అవమానాలను చాలా చక్కగా చెప్పారు. **"ఆశలు కోకొల్లలు../ ఆశయాలే- రాలే ఆకులు-"** జరుగు తున్న చరిత్ర లో జారిపోతున్న విలువలను చెప్పిన కవిత "ఆశయాలే..?"**"కలం కదలిక../ హృదయ చలనం- నాలోని రక్తంసిరా../ కవిత్వ చిత్రాలు-!"** కవి-చిత్రకారుడు నాణానికి ఒకో పార్శ్వం అంటూ కాలం ఆగినా తన కలం ఆగదని ఘంటాపథంగా చెప్పారు. **"అసలే../ప్రమాదాల వళ్ళే ప్రపంచం- అను కున్నా../ పిలవని అతిథి- !"** **ఉగాది** అంటూ ఉగాది రాకను సరికొత్తగా చెప్పారు. "చెడుని ఆస్వాదించి మంచిని, మనిషికి ఆయువవుతుంది!" మంచిని మాత్రమే పంచే చెట్టు మనిషైతే ఎంత బావుం డో అన్న ఆశతో ఈ కవి తా సంపుటికి " మనిషే చెట్టైతే" అన్న పేరు సబ బుగా వుంది. అమ్మానాన్నకు లెక్కలు తెలియవంటూ తనకూ లెక్కలు తెలియలేదని, ఎన్ని తప్పులు దిద్దినా ఇంకా లెక్కలు రావడం లేదంటూ చెప్తూ" **లెక్కలు తప్పినప్పుడే కదా/ మనిషి చచ్చిపోయేది/ మనసు లేని ఒక మాంసం ముద్దలుగా మిగిలిపోయేది!'** 'బాధ్యతల బంధాల గురించి చాలా గొప్పగా "లెక్క(కు)లు రానివాళ్ళ" కవితలో చెప్పారు."వలసపక్షి", "అలుపెరగని ప్రయాణం" కవితలు చాలా బావున్నాయి. తన జ్ఞాపకాలను, మనసు భావాలను, దేశభక్తిని, సమాజ స్థితిగతులను, తాతయ్య జ్ఞాపకాలను, ఊరిని, విశ్వశాంతిని, పోలీసులను, కాలాన్ని ఇలా అన్నింటి గురించిన ఆలోచనలకు చక్కని అక్షర రూపాన్నిచ్చి కవితలుగా మలిచి, " మనిషే చెట్టైతే" అన్న కవిత్వ సంపుటిని తీసుకు వచ్చిన "డా. ఫణికుమార్ చకిలం"కు హృద యపూర్వక అభినందనలు.

మంజు యనమదల- 9490769585

# ఏడాది ఆరంభంలోనే మెర్సిడెస్-బెంజ్ 10 శాతం అమ్మకాల వృద్ధి



పుణె: భారతదేశపు వాహన ప్రియులకు అత్యంత అభిలషణీయమైన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్-బెంజ్, 2025 ఏప్రిల్-జూన్ వ్యవధిలో 4,238 కొత్త కార్లను విక్రయించడం ద్వారా (10 శాతం వృద్ధి) 2025-26 ఆర్థిక సంవత్సరాన్ని ఘనంగా ప్రారంభించింది. ఇది అత్యుత్తమ విక్రయ గణాంకాలు. కోర్ మరియు టాప్ ఎండ్ లగ్జరీ వాహనాలకు గణనీయంగా డిమాండ్ నెలకొనడమనేది 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో అత్యుత్తమ విక్రయ గణాంకాలను సాధించేందుకు దోహదపడింది. టాప్ ఎండ్ లగ్జరీ %డిజు% పోర్ట్‌ఫోలియో పుంజుకోవడం కూడా అమ్మకాల వృద్ధికి దోహదపడింది. ఫారెక్స్ హెచ్చుతగ్గులు, ధరల పెరుగుదల, మార్కెట్ డైనమిక్స్ (లగ్జరీ ఎంట్రీ సెగ్మెంట్లో ధరపరమైన ఒత్తిళ్లు మొదలైనవి) సహా సూక్ష్మ-ఆర్థిక పరిస్థితులెదురైనా సవాళ్లు నెలకొన్నప్పటికీ రికార్డు స్థాయిలో అమ్మకాలు వృద్ధి చెందాయి. టాప్ ఎండ్ లగ్జరీ క్లాస్ వాహనాల అమ్మకాలు పెరగడమనేది టాప్ ఎండ్, ఎక్స్క్లూజివ్ వాహనాలకు, హైపర్-పర్సనలైజేషన్, ప్రీమియమైజేషన్ప్ లగ్జరీ కస్టమర్లు కోరుకుంటున్నారనేందుకు సూచనగా నిలుస్తుంది.

మెర్సిడెస్-బెంజ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ %ం% సీఈఓ, సంతోష్ అయ్యర్, మాట్లాడుతూ టాప్-ఎండ్ లగ్జరీ పోర్ట్‌ఫోలియోను ఎప్పటికప్పుడు కొత్త ఉత్పత్తులతో పటిష్టం చేసుకోవడంపై మెర్సిడెస్-బెంజ్ గల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. %+లా% అనేది మెర్సిడెస్-బెంజ్ సంబంధించి అత్యధికంగా అమ్ముడయ్యే 'లార్జ్ సైజ్ లగ్జరీ ఎస్‌యూవీ'. భారతీయ రహదారులపై 16,000 పైచిలుకు కార్లు పరుగులు తీస్తున్నాయి. సరికొత్త %GLS AMG Lineని జోడించడంతో మెర్సిడెస్-బెంజ్ ఎస్‌యూవీ పోర్ట్‌ఫోలియో మరింత పటిష్టమవుతుంది. డిజైన్పరంగా GLS మరింత స్పోర్టీగా, ఆకర్షణీయంగా, మెరుగైన పనితీరుతో, సౌకర్యవంతమైన డ్రైవ్ ఆస్వాదించేలా ఉంటుంది" అన్నారు.

## కాకినాడలో బిగ్ బాస్కెట్ పది నిమిషాల డెలివరీ సేవలు

కాకినాడ,: టాటా వ్యాపార విభాగం బిగ్బాస్కెట్, త్వరిత డెలివరీ సేవను కాకినాడలో ప్రారంభించింది. తాజా ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, వ్యక్తిగత సంరక్షణ, నిత్యావసరాలు సహా 10,000 కంటే ఎక్కువ ఉత్పత్తుల యొక్క విభిన్న శ్రేణి నుండి ఎంచుకునే అవకాశాన్ని బిగ్బాస్కెట్ అందిస్తుంది, ఇవన్నీ ఆర్డర్లుకు రీతిలో 10 నిమిషాల్లో డెలివరీ చేయబడతాయి. సౌకర్యాన్ని పునర్నిర్వచించటానికి, వినియోగదారులు అపూర్వమైన వేగంతో తమ ఇళ్ల నుండి కిరాణా సామాగ్రిని కొనుగోలు చేయడానికి వీలు కల్పించే రీతిలో ఈ సేవను రూపొందించడం జరిగింది.

బిగ్బాస్కెట్ నేషనల్ బిజినెస్ హెడ్ - టైర్ 2, శశి శేఖర్ మాట్లాడుతూ, "కాకి నాడకు బిగ్బాస్కెట్ ను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. మా ఇటీవలి విస్తరణలు గణనీయమైన రీతిలో సానుకూల స్పందనను చూపించాయి. కాకినాడ నివాసితులు 10 నిమిషాల డెలివరీ సౌకర్యం నుండి ప్రయోజనం పొందుతారని విశ్వసిస్తున్నాము. కస్టమర్ సంతృప్తిని పెంచడంలో మా అంకితభావాన్ని ఈ సేవ సొక్కి చెబుతుంది" అని అన్నారు.

## ఎం స్మార్ట్ మానిటర్ సిరీస్ లాంచ్ చేసిన శామ్ సంగ్



గురుగ్రామ్ - దేశంలో అతిపెద్ద వి రు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శామ్సంగ్, జూలై 7 నుండి జూలై 20, 2025 వరకు పరిమిత కాల ఆఫర్లను కలిగి ఉన్న తన కొత్త స్మార్ట్ మానిటర్ లైనప్ను ప్రారం భించింది. ఈ కాలంలో వినియోగదారులు రూ 3,000 వరకు తక్షణ ఆదాను పొందవచ్చు. ఈ లైనప్లో ఫ్లాగ్షిప్ 4కె స్మార్ట్ -ఓ ఎల్ ఈడి మానిటర్ ఎం9, అప్డేట్ చేయబ డిన ఎం 8 మరియు ఎం 7 మోడళ్లు ఉన్నాయి, అన్నీ అధునాతన మరియు వ్యక్తిగతీకరించిన AI సామర్థ్యాలతో అమర్చబడి తెలివైన డిస్ప్లేలకు కొత్త ప్రమాణాన్ని సెట్ చేస్తాయి. ఈ ఆవిష్కరణలతో, వినియోగదారులు ఇక స్మార్ట్ పరికరం నుండి అప్రయత్నంగా చూడవచ్చు, పని చేయవచ్చు మరియు శైలిలో ప్లే చేయవచ్చు. స్మార్ట్ మానిటర్ ఎం9 క్యూడి -ఓఎల్ఈడి టెక్నాలజీ శక్తిం తమైన 32-అంగుళాల 4K డిస్ప్లేతో మిళితం చేస్తుంది, ప్రతి పనిలో అధునాతన రంగులు మరియు కాంట్రాస్ట్ను అందిస్తుంది. పని, గేమింగ్ మరియు స్ట్రీమింగ్ కోసం రూపొందించబడిన ఇది, బిల్ట్-ఇన్ ప్రొటెక్షన్ మరియు యాంటీ-గ్లేర్ టెక్నాలజీ వంటి లక్షణాలతో మన్నికను పెంచుతుంది మరియు వినియోగ దారు సౌకర్యానికి ప్రాధాన్యత ఇస్తుంది.

## భవిష్యత్తుకు బిట్స్ పిలానీ డిజిటల్ దిశానిర్దేశం



బిట్స్ పిలానీ ఛాన్సలర్ కుమార మంగళం బిర్లా జూలై 13న మూడు ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అమరావతిలో అత్యాధునిక "ఎఐ క్యాంపస్", ₹1,219 కోట్ల "విస్తార్ ప్రాజెక్టు"తో త్రివేణి క్యాంపస్‌లను విస్తరించే ప్రణాళిక, మరియు "బిట్స్ పిలానీ డిజిటల్" అనే ఎడ్టెక్ ప్లాట్‌ఫాం ప్రారంభాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ మూడు ప్రణాళికలు డిజిటల్ మరియు భౌతిక విద్యను సమన్వయంతో శిక్షణకు కొత్త దిశను చూపుతాయని ఆయన తెలిపారు.

అమరావతిలో ఏర్పాటు చేయనున్న ఎఐ క్యాంపస్‌ను 35 ఎకరాల్లో అభివృద్ధి చేస్తారు. ఇది అండర్‌గ్రాడ్యుయేట్ ట్విన్నింగ్ ప్రోగ్రామ్‌లు, కోట్యూటెల్ డాక్టరల్ డిగ్రీలు, ఎఐ/ఎంఎల్, స్ట్రాటజీ తదితర మాస్టర్స్ కోర్సులను అందించనుంది. ఈ క్యాంపస్ స్మార్ట్ టెక్నాలజీతో, విద్యార్థి జీవన శైలిని మెరుగుపరిచే విధంగా రూపుదిద్దుకుంటుంది. రెండు దశల్లో అభివృద్ధి చేయబడి, మొదట 3,000 మందికి, తర్వాత 7,000 మందికి పైగా సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. మౌలిక సదుపాయాలు సస్టైనబుల్ మరియు నెట్-జీరో లక్ష్యంతో ఉంటాయి.

విస్తార్ ప్రాజెక్టు కింద పిలానీ, గోవా, హైదరాబాద్ క్యాంపస్‌ల అభివృద్ధికి ₹1,219 కోట్లు కేటాయించారు. కొత్త ఇంటర్‌డిసిప్లినరీ కోర్సులతో పాటు పరిశోధన, విద్యార్థి అనుభవాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఇది రూపొందించబడింది. ఇది విద్యార్థి సంఖ్యను 18,700 నుంచి 2030 నాటికి 26,000 వరకు పెంచనుంది.

అంతేకాక, నూతనంగా ప్రకటించిన "బిట్స్ పిలానీ డిజిటల్" ప్లాట్‌ఫామ్ ద్వారా ఆన్‌లైన్ లో 32 ప్రోగ్రామ్‌లు ప్రవేశపెట్టనున్నారు, వీటిలో 11 డిగ్రీలు, 21 సర్టిఫికెట్ కోర్సులు ఉంటాయి. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా విద్యార్థులు పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటారు. రాబోయే ఐదేళ్లలో 1 లక్ష మందికి పైగా ఈ కోర్సుల నుంచి ప్రయోజనం పొందేలా లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ మూడు కార్యక్రమాల ద్వారా బిట్స్ పిలానీ భారతీలో విద్యా రంగాన్ని మార్చుస్తూ, ప్రపంచ స్థాయిలో డిజిటల్ జ్ఞాన ఆర్థిక వ్యవస్థకు బలమైన మద్దతుగా మారనుంది.

## బాండ్ పెట్టుబడులపై జాగ్రత్తలపై కీలక సూచనలు

ఆన్‌లైన్ బాండ్ ప్లాట్‌ఫామ్‌ల (ఓబిపిపిలు) వృద్ధితో పెట్టుబడిదారులకు ఫిక్స్డ్ ఇన్‌కం సాధనాలకు సులభమైన ప్రాప్యత లభిస్తోంది. అయితే, బాండ్‌లపై యాల్డ్ టు మెచ్యూరిటీ (వైటీఎం), కూపన్ రేటు, మార్కెట్ వడ్డీ రేట్ల ప్రభావం వంటి అంశాలను సరిగా అర్థం చేసుకోవడం అవసరం. వైటీఎం అనేది ఒక బాండ్‌ను పరిపక్వత వరకు ఉంచితే సాధించగల సంవత్సరానికసరి రాబడిని సూచిస్తుంది. ఇది స్థిరమైన రాబడి కాకపోవచ్చు, ఎందుకంటే మార్కెట్ పరిస్థితులు, రుణదాత నమ్మకత, లిక్విడిటీ లాంటి అంశాల ఆధారంగా మారుతుంది. కూపన్ రేటు ద్వారా సాధారణంగా ప్రతి సంవత్సరం చెల్లించే వడ్డీ మొత్తం వస్తుంది, కానీ ఇది కూడా ఎజారీచేసేవారి విశ్వసనీయత మీద ఆధారపడి ఉంటుంది.



ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా పెట్టుబడి చేసేముందు ఆ బాండ్‌కు రేటింగ్, సంస్థ చెల్లింపు ట్రాక్ రికార్డు, లిక్విడిటీ, సెటిల్మెంట్ సమయం, టాక్స్ ప్రభావం వంటి అంశాలను పరిశీలించాలి. ప్లాట్‌ఫామ్ సెబీ-న నమోదు చేసుకున్నదా లేదా అనే దానిని నిర్ధారించుకోవాలి. బాండ్ ధరలు మరియు వడ్డీ రేట్లు మధ్య ఉన్న వ్యతిరేక సంబంధాన్ని గుర్తించాలి-వడ్డీ రేట్లు పెరిగితే బాండ్ ధరలు పడిపోతాయి, అదే వడ్డీ తగ్గితే ధరలు పెరుగుతాయి. కనుక పెట్టుబడి చేసే ముందు సదా జాగ్రత్తగా పరిశీలించి, సమగ్ర సమాచారం తెలుసుకొని, నిబంధనలు చదివి, భద్రత కలిగిన మార్గాల్లోనే లావాదేవీలు జరపాలని సూచిస్తున్నారు.

# బోర్న్ ఎలక్ట్రిక్ శ్రేణి స్కూటర్లతో కైనెటిక్ గ్రీన్ దూకుడు



పుణె,: బదేశపు ప్రీమియర్ ఎలక్ట్రిక్ ద్విచక్ర మరియు త్రిచక్ర వాహన తయారీదారు అయిన కైనెటిక్ గ్రీన్, తన నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, ఈరోజు తన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన వ్యాపారం కోసం దూకుడుగా వృద్ధి చెందుతున్న రోడ్మ్యాప్ను వివరించింది. ఒక సంవత్సరం క్రితం ప్రారంభించబడిన దాని ఐకానిక్ ఈ-లూనా యొక్క అద్భుతమైన విజయంతో బలపడిన కంపెనీ, రాబోయే 18 నెలల్లో మూడు అధిక పనితీరు గల బోర్న్-ఎలక్ట్రిక్ స్కూటర్లను విడుదల చేయడానికి సిద్ధమవుతోంది, ఇది ప్రపంచ డిజైన్ నైపుణ్యాన్ని బలమైన భారతీయ ఇంజనీరింగ్తో మిళితం చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ ఉత్తేజకరమైన కొత్త విస్తరణలో మొదటి మోడల్ ప్రీమియం, స్టైలిష్ మరియు టెక్-ఫార్వర్డ్ ఫ్యామిలీ స్కూటర్, ఇది 2025 పండుగ సీజన్కు ముందు విడుదల కానుంది. అత్యాధునిక లక్షణాలతో, ఈ2 డబ్ల్యు వినియోగదారులకు అంతిమ సౌలభ్యంతో కాలానుగుణ రెట్రో-సౌందర్యాన్ని మిళితం చేయడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. దాని డిజైన్ గేమ్ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లి, కైనెటిక్ గ్రీన్ ఇటలీలో ఉన్న లెజెండరీ గ్లోబల్ డిజైన్ హౌస్ అయిన టోరినో డిజైన్తో భాగస్వామ్యం కుదుర్చుకుంది, ఇది కొత్త శ్రేణి అల్ట్రా-ఫ్యూచరిస్టిక్ స్కూటర్లను సహ-సృష్టిస్తుంది.

ఈ ప్రకటనపై కైనెటిక్ గ్రీన్ వ్యవస్థాపకురాలు మరియు సిఈఓ డాక్టర్ సులజ్జా ఫిరోదియా మోత్వానీ మాట్లాడుతూ, "కైనెటిక్ గ్రీన్ నుండి రాబోయే బోర్న్-ఎలక్ట్రిక్ స్కూటర్ల శ్రేణి గురించి మేము నిజంగా ఉత్సాహంగా ఉన్నాము. ఈవీరంగంలో దశాబ్దానికి పైగా అనుభవంతో, బలమైన ఈవీ మరియు వేగవంతమైన ఛార్జింగ్, బ్యాటరీ మార్పిడి మరియు యాజమాన్య సాఫ్ట్వేర్ ఆధారిత ప్లాట్ఫామ్ సొల్యూషన్ల కోసం వ్యూహాత్మక భాగస్వామ్యాల మద్దతుతో మేము ఎలక్ట్రిక్ మొబిలిటీ డిజైన్ మరియు ఇంజనీరింగ్లో లోతైన నైపుణ్యాన్ని ఏర్పరచుకున్నాము. అన్నారు.

# ఏబీఎస్ఎల్ స్ట్రక్చర్డ్ ఆపర్చునిటీస్ ఫండ్ సిరీస్ 2

ముంబై : ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ 1994 సంవత్సరంలో స్థాపించబడింది. ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్, సన్ లైఫ్ (ఇండియా) ఏఎంసీ ఇన్వెస్ట్మెంట్స్ ఇంక్ కార్పొరేషన్ ఈ కంపెనీ ప్రమోటర్లు, ప్రధాన వాటాదారులు. దిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ ప్రధానంగా ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్మెంట్ మేనేజర్. ఇది ఇండియన్ ట్రస్ట్ యాక్ట్, 1882 కింద రిజిస్టర్ ట్రస్ట్. అసెట్ మేనేజర్ తన స్ట్రక్చర్డ్ ఆపర్చునిటీస్ ఫండ్ - సిరీస్ %××%, కేటగిరీ %××% ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ మొదటి ముగింపును ప్రకటించింది. ఇది కో-ఇన్వెస్ట్మెంట్స్ తో సహా రూ. 700 కోట్లను సేకరించింది. ఈ ఫండ్



అదనంగా రూ. 1,250 కోట్ల గ్రీన్ షూ ఎంపికతో రూ. 1,250 కోట్లను సేకరించాలని, మొత్తం రూ. 2,500 కోట్ల సమీకరణ లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ఫస్ట్ క్లోజ్ గురించి ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఎ. బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ, మా స్ట్రక్చర్డ్ ఆపర్చునిటీస్ ఫండ్ - సిరీస్ 2 విజయవంతమైన ఫస్ట్ క్లోజ్ ప్రైవేట్ క్రెడిట్ విభాగంలో ఆకర్షణీయమైన రిస్క్-అడ్జస్టెడ్ రాబడిని కోరుకునే మదుపరులు మాపై ఉంచిన నమ్మకానికి బలిష్ఠ ఆమోదం. ఈ తొలి వ్యూహం ఆధార రంగాలలో మా ఇన్వెస్ట్మెంట్ నైపుణ్యం, మా దీర్ఘకాలిక ఏకోసిస్టమ్ సంబంధాల యొక్క సహజ పొడిగింపు. మార్కెట్ అస్థిరతను నావిగేట్ చేయడానికి అనువైన డ్రాడౌన్ నిర్మాణంతో, సంస్థాగత పెట్టుబడిదారులు, హెచ్ఎన్ఐలు, యూహెచ్ఎన్ఐలు, కుటుంబ కార్యాలయాలు వంటి విస్తృత పెట్టుబడిదారుల బేస్తో మేం బలమైన ట్రాక్షన్ను పొందాం. కార్పొరేట్ వృద్ధి తదుపరి దశరాణానికి మద్దతు ఇస్తూ అర్థవంతమైన విలువను వెలికితీయగల మా సామర్థ్యంపై నమ్మకంగా ఉన్నాం" అని అన్నారు.

# క్రిటికల్ మినరల్స్ & మెటల్స్ రంగంలో సింధుట్రేడ్

హైదరాబాద్ : సింధు ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ : సింధుట్రేడ్), బహుముఖ వ్యాపార విస్తరణ కలిగిన కంపెనీ, క్రిటికల్ మినరల్స్ మరియు మెటల్స్ రంగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఇండియా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్కు అనుగుణంగా, గ్లోబల్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, లిథియం మరియు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (ఆర్ఈఈ) మైనింగ్లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది.

ఈ వ్యూహాత్మక కార్యక్రమంలో భాగంగా, కంపెనీ దేశీయంగా మరియు అంతర్జాతీయంగా మైనింగ్ అవకాశాలను అన్వేషించనుంది. అప్‌స్ట్రీమ్ మూలాధారాలను సురక్షితంగా



పొందే దిశగా, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ మరియు అధునాతన ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అవసరమైన ఖనిజాలపై దృష్టి పెట్టనుంది.

ఈ ప్రాజెక్టుల కోసం కంపెనీ ప్రత్యక్షంగా గానీ, అనుబంధ సంస్థల ద్వారా గానీ లేదా జాయింట్ వెంచర్ల ద్వారా గానీ, యు ఎస్ డి 100 మిలియన్ వరకు పెట్టుబడి పెట్టే అవకాశాలను పరిశీలిస్తోంది. ఇండియాలో రాబోయే మైనింగ్ బ్లాకుల వేలంలో పాల్గొనడం ద్వారా, అలాగే విదేశాల్లో కూడా ఖనిజ బ్లాకులను సమృద్ధిగా పొందే ప్రణాళికలను రూపొందించుకుంటోంది. ఇటీవల ఆర్థిక సంవత్సరం (2024-25)లో కంపెనీ రూ. 2292.70 కోట్ల ఆదాయం నమోదు చేయగా, నికర లాభం రూ. 121.59 కోట్లకు చేరింది. మెంత్రం సమగ్ర లాభం రూ. 170.08 కోట్లు. ఈ కొత్త దిశ ఎస్ టి ఎల్ ఎల్ గ్లోబల్ క్రిటికల్ మినరల్స్ వాల్యూ చెయిన్లో స్థిరమైన స్థానాన్ని కలిగించడంతో పాటు, భారతదేశం యొక్క వనరుల భద్రతకు తోడ్పడే ఉద్దేశంతో ప్రారంభించబడింది.

# 23 నుంచి హ్యుందాయ్ కౌచర్ వీక్



గురుగ్రామ్,: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో హ్యుందాయ్ ఇండియా కౌచర్ వీక్ 2025 18వ ఎడిషన్ను గర్వంగా ప్రకటించింది. ఇది భారతదేశ మార్క్యూ ఫ్యాషన్ ఈవెంట్ కోసం ఎఫ్డిసిఐ తో హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ భాగస్వామ్య నికి వరుసగా మూడవ సంవత్సరం, ఇది భారతీయ చేతిపనులు, కళాకారులు మరియు దేశంలోని విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకుంటుంది.

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, ఎఫ్డిసిఐ తో మా అనుబంధాన్ని వరుసగా మూడవ సంవత్సరం కొనసాగించడానికి మేము సంతోషిస్తున్నాము. హ్యుందాయ్ ఇండియా కౌచర్ వీక్ అనేది సృజనాత్మకత, హస్తకళ మరియు సంస్కృతి, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ లో మాతో లోతుగా ప్రతిధ్వనించే విలువల వేడుక. ఈ సంవత్సరం, మేము హ్యుందాయ్ క్రెటా కోసం 10వ వార్షికోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నాము అన్నారు.

ఎఫ్డిసిఐ చైర్మన్ సునీల్ సేథి మాట్లాడుతూ, "హ్యుం దాయ్ ఇండియా కౌచర్ వీక్ భారతీయ కౌచర్ నైపుణ్యం మరియు పరిణామాన్ని ప్రదర్శించే అత్యంత ఎదురుచూస్తున్న వేదికగా కొనసాగుతోంది. డిజైన్ మరియు ఆవిష్కరణల ఈ వేడుకను ప్రదర్శించడంలో వరుసగా మూడవ సంవత్సరం హ్యుందాయ్తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం మాకు గర్వకారణం. సృజనాత్మకత, నైపుణ్యం మరియు నిబద్ధత ఈ ప్లాట్ఫామ్ను సంవత్సరం తర్వాత సంవత్సరం ఉన్నతీకరిస్తున్న క్రేయేటివ్ కమ్యూనిటీకి కూడా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ దార్శనికతను సజీవంగా తీసుకురావడంలో మాకు సహాయం చేయడంలో రిలయన్స్ బ్రాండ్స్ నిరంతర మద్దతు ఇచ్చినందుకు నేను నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను." అన్నారు.

# మోంట్రా ఎలక్ట్రిక్ థక్ష గ్రీన్ డ్రైవ్ మొబిలిటీ వ్యూహాత్మక భాగస్వామ్యం

భారత్లో పర్యావరణహిత లాజిస్టిక్స్ను ప్రోత్సహించే దిశగా డైవర్సిఫైడ్ దిగ్గజం మురుగప్ప గ్రూప్లో భాగమైన క్లీన్ మొబిలిటీ బ్రాండ్ 'మోంట్రా ఎలక్ట్రిక్' సంస్థ గ్రీన్ డ్రైవ్ మొబిలిటీతో చేతులు కలిపింది. ఫస్ట్-మైల్, మిడ్-మైల్, లాస్ట్-మైల్ డెలివరీ సెగ్మెంట్ల వ్యాప్తంగా పర్యావరణహితమైన రవాణా విధానాల వైపు పరివర్తనకు సారథ్యం వహించడం ద్వారా సుస్థిర వృద్ధి ఉద్యోగాలు పెంచడం



వాహనాలను (ఈ-ఎస్సీవీ) వినియోగించేందుకు తీసుకుంది.టీఐ క్లీన్ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ (మోంట్రా ఎలక్ట్రిక్లో ఎస్సీవీ విభాగం) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాజు నాయర్ మరియు గ్రీన్ డ్రైవ్ మొబిలిటీ ఫౌండర్ %ం% సీఈఓ హరి కృష్ణ ఈ వ్యూహాత్మక ఒప్పందంపై సంతకాలు చేశారు.

మరియు కర్బన రహిత మొబిలిటీ సొల్యూషన్స్ అందించడం ఈ భాగస్వామ్య లక్ష్యం. వివిధ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా, వివిధ సెగ్మెంట్ల వ్యాప్తంగా గ్రీన్ డ్రైవ్ విస్తరణకు తోడ్పటునిచ్చేలా మోంట్రా ఎలక్ట్రిక్ వచ్చే మూడు నెలల్లో 50 ఎలక్ట్రిక్ స్మాల్ కమర్షియల్

"గ్రీన్ డ్రైవ్ మొబిలిటీతో చేతులు కలపడం మాకు చాలా సంతోషకరమైన విషయం. పరివర్తన బాటలో ఉన్న భారత లాజిస్టిక్స్ వ్యవస్థవ్యాప్తంగా స్వచ్ఛ మొబిలిటీ సొల్యూషన్స్ వినియోగాన్ని వేగవంతం చేసే దిశగా గ్రీన్ డ్రైవ్తో భాగస్వామ్యం కీలక ముందడుగు కాగలదు. అధునాతన ఎలక్ట్రిక్ పవర్ట్రైన్, అబ్బురపర్చే రేంజ్పెర్ఫ్ విధంగా, వివిధ విభాగాల వ్యాప్తంగా ఆధునిక రవాణా అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దబడింది. తటస్థ కర్బన ఉద్గారాల భవిష్యత్తుకు సంబంధించి ఉమ్మడి లక్ష్యాలను సాకారం చేసుకునే క్రమంలో గ్రీన్ డ్రైవ్ యొక్క వృద్ధి ప్రస్థానంలో కూడా పాలుపంచుకోవడం మాకు సంతోషకరమైన విషయం" అని సాజు నాయర్ తెలిపారు.

## ఆధునిక వైద్యంతో కలిసి ఆరోగ్యాన్ని ఇచ్చే యోగా



హైదరాబాద్ - యోగా కేవలం ఒక సాంప్రదాయిక ఉత్సవం మాత్రమే కాదు, ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యాన్ని తిరిగి పొందడానికి ఇది ఒక శాస్త్రీయ మార్గంగా మారింది. వైద్య దృక్కోణం నుండి, యోగా అనేక వ్యాధుల నివారణ మరియు నిర్వహణలో చాలా ప్రభావవంతంగా ఉందని నిరూపించబడింది.

ఈ సందర్భంలో, డాక్టర్ వి దీప్తి మన్యం, ఎప్పిఎం (యశోద) సలహాదారు డయాబెటాలజిస్ట్, మాట్లాడుతూ " యోగా శరీరాన్ని సరళంగా మార్చే సాధనం మాత్రమే కాదు, ఇది మన మనస్సు మరియు ఆత్మను కూడా సమతుల్యం చేస్తుంది. నేటి వేగవంతమైన జీవితంలో, మన దినచర్యలో యోగాను చేర్చడం ఈ సమయంలో అవసరం. దీనిని నిరూపించబడింది.

నగరంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది, దీనిలో రోగులు మరియు సాధారణ పౌరులకు యోగా శిక్షణ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమం ద్వారా, పాల్గొనే వారందరికీ శరీర లోనిగాధిత వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి మరియు యోగా ద్వారా దానిని బలోపేతం చేయడానికి అవకాశం లభించింది. ఈ శిక్షణ సెషన్ను సర్టిఫైడ్ యోగా బోధకుడు నిర్వహించారు, ఇది పాల్గొనేవారికి యోగా యొక్క పద్ధతులు మరియు ప్రయోజనాలను శాస్త్రీయ దృక్కోణం నుండి నేర్చుకునే అవకాశాన్ని ఇచ్చింది. ఇటువంటి కార్యక్రమాలు ప్రజలను అవగాహన కల్పించడమే కాకుండా, మెరుగైన జీవనశైలిని అవలంబించడానికి వారిని ప్రేరేపిస్తాయి." అన్నారు.

## బూమరూ పాప్-అప్ సాకెట్ ను ఆవిష్కరించిన గోల్డ్ మెడల్



దేశంలోని ప్రముఖ ఫాస్ట్ మూవింగ్ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీలలో ఒకటైన గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్, బూమరూ పాప్-అప్ సాకెట్ను ప్రారంభించింది - నేటి గృహాలు మరియు వర్క్‌స్పేస్లకు ఇది ఒక సొగసైన మరియు సౌకర్యవంతమైన పరిష్కారం. "సౌందర్యం తో ఆవిష్కరణను కలపడానికి రూపొందించబడిన "బడిన ఈ పాప్-అప్ సాకెట్ డెస్క్ను లేదా ప్లాట్ఫారం కింద దాగి ఉంటుంది, ఉపయోగంలో లేనప్పుడు వైర్లు మరియు సాకెట్లను దాచడం ద్వారా శుభ్రంగా మరియు వ్యవస్థీకృత స్థలాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది.

బూమరూ సున్నితమైన స్పర్శతో అప్రయత్నంగా పైకి లేస్తుంది, బహుముఖ శ్రేణి సాకెట్లు మరియు లక్షణాలకు తక్షణ ప్రాప్యతను అందిస్తుంది. వంటశాలలు, ఆఫీస్ డెస్క్లు, కాన్ఫరెన్స్ గదులు, హోమ్ ఆఫీసులు, హోటళ్ళు, రిటైల్ కౌంటర్లు మరియు ఫోరూమ్లకు అనువైనది, ఇది విస్తృత శ్రేణి ఆధునిక వినియోగ అవసరాలను తీరుస్తుంది. ఇది %టూబి% పోర్టు, అంతర్జాతీయ సాకెట్లు, ఆడియో ప్యానెల్ మరియు మరెన్నింటితో అమర్చబడి ఉంటుంది - అన్నీ ఒకే కాంపాక్ట్, యూజర్ ఫ్రెండ్లీ డిజైన్లో ప్యాక్ చేయబడ్డాయి. ముఖ్యంగా, దీని వైర్లెస్ ఛార్జింగ్ ఫీచర్ సాకెట్ ముడుచుకున్న స్థితిలో ఉన్నప్పుడు కూడా పనిచేస్తుంది, ఇది ఎల్లప్పుడూ సజావుగా ఛార్జింగ్ను నిర్ధారిస్తుంది.

బూమరూ పాప్-అప్ సాకెట్ గురించి మాట్లాడుతూ, గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ డైరెక్టర్ కిషన్ జైన్ మాట్లాడుతూ, "గోల్డ్‌మెడల్‌లో, మేము రోజువారీ జీవితాన్ని తెలివిగా, సరళంగా మరియు సురక్షితంగా చేయడానికి నిరంతరం నిరంతరం నడుస్తున్నాం. బూమరూ పాప్-అప్ సాకెట్ ఆ నిబద్ధతకు ప్రతిబింబం - ఇది కేవలం యుటిలిటీ ఉత్పత్తి కంటే ఎక్కువ ఇది ఆధునిక జీవితాన్ని ఉన్నతీకరించడానికి సౌలభ్యం, సాంకేతికత మరియు సౌందర్యాన్ని మిళితం చేసే ఆవిష్కరణ. అది ఇల్లు, కార్యాలయం లేదా వాణిజ్య స్థలం అయినా, బూమరూ ప్రజలు శక్తి మరియు సాంకేతికతతో కనెక్ట్ అయ్యే విధానాన్ని మారుస్తుంది" అన్నారు.

## యూటీఐ ఎంఎసీ పేరుతో నకిలీ యాప్, గ్రూపులపై హెచ్చరిక



యూటీఐ మ్యూచువల్ ఫండ్ (యూటీఐ ఎంఎఫ్) పేరుతో నకిలీ మొబైల్ యాప్‌లు, వాట్సాప్ గ్రూపులు, వెబ్సైట్లు, సోషల్ మీడియా ఖాతాలు ప్రజలను మోసగించేందుకు బ్యాంక్ ట్రాన్స్‌ఫర్లను కోరుతున్న ఘటనలు వెలుగుచూశాయి. ఈ నకిలీ యాప్‌లు మరియు అక్రమ గ్రూపులు యూటీఐ ఎంఎసీతో సంబంధం లేని లావాదేవీల కోసం డబ్బులు తీసుకుంటున్నాయి.

ఫేక్ యాప్‌ల లింకులు: ఆండ్రాయిడ్: https://play.google.com/store/apps/details?idR-com.aynet.sohbetirc,ఐఓఎస్: https://apps.apple.com/in/app/uti-amc/id6746978259

యూటీఐ ఎంఎసీ ఈ మోసపూరిత కార్యకలాపాలను తీవ్రంగా ఖండించింది. సంస్థ లేదా దాని ఉద్యోగులు ఇలాంటి నకిలీ గ్రూపులపై ప్రజలు ఆధారపడడం వల్ల కలిగే నష్టాలకు బాధ్యులు కారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఈ నకిలీ యాప్‌లు మరియు చానళ్లను ఉపయోగించవద్దని స్పష్టంగా సూచిస్తున్నారు.

కుటుంబ రక్షణకు యూటీఐ ఎంఎసీ కట్టుబడి ఉంది. ఎవరైనా యూటీఐ పేరును వాడుతున్న అనుమానాస్పద కార్యకలాపాలను ఎదుర్కొంటే వెంటనే సైబర్ క్రైమ్ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయవచ్చు లేదా యూటీఐ కస్టమర్ కేర్ ( UTIcustomercare@uti.co.in, 18002661230, వాట్సాప్: ఒ91-7208081230) ను సంప్రదించవచ్చు.

యూటీఐ ఎంఎసీ గురించి

యూటీఐ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ (యూటీఐ ఎఎంసి) 2003లో సెబీ ఆమోదంతో ఏర్పడింది. ఇది యూటీఐ మ్యూచువల్ ఫండ్‌కు ఇన్వెస్ట్మెంట్ మేనేజర్‌గా పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా విస్తృత డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌తో పాటు, పలు ఆర్థిక సేవల్లో ప్రావీణ్యాన్ని కలిగిన సంస్థగా ఇది నిలిచింది.

## యువత ఆరోగ్య బీమాపై ఆసక్తితో ముందంజ



హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో నిర్వహించిన తాజా సర్వే ప్రకారం, మిలినియల్స్ మరియు నేటితరం యువతలో 61% మంది ఆరోగ్య బీమాలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ సర్వే 17 చిన్న పట్టణాల్లో 2,200 మందితో నిర్వహించగా, 44% అవగాహన లేకపోవడం వలన వ్యక్తిగత బీమా తీసుకోవడాన్ని వాయిదా వేస్తున్నారు. 43% మిలినియల్స్ మాత్రం సంప్రదాయ కార్పొరేట్ ఆరోగ్య బీమాపైనే ఆధారపడుతున్నారు. ఆసక్తికరంగా, 55% ఆరోగ్య బీమా విషయంలో కుటుంబ సభ్యుల సలహాలపై ఆధారపడుతుండగా, ఏజెంట్లపై నమ్మకంతో 60% మంది ఆఫ్‌లైన్ విధానాన్ని ప్రాధాన్యం ఇస్తున్నారు.

వైద్య ద్రవ్యోల్బణం పెరుగుతుండటంతో 37% మంది వినియోగదారులు ఆరోగ్య బీమాను తక్షణ అవసరాల నుంచి రక్షణగా చూస్తున్నారు. 36% మంది అదనపు వెల్నెస్ ప్రయోజనాల కోసం పాలసీలు తీసుకుంటున్నారు. ముంబయి, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా వంటి నగరాల్లో ఆసుపత్రి ముందు ఖర్చుల కవర్ చేయాలనే డిమాండ్ అధికంగా ఉంది. హైదరాబాద్‌కు చెందిన 30% మంది వినియోగదారులు సరళమైన ప్రీమియం చెల్లింపును కోరుతుండగా, ముంబయి వినియోగదారులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఆధునిక డిజిటల్ యుగంలో నివసిస్తున్నప్పటికీ, %+వ్య% లో 67% మంది వారికి వ్యక్తిగత సహాయం అవసరమని భావిస్తూ ఆఫ్‌లైన్ పాలసీ కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. ఏజెంట్లపై నమ్మకంతో 60% మంది ఆఫ్‌లైన్ చానెల్స్ ద్వారా బీమా తీసుకుంటున్నారు. బీమా ఎంపికలో అనుభవాల నెట్‌వర్క్, పాలసీ నిబంధనలు ముఖ్యంగా పరిగణించబడుతున్నాయి. %+వ్య% లో 57% మంది నేరుగా బీమా సంస్థల మీద ఆధారపడుతుండగా, మిలినియల్స్‌లో 61% మంది పాలసీలను అగ్రిగేటర్ వెబ్‌సైట్లలో పోల్చి నిర్ణయం తీసుకుంటున్నారు. ఈ సమీక్ష ద్వారా బయటపడిన మరో ముఖ్య అంశం ఏమిటంటే, నేటి తరం యువత మరియు మిలినియల్స్ ఆరోగ్య బీమాను వారి జీవనశైలిలో ఒక అభిభాజ్య భాగంగా చేర్చుకోవాలనుకుంటున్నారు. వీరు వేగవంతమైన క్లెయిమ్ ప్రక్రియ, పారదర్శకత, డిజిటల్ సౌలభ్యం, మరియు వ్యక్తిగత అవసరాలకు తగిన సేవలను కోరుతున్నారు. హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో సీఎస్ఈఓ, అనుజ్ త్యాగి తెలిపిన ప్రకారం, ఈ కొత్త తరం వినియోగదారులు బీమా పరిశ్రమను పూర్తిగా రీడిజైన్ చేయించగల శక్తిని కలిగి ఉన్నారు. అందుకే బీమా సంస్థలు వారి సేవలను మరింత వినియోగదారుకేంద్రీకృతంగా, డిజిటల్‌గా మరియు వ్యక్తిగతీకరించిన విధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.


# తెలంగాణకు తుప్పు నిరోధక ఉక్కు పరిష్కారం

ఎఎం/ఎన్ఎస్ ఇండియా తన ప్రీమియం కలర్-కోటెడ్ స్టీల్ బ్రాండ్ అయిన ఆప్టిగల్‌లో భాగంగా రెండు ప్రొడక్ట్స్ - ఆప్టిగల్ ప్రైమ్ (15 ఏళ్ల వారంటీ), ఆప్టిగల్ పినాకిల్ (25 ఏళ్ల వారంటీ) ను తెలంగాణ మౌలిక సదుపాయాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని విడుదల చేసింది. ఐటీ, ఫార్మా, పారిశ్రామిక ప్రాంతాల వృద్ధితో పెరుగుతున్న తుప్పు వాతావరణాలకు దీర్ఘకాలిక రక్షణనిచ్చేలా రూపొందించబడిన ఈ ఉత్పత్తులు, ఆర్సెలర్ మిట్టల్ యొక్క పేటెంట్ టెక్నాలజీతో అభివృద్ధి చేయబడి, అత్యాధునిక పూతలతో మూడు రెట్లు ఎక్కువ రక్షణను అందిస్తాయి.పుణెలో తయారు చేసిన ఈ ఉత్పత్తులు 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి అనుగుణంగా, తక్కువ వీఓసీఉద్గారాలు, పునర్వినియోగశీలత వంటి పర్యావరణ హిత లక్షణాలను కలిగి ఉన్నాయి. హై గ్లోస్, కూల్ రూఫ్, యాంటీ-డస్ట్, యాంటీ-గ్రాఫిటీ వేరియంట్‌లతో విభిన్న వాతావరణాలకు అనుకూలంగా ఉండే ఈ ఉత్పత్తులు, తెలంగాణ నిర్మాణ రంగానికి గణనీయమైన బలోపేతాన్ని అందించనున్నాయి.అత్యుత్తమ నాణ్యత, మన్నికను కలిగిన ఆప్టిగల్ ఉత్పత్తులు ఇప్పటికే యూరోప్‌లో విజయవంతమయ్యాయి. ఇప్పుడు భారత మార్కెట్లో అందుబాటులోకి రావడం నిర్మాణ రంగానికి పెద్ద ఊతం. తెలంగాణలో ఫార్మా, మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లకు అనువుగా, అధిక తుప్పు ప్రభావం ఉన్న ప్రాంతాల్లోనూ దీని వినియోగం విశేషంగా పెరిగే అవకాశం ఉంది. ప్రత్యేకంగా పూతలైనవుప్ ఎంపీ, ఎస్సీఓ, పివిడిఎఫ్, పియు/పిఎ లతో ఉన్న ఈ స్టీల్ షీట్లు తేమ, యువి కిరణాలు, తీవ్రమైన ఉష్ణోగ్రతల నుంచి రక్షణ కలిగించగలవు.అంతేకాక, కింగ్‌స్పాన్-జిందాల్ వంటి భాగస్వామ్యాల ద్వారా ప్రపంచస్థాయి బిల్డింగ్ ఎన్వలప్ సొల్యూషన్స్ భారత్‌కు చేరువవుతున్నాయి. నిర్మాణ రంగంలో నూతన ప్రమాణాలను స్థాపించేలా ఆప్టిగల్ శ్రేణి ప్రదర్శన చూపుతోంది. నాణ్యతపై దృష్టి కలిగిన దక్షిణ భారతదేశం వంటి మార్కెట్లలో ఈ ఉత్పత్తులు వేగంగా ప్రచారం పొందుతున్నాయి. సుస్థిరత, వినూత్నత, భద్రతతో కూడిన ఈ ఉక్కు పరిష్కారాలు భవిష్యత్ మౌలిక సదుపాయాల నిర్మాణానికి కీలక బలంగా నిలవనున్నాయి.



## జాతిపిత గాంధీ మనవడికి ఘోర అవమానం

**తుషార్ గాంధీని అవమానించి మీటింగ్ నుంచి వెనక్కి పంపిన తుర్కోలియా జెడియు నేత**

మోతీహారి : జాతిపిత మహాత్మా గాంధీ జన్మస్థలమైన మోతీహారిలో బాపు ముని మనవడు తుషార్ గాంధీకి ఘోర అవమానం జరిగింది. మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీని అవమానించి మీటింగ్ నుంచి వెనక్కి పంపారు తుర్కోలియా %జీణఖ% నేత ముఖియా వినయ్ కుమార్ సాహ్. అయితే ఈ సమయంలో చాలా మంది స్థానిక ప్రజలు తుషార్ గాంధీని అవమానించిన వారికి నచ్చజెప్పాలని చూశారు. అయినా కూడా వారు వినలేదు. ముఖియ తుషార్ గాంధీని అవమానించి, సమావేశ స్థలం అయిన పంచాయితీ భవన్ నుండి బయటకు వెళ్లగొట్టాడు. ఈ సమయంలో ఉత్తర తుర్కోలియాకు చెందిన ముఖియా వినయ్ కుమార్ సాహ్, మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. వాస్తవానికి తుషార్ గాంధీ జూలై 12న భితిర్వా ఆశ్రమం నుంచి తన పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్ర సమయంలో తుషార్ గాంధీ తుర్కోలియా చేరుకున్నాడు. అక్కడ అతను చారిత్రాత్మక వేప చెట్టును చూశాడు. ఆ వేప చెట్టును చూసిన తర్వాత, వినయ్ కుమార్ సాహ్ పిలుపు మేరకు, తుషార్ గాంధీ సామాన్య ప్రజల మధ్య తన పంచాయతీ భవన్‌కు చేరుకున్నాడు. మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ సామాన్య ప్రజల మధ్యకు చేరుకుని తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాడు. తుషార్ గాంధీతో కలిసి నడుస్తున్న ఓ వ్యక్తి బిహార్‌లో నితీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడాడు. దీంతో వినయ్ కుమార్ సాహ్ కోపంతో తుషార్ గాంధీని అవమానించడం ప్రారంభించాడు.



# రాజ్యసభకు నలుగురు

**■ నామినేట్ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ■ వివిధ రంగాలలో అనుభవజ్ఞులకు చోటు**

**■ ఎక్స్ వేదికగా అందరికీ అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ**

న్యూఢిల్లీః రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యసభ కు నలుగురిని నామినేట్ చేశారు. ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ నికం, మాజీ దైత్యవేత్త హర్ష్ వర్ధన్ శ్రింగ్లా, చరిత్రకారిణి డాక్టర్ మీనాక్షి జైన్, కేరళకు చెందిన ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త సదానందన్ మాస్టర్‌లను రాజ్యసభకు నామినేట్ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.



ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేసిన ప్రముఖ వ్యక్తులకు ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు.
సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో వరుస పోస్ట్‌లలో, ప్రతి నామినీ చేసిన కృషిని ప్రధానమంత్రి హైలైట్ చేశారు.
న్యాయవాద వృత్తి పట్ల ఆయన చూపిన ఆదర్శప్రాయమైన అంకితభావం మరియు రాజ్యాంగ విలువల పట్ల అచంచలమైన నిబద్ధతకు శ్రీ ఉజ్వల్ నికమ్‌ను ప్రధానమంత్రి ప్రశంసించారు. ముఖ్యమైన న్యాయ కేసుల్లో కీలక పాత్ర పోషించిన శ్రీ నికమ్ విజయవంతమైన న్యాయవాది అని, సామాన్య పౌరుల గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతరం కృషి చేశారని ఆయన అన్నారు. రాజ్యసభకు ఆయన నామినేషన్‌ను శ్రీ మోదీ స్వాగతించారు మరియు ఆయన పార్లమెంటరీ పాత్రలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.
అలాగే " ఉజ్వల్ నికం న్యాయ రంగం పట్ల, మన రాజ్యాంగం పట్ల చూపిన అంకితభావం ఆదర్శప్రాయమైనది. ఆయన విజయవంతమైన న్యాయవాది మాత్రమే కాదు, ముఖ్యమైన కేసుల్లో న్యాయం కోరడంలో కూడా ముందంజలో ఉన్నారు. తన న్యాయవాద వృత్తి జీవితంలో, రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడానికి మరియు సాధారణ పౌరులు ఎల్లప్పుడూ గౌరవంగా చూడబడేలా చూసుకోవడానికి ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు. భారత రాష్ట్రపతి ఆయనను రాజ్యసభకు నామినేట్ చేయడం ఆనందంగా ఉంది. ఆయన పార్లమెంటరీ ఇన్నింగ్స్‌కు నా శుభాకాంక్షలు." అని ప్రధాని వ్యాఖ్యానించారు.
ఇక సి. సదానందన్ మాస్టర్ గురించి ప్రధాని తన అభిప్రాయం వెల్లడిస్తూ ఆయన జీవితాన్ని ధైర్యం మరియు అన్యాయానికి ప్రతిఘటనకు చిహ్నంగా అభివర్ణించారు. హింస మరియు బెదిరింపులను ఎదుర్కొన్నప్పటికీ, సదానందన్ మాస్టర్ దేశాభివృద్ధికి కట్టుబడి ఉన్నారని అన్నారు. ఉపాధ్యాయుడిగా మరియు సామాజిక కార్యకర్తగా ఆయన చేసిన కృషిని ప్రధానమంత్రి ప్రశంసించారు మరియు యువత సాధికారత పట్ల ఆయన మక్కువను గుర్తించారు. రాష్ట్రపతి జీ రాజ్యసభకు నామినేట్ చేసినందుకు ఆయనను అభినందించారు మరియు ఆయన కొత్త బాధ్యతల్లో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.
మరో రాజ్యసభ కు ఎంపికైన "శ్రీ సి. సదానందన్ ని ఉద్దేశించి మాస్టర్ జీవితం అన్యాయానికి తలొగ్గడానికి నిరాకరించే ధైర్యం మరియు ధైర్యానికి ప్రతిరూపం. హింస మరియు బెదిరింపులు జాతీయ అభివృద్ధి పట్ల ఆయన స్ఫూర్తిని అడ్డుకోలేకపోయాయి. ఉపాధ్యాయుడిగా మరియు సామాజిక కార్యకర్తగా ఆయన చేసిన ప్రయత్నాలు కూడా ప్రశంసనీయం. యువత సాధికారత పట్ల ఆయనకు అత్యంత మక్కువ ఉంది. రాష్ట్రపతి జీ రాజ్యసభకు నామినేట్ చేసినందుకు ఆయనకు అభినందనలు. ఎంపీగా ఆయన పాత్రకు శుభాకాంక్షలు తెలిపారు
శ్రీ హర్ష్ వర్ధన్ ష్రింగ్లా నామినేట్ అయిన సందర్భంగా, ఆయన దౌత్యవేత్త, మేధావి మరియు వ్యూహాత్మక ఆలోచనాపరుడిగా తనను తాను ప్రత్యేకతను చాటుకున్నారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. భారత విదేశాంగ విధానానికి మరియు భారతదేశ %+%20 అధ్యక్ష పదవిలో శ్రీ ష్రింగ్లా చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ఆయన రాజ్యసభకు నామినేట్ కావడం చూసి తాను సంతోషంగా ఉన్నానని, ఆయన అంతర్దృష్టులు పార్లమెంటరీ చర్చలను సుసంపన్నం చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. "శ్రీ హర్ష్ వర్ధన్ శ్రింగ్లా జీ దౌత్యవేత్తగా, మేధావిగా మరియు వ్యూహాత్మక ఆలోచనాపరుడిగా రాణించారు. గత కొన్ని సంవత్సరాలుగా, ఆయన భారతదేశ విదేశాంగ విధానానికి కీలక సహకారాలు అందించారు మరియు మన జి20 అధ్యక్ష పదవికి కూడా దోహదపడ్డారు. భారత రాష్ట్రపతి ఆయనను రాజ్యసభకు నామినేట్ చేయడం ఆనందంగా ఉంది. ఆయన ప్రత్యేక దృక్పథాలు పార్లమెంటరీ కార్యకలాపాలను బాగా మెరుగుపరుస్తాయి. అన్నారు.
డాక్టర్ మీనాక్షి జైన్ నామినేషన్ పై వ్యాఖ్యానిస్తూ, ఇది చాలా సంతోషకరమైన విషయం అని ప్రధానమంత్రి అన్నారు. పండితురాలు, పరిశోధకురాలు మరియు చరిత్రకారిణిగా ఆమె విశిష్ట కృషిని ఆయన గుర్తించారు మరియు విద్య, సాహిత్యం, చరిత్ర మరియు రాజకీయ శాస్త్రానికి ఆమె చేసిన కృషిని ఆయన గుర్తించారు. రాజ్యసభలో ఆమె పదవీకాలం కోసం ఆయన శుభాకాంక్షలు తెలిపారు. "డాక్టర్ మీనాక్షి జైన్ గారు రాష్ట్రపతి జీ ద్వారా రాజ్యసభకు నామినేట్ కావడం చాలా ఆనందంగా ఉంది. ఆమె ఒక పండితురాలు, పరిశోధకురాలు మరియు చరిత్రకారిణిగా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. విద్య, సాహిత్యం, చరిత్ర మరియు రాజకీయ శాస్త్ర రంగాలలో ఆమె చేసిన కృషి విద్యా విషయక చర్చను గణనీయంగా సుసంపన్నం చేసింది. ఆమె పార్లమెంటరీ పదవీకాలానికి శుభాకాంక్షలు అని తన ఎక్స్ వేదికలో తెలిపారు.

# హెచ్ ఐవివ్యాక్సిన్ పరిశోధనకు అమెరికా నిధుల కోత..

**మిలియన్ల మంది ప్రాణాలకు ముప్పు?**



వాషింగ్టన్ః దక్షిణాఫ్రికాలో హెచ్ఐవి వ్యాక్సిన్ పరిశోధనకు అమెరికా నిధులు నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. విదేశాలకు సాయం తగ్గించుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో ఈ పరిశోధనలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హెచ్ ఐవి ప్రాజెక్టు కోసం అమెరికా కేటాయించిన 46 మిలియన్ డాలర్ల నిధులు ఆగిపోయాయి. క్లినికల్ ట్రయల్స్ ప్రారంభించడానికి కేవలం వారం రోజులు మాత్రమే ఉన్న సమయంలో ట్రంప్ నిర్ణయంతో హెచ్ ఐవి ప్రాజెక్టులు నిలిచిపోయాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తోంది. ఇది కేవలం పరిశోధనలను నిలిపివేయడం మాత్రమే కాకుండా, హెచ్ ఐవి వ్యాప్తి నియంత్రణలో దశాబ్దాల పురోగతిని తిప్పికొట్టి, మిలియన్ల మంది ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని ఐక్యరాజ్యసమితి సహా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.
దక్షిణాఫ్రికాలో ప్రపంచంలోనే అత్యధికంగా హెచ్ ఐవిబాధితులు ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హెచ్ఐవి బాధితులకు కోసం ఈ దేశంలో పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ పరిశోధనలకు ఆ దేశంలోని జన్యు వైవిధ్యం ,పరిశోధనా నైపుణ్యం వ్యాక్సిన్ అభివృద్ధికి చాలా కీలకం. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలనలో విదేశీ సహాయాన్ని తగ్గించుకోవాలనే నిర్ణయం ఈ పరిశోధనలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.

**బ్రిలియంట్ ప్రాజెక్టు నిలిపివేత..**

ప్రపంచ వ్యాప్తంగా హెచ్ ఐవి ని అరికట్టేందుకు ప్రారంభించిన హెచ్ ఐవీ ప్రాజెక్టు బ్రిలియంట్ . ట్రంప్ నిర్ణయంతో ఈ ప్రాజెక్టు క్లినికల్ ట్రయల్స్ ప్రారంభించడానికి కేవలం వారం రోజులు మాత్రమే ఆగిపోయింది. ఈ ప్రాజెక్టు కోసం అమెరికా నుంచి కేటాయించిన 46 మిలియన్ డాలర్ల నిధులు ఆగిపోయాయి.
ప్రపంచంలోనే అత్యధిక హెచ్ఐవి కేసులతో పోరాడుతున్న బాధితులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు ఈ నిర్ణయంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. వారి కృషి ప్రపంచానికి ప్రయోజనం చేకూరు-స్తుందని భావించిన సమయంలో ట్రంప్ నిర్ణయం వారి నిరాశకు గురిచేసింది.
అమెరికా నిధుల కోతల కారణంగా సుమారు 100 మంది హెచ్ఐవి పరిశోధకులు ,8వేల మందికి పైగా ఆరోగ్య కార్యకర్తలు ఉద్యోగాలు కోల్పోయినట్లు దక్షిణాఫ్రికా ఆరోగ్య శాఖ తెలిపింది. ఇది హెచ్ఐవి రోగులకు సేవలు, డేటా సేకరణ, కౌన్సిలింగ్ అందించే సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది.
దక్షిణాఫ్రికాలో క్షయ కేసులు కూడా అధికంగానే ఉన్నాయి. ఈ నిధుల కోతలు హెచ్ ఐవి పరిశోధనతో పాటు క్షయ పరిశోధనపైనా ప్రభావం చూపనుంది.

**నిధుల కోత ప్రపంచంపై ప్రభావం..**

అమెరికా నిధుల కోతల వల్ల కలిగే పరిణామాలు కేవలం దక్షిణాఫ్రికాకే పరిమితం కావు. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం.. అమెరికా హెచ్ఐవి కార్యక్రమాలకు అందించే నిధులు భర్తీ చేయబడకపోతే 2029 నాటికి ప్రపంచవ్యాప్తంగా అదనంగా 6 మిలియన్ల కొత్త హెచ్ఐవి ఇన్ఫెక్షన్లు ,4 మిలియన్ల ఎయిడ్స్ సంబంధిత మరణాలు సంభవించవించే అవకాశం ఉంది.
హెచ్ఐవి వ్యాక్సిన్ పరిశోధన అనేది ప్రపంచవ్యాప్తంగా వ్యాధిని నియంత్రించడానికి చాలా కీలకమైంది. దీనికి ఆటంకం కలిగించడం వల్ల ప్రపంచ ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుంది. కరోనా మహమ్మారి సమయంలో వ్యాక్సిన్ అభివృద్ధికి ప్రపంచ దేశాలు ఎలా సహకరించాయో, హెచ్ఐవి వంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా అదే స్థాయి-ంలో నిబద్ధత అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
అమెరికా నిధుల కోతలతో హెచ్ఐవి పరిశోధనలకు ఇతర దాతలు,ఫార్మాస్యూటికల్ కంపెనీలు, అంతర్జాతీయ సహకారాన్ని కూడా తగ్గే అవకాశం ఉంది. హెచ్ఐవి నివారణ ,చికిత్సలో సాధించిన పురోగతికి నిరంతర పెట్టుబడి ,అంతర్జాతీయ సహకారం చాలా అవసరం.
ప్రపంచ ఆరోగ్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, బిల్ గేట్స్ వంటి వ్యక్తులు ఈ నిధుల కోతలను వెనక్కి తీసుకోవాలని లేదా ఇతర దేశాలు, సంస్థలు ఆ లోటును పూరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే హెచ్ ఐవి మహమ్మారిని నియంత్రించడంలో దశాబ్దాల కృషి వృధా అయ్యే ప్రమాదం ఉందంటున్నారు.

## ఇరాన్ అధ్యక్షుడి హత్యకు కుట్ర

**బయటపడ్డ సంచలన నివేదిక**



**గాజా :** గత నెలలో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. అనంతరం ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించడంతో దాడులు ఆగిపోయాయి. అయితే తాజాగా ఓ సంచలన నివేదిక బయటకొచ్చింది. యుద్ధంలో భాగంగా జూన్ 16న ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడిలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజిష్కియాన్ గాయపడ్డారని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) అనుబంధ ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదిక తెలిపింది. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఉన్నత స్థాయి సమావేశం జరుగుతున్న టెహ్రాన్ పశ్చిమ ప్రాంతంలోని ఒక భవనాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ క్షిపణి దాడి జరిగినట్టు పేర్కొంది. భవనంపై దాదాపు ఆరు మిస్సైల్స్ ప్రయోగించగా ఈ ఘటనలో పెజిష్కియాన్‌కు స్వల్ప గాయాలైనట్టు తెలుస్తోంది.

## అసీమ్ మునీర్‌కు అధ్యక్ష పదవి !..

**పాక్ ప్రధాని సంచలన ప్రకటన**






**పెషావర్ః** పాకిస్థాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీని గద్దె దింపి ఆ పదవిని చేపట్టాలని ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ప్రయత్నిస్తున్నారంటూ ప్రచారం జరుగుతోన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా దీనిపై ఆ దేశ ప్రధాని షెహబాద్ షరీఫ్ స్పందించారు. ఈ ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అవన్నీ కేవలం పుకార్లేనంటూ తేల్చిచెప్పారు. అలీ జర్దారీ ఐదేళ్ల పూర్తికాలం అధ్యక్షుడిగా ఉండాడని స్పష్టం చేశారు. అసిమ్ మునీర్ అధ్యక్ష పదవిపై ఎప్పుడూ కూడా ఆసక్తి చూపలేదని.. అసలు అలాంటి ప్లాన్ కూడా లేదని చెప్పారు. అసీమ్ మునీర్, జర్దారీకి సానుకూల సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పాక్ అభివృద్ధే వీళ్లిరి లక్ష్యమని పేర్కొన్నారు. మరోవైపు దీనిపై పాక్ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి మొహ్సిన్ నక్వీ ఎక్స్‌లో స్పందించారు. " జర్దారీ, అసిమ్ మునీర్, షరీఫ్‌లను టార్గెట్ చేసుకొని తప్పుడు ప్రచారం జరుగుతోంది. దీని వెనుక విదేశీ శక్తులు ఉన్నాయని మాకు తెలుసు. జర్దారీ స్థానంలో అసీమ్ మునీర్ వస్తారంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదు, అలాంటి ఆలోచన కూడా లేదని" తెలిపారు. ఆ తర్వాత ప్రధాని షెహబాజ్ కూడా దీనిపై క్లారిటీ ఇచ్చారు. ఇదిలాఉండగా అణు కార్యక్రమంపై కూడా షెహబాజ్ షరీఫ్ కీలక ప్రకటన చేశారు. అణు కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమేనని తెలిపారు. దేశ రక్షణ కోసమే వాటిని వాడుతామన్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో 55 మంది పాక్ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొన్నారు.

# ఇజ్రాయెల్ డ్రోన్ దాడి..

**ఆరుగురు చిన్నారుల దుర్మరణం**

గాజా : ఇజ్రాయెల్ ఇటీవల జరిపిన డ్రోన్ దాడిలో ఆరుగురు చిన్నారులు సహా పది మంది దుర్మరణం చెందారు. మంచి నీరు తెచ్చుకునేందుకు వెళ్లిన సమయంలో వారిపై దాడి జరిగినట్టు స్థానిక ఎమర్జెన్సీ సర్వీసుల అధికారులు ఆదివారం ఈ విషయాన్ని వెల్లడించారు. మృతదేహాలను అక్కడి నుసేరత్ అల్ అవ్దా ఆసుపత్రికి తరలించారు. ఈ దాడిలో గాయపడ్డ 16 మందికి అదే ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. అయితే, ఈ ఉదంతంపై ఇజ్రాయెల్ మిలిటరీ ఇంకా స్పందించాల్సి ఉంది. దాడి అనంతరం అక్కడ నెలకొన్న భీతావహ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బాధితులను స్థానికులు ప్రైవేటు వాహనాల్లో ఆసుపత్రులకు తరలించారు. ఇటీవల గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం చేసిన నేపథ్యంలో తాజా ఘటనపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఆదివారం జరిగిన మరో మూడు దాడుల్లో సుమారు 19 మంది పాలస్తీనియన్‌లు మరణించినట్టు గాజా సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ తెలిపింది. రఫాలోని ఫీల్డ్ ఆసుపత్రిలో శనివారం సుమారు 132 మంది వివిధ గాయాలతో చేరారని ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ కమిటీ తెలిపింది. వారిలో 32 మంది కన్నుమూసినట్టు వెల్లడించింది. ఆహార పంపిణీ కేంద్రాల వద్దకు వచ్చిన సమయంలో అధిక శాతం మందిపై దాడులు జరిగినట్టు వెల్లడించింది. మే 27న ఆహార పంపిణీ కేంద్రాలు తెరిచిన నాటి నుంచీ ఇప్పటివరకూ బుల్లెట్ గాయాల పాలైన 3400 మందికి రఫా ఫీల్డ్ ఆసుపత్రిలో చికిత్స చేసినట్టు తెలిపింది. మరో 250 మంది మరణించినట్టు వెల్లడించింది. గాజాలో దుస్థితికి ఈ మరణాలు అద్దం పడుతున్నాయని వెల్లడించింది. ఇక ఓ ఆహారం పంపిణీ కేంద్రం వద్ద జరిగిన దాడిలో 24 మంది కన్నుమూసినట్టు దక్షిణ గాజాకు చెందిన నస్సెర్ ఆసుపత్రి వెల్లడించింది. ప్రజలు ఆహారం సేకరిస్తున్న సమయంలో ఇజ్రాయెలీ దాళాలు కాల్పులు జరిపాయని పేర్కొంది. అయితే, ముందస్తు హెచ్చరికగా గాల్లోకి కాల్పులు జరిపినట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. అనుమానాస్పదంగా ఉన్న వారిని అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ ముందస్తుగా హెచ్చరికలు చేసినట్టు తెలిపింది. సహాయక కేంద్రాల వద్ద మరణించిన వారి సంఖ్య 789కు చేరిందని ఐక్యరాజ్య సమితి మానవహక్కుల కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. వీరిలో 615 మంది గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కేంద్రాల వద్దే మరణించినట్టు వెల్లడించింది. అమెరికా, ఇజ్రాయెల్ మద్దతుతో ఈ కేంద్రాలను నిర్వహిస్తున్నారు.



## "అణు బెదిరింపుల"పై వెనక్కి తగ్గిన పాకిస్తాన్..

**భారత్ అంటే పాకిస్తాన్‌కి తెలిసొచ్చిందట -"అణు బెదిరింపుల"పై వెనక్కి తగ్గిన దాయాది దేశం..**

**శాంతియుత ప్రయోజనాలకే అని ప్రకటించిన ఆ దేశ ప్రధాని..**



న్యూఢిల్లీ : భారతదేశాన్ని ఇన్నాళ్లు పాకిస్తాన్ "అణు బెదిరింపులకు" పాల్పడేది. అయితే, ఆపరేషన్ సిందూర్‌తో ఈ పరిస్థితిని భారత్ మార్చేసింది. ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ.. ఉగ్రవాద దాడుల్ని దేశంపై యుద్ధంగానే చూస్తామని, ఇకపై అణు బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టంగా పాకిస్తాన్‌కు తెలియజేశాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్, పాకిస్తాన్ అణ్వాయుధాలకు కేంద్రంగా ఉన్న పలు ఎయిర్ బేస్‌లపై దాడులు చేసింది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం భారత్ అంటే ఏమిటో పాకిస్తాన్‌కు తెలిసొచ్చినట్లు ఉంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. దేశ అణుకార్యక్రమాలు పూర్తిగా "శాంతియుత ప్రయోజనాలు, ఆత్మరక్షణ" కోసమని చెప్పారు.
దురాక్రమణ కోసం కాదని అన్నారు. ప్రతీసారి, భారత్‌లో ఉగ్రవాద దాడి జరిగిన తర్వాత, భారత్ తమపై దాడి చేయకముందు పాకిస్తాన్ నేతలు తమ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయని బ్లాక్‌మెయిల్‌కి పాల్పడేవారు. తాజాగా, షరీఫ్ ప్రకటన చూస్తే ఇక భవిష్యత్తులో భారత్‌ని అణుముప్పుతో భయపెట్టలేమనేది స్పష్టంగా సూచిస్తుంది. పాకిస్తాన్ విద్యార్థులతో మాట్లాడిని షరీఫ్, శనివారం ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో "సాంప్రదాయ, అణు శక్తి పూర్తి స్పెక్ట్రమ్" ఉపయోగించాలని ఒక సీనియర్ పాకిస్తాన్ దౌత్యవేత్త హెచ్చరించిన రెండు నెలల్లోపే పాక్ ప్రధాని నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌పై జరిగిన ఉగ్రవాద దాడికి భారతదేశం సైనిక ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ కారణంగా పెరిగిన ఉద్రిక్తతల తర్వాత పాకిస్తాన్ ప్రధాన మంత్రి అణు తీవ్రతను తగ్గించడానికి ప్రయత్నించడంలో భాగంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. ఇటీవల రష్యాలోని పాక్ రాయబారి ముహమ్మద్ ఖలీద్ జమాలీ మే నెలలో రష్యన్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. భారత్‌తో సైనిక దాడుల గురించి మాట్లాడుతూ.. పాకిస్తాన్ పూర్తి స్థాయిలో స్పందిస్తుందని హెచ్చరించారు. పాకిస్తాన్‌లో పలు ప్రాంతాలను భారత్ టార్గెట్ చేయాలని అనుకుంటోందని, పాకిస్తాన్ నీటి సరఫరాకు అంతరాయం కలిగిస్తే అణు ప్రతీకారం చర్యలు అవసరం అవుతాయని అన్నారు. సింధూ నది జలాల ఒప్పందాన్ని భారత్ నిలుపుదల చేయడంతో పాకిస్తాన్ నేతలు పలుమార్లు అణు బెదిరింపులకు దిగారు.

## మాజీ ఎమ్మెల్యే కోట శ్రీనివాస్ రావు మృతిపై ప్రధాని దిగ్భ్రాంతి




న్యూఢిల్లీః బీజేపీ మాజీ ఎమ్మెల్యే, విలక్షణ నటుడు కోట శ్రీనివాస్ రావు మృతిపై మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నటుడిగానే కాకుండా సామాజిక సేవలోనూ ఆయన తనదైన ముద్ర వేశారని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. కోట శ్రీనివాస రావు మరణం బాధాకరమని ప్రదాని విచారం వ్యక్తం చేశారు.
బీజేపీ మాజీ ఎమ్మెల్యే, విలక్షణ నటుడు కోట శ్రీనివాస్ రావు మృతిపై మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నటుడిగానే కాకుండా సామాజిక సేవలోనూ ఆయన తనదైన ముద్ర వేశారని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. కోట శ్రీనివాస రావు మరణం బాధాకరమని ప్రదాని విచారం వ్యక్తం చేశారు. ఆయన చిరస్థాయిగా గుర్తుండిపోతారు. ఆయన కుటుంబానికి, అభిమానులకు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. 1999లో విజయవాడ తూర్పు బీజేపీ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా నిలబడి కోట శ్రీనివాస్ రావు గెలిచారు. 2004 వరకూ ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఈయన హైదరాబాద్ నివాసంలో మృతి చెందారు.

# వచ్చే 5 ఏళ్లలో కోటి ఉద్యోగాలు..

**బీహార్ సీఎం నితీష్ సంచలన ప్రకటన**



పాట్నాః బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారం కోసం అధికార, విపక్ష పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. కొత్త కొత్త హామీలతో ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. తాజాగా సీఎం నితీశ్ కుమార్ ఎక్స్‌లో సంచలన ప్రకటన చేశారు. 2025-30 మధ్యకాలంలో కోటి ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో 50 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని.. ఇది దాదాపు పూర్తయిందని తెలిపారు. గత ఐదేళ్లలో 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని.. ప్రైవేటు రంగంలో మరో 39 లక్షల మందికి ఉపాధి కల్పించామని చెప్పారు. గతంతో పోలిస్తే ఈసారి రెట్టింపు ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేటు, ఇతర పారిశ్రామిక రంగాల్లో కూడా ఉద్యోగాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఉన్నతస్థాయి కమిటీని కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇదిలాఉండగా ఇటీవల నితీశ్ కుమార్ మరో సంచలన హామీ కూడా ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. బిహార్‌లో శాశ్వత నివాసితులుగా ఉన్న మహిళలకు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాల్లో అన్ని పోస్టులకు ఈ రిజర్వేషన్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఇదిలాఉండగా.. ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్‌లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉంది.




# 'భాయ్ బచ్చా ఆ గయా' పేరుతో డ్రగ్స్ ముఠాలపై నిఘా

### పోలీసుల ఈగల్ ఆపరేషన్ - 14 మంది అరెస్టు - డీఅడిక్షన్ సెంటర్లకు తరలింపు

హైదరాబాద్: మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్న ఎక్కడో ఓ చోట వీటి రవాణా అక్రమంగా జరుగుతూనే ఉంది. తాజాగా హైదరాబాద్లో ఓ సంచలన విషయం బయటపడింది. 'భాయ్ బచ్చా ఆగయా భాయ్' అనే వాట్సప్ కోడ్తో గంజాయిని విక్రయిస్తున్నట్లు గుర్తించారు. 14 మందిని అదుపులోకి తీసుకోని డీఅడిక్షన్ సెంటర్లకు తరలించారు. ఇక వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్రకు చెందిన గంజాయి సరఫరాదారు సందీప్ను ఇటీవల ఈగల్ టీమ్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి ఫోన్లో ఉన్న కాంటాక్ట్ లిస్ట్ను పరిశీలించారు. వీటి ఆధారంగా డెకాయి ఆపరేషన్ను నిర్వహించారు. 'భాయ్ బచ్చా ఆగయా భాయ్' అనే వాట్సప్ కోడ్తో గంజాయి వచ్చిందంటూ కస్టమర్లకు స్వయంగా పోలీసులే మెసేజ్లు చేశారు. దీంతో వారు షేర్ చేసిన లోకేషన్కు 14 మంది గంజాయి వినియోగదారులు వచ్చారు.

వీళ్లలో ఐటీ ఉద్యోగులు, ఆన్లైన్ ట్రేడర్లు,రిలేషన్షిప్ మేనేజర్లు, డెంటల్ టెక్నీషియన్లు, ఆఖరికి విద్యార్థులు కూడా ఉన్నారు. ఇక్కడ మరో విషయం ఏంటంటే ఓ వ్యక్తి తన భార్య, నాలుగేళ్ల కొడుకుతో కూడా అక్కడికి వచ్చాడు. దీంతో పోలీసులు ఆ 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. వాళ్లకి యూరిన్ టెస్టు నిర్వహించారు. అందులో పాజిటివ్ వచ్చింది. చివరికి ఆ 14 మందిని డీఅడిక్షన్ సెంటర్లకు తరలించారు.

# పాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదు

- అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు అంతకన్నా కాదు
- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్ కు సాక్ష్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

హైదరాబాద్: పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని.. అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు ఏమాత్రం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. నిజమైన నాయకుడు ఒక తరం లేదా ఒక ఎన్నిక గురించి మాత్రమే ఆలోచించరని చెప్పుకొచ్చారు. తరతరాలపాటు తెలంగాణ రాష్ట్రానికి ప్రయోజనాలు కలిగించే ప్రణాళికలే నిజమైన నాయకుడి పనితనమని తెలిపారు కేటీఆర్.

ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. అలాంటి నాయకుడు కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా రెండు అద్భుత ఫలితాలను తెలంగాణ ఈరోజు సాధించిందని ఉద్ఘాటించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్కు మరో జీవన సాక్ష్యమని నొక్కిచెప్పారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మోటార్లు ఆన్ చేయడంతో.. ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి, వ్యవసాయ భూమికి సాగునీరు అందుతోందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలోని మరో అద్భుతం యాదాద్రి థర్మల్ ప్లాంట్. దామరచర్ల అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్లోని యూనిట్ వన్లో 72 గంటల కోడ్ ని విజయవంతంగా పూర్తి చేసిందని చెప్పుకొచ్చారు. తమ నాయకుడు కేసీఆర్ పాలన, విజన్ మా అందరికీ గర్వకారణమని కేటీఆర్ పేర్కొన్నారు.

**కేసీఆర్ ముందుచూపుతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం**

కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలంగా చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్రావు తెలిపారు. ఎట్టకేలకు సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి నీళ్లు అందించడంతో రైతులు కేసీఆర్ కృషిని గుర్తు చేసుకుంటున్నారని చెప్పుకొచ్చారు. గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసే ఈ ప్రాజెక్టు విలువ ఏమిటో ఇప్పుడు అనుభవంలోకి వచ్చిందని అన్నారు. నదీ జలాల సద్వినియోగానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టు ఓ సజీవ సాక్ష్యమని ఉద్ఘాటించారు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్లే, కన్నెపల్లి పంప్


హౌస్ మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని రేవంత్ ప్రభుత్వం ఆదుకోవాలని హరీష్రావు కోరారు.

# కవితపై మల్లన్న వ్యాఖ్యలు సరికాదు

### ఖండించిన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్ : ఎమ్మెల్సీ కవిత )పై తీన్మార్ మల్లన్ ) వ్యాఖ్యలు గర్హనీయం అన్నారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మహిళలను గౌరవించుకోవడం మన సంప్రదాయమని, కవితపై మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే ఆయన కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడి చట్ట వ్యతిరేకమని మండిపడ్డారు. చట్ట పరిధిలో అందరూ పని చేసుకోవాలని సూచించారు. క్యూ న్యూస్ ఆఫీసుపై దాడి, గన్ మెన్ కాల్పులు జరిపిన అంశాలపై వచ్చిన ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ జరుగుతుందని స్పష్టం చేసారు. బిసి బిల్లు, రిజర్వేషన్లు అన్ని కాంగ్రెస్ కృషి ఫలితమేనని మహేష్ కుమార్ గౌడ్ మరోసారి పునరుద్ఘాటించారు. బిసి రిజర్వేషన్ల అంశంలో ఇతరులు లబ్ది పొందాలని చూడడం సమంజసం కాదని హితవు పలికారు.



# అట్టడుగు వర్గాలకూ కాంట్రాక్టులు ఇస్తాం

- అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో మంత్రి వివేక్ వెంకటస్వామి

ఆదిలాబాద్: తెలంగాణ ప్రజాపాలనలో అట్టడుగు వర్గాలను కాంట్రాక్టర్లను చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ధర్మారంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్.. ఆదిలాబాద్ మంత్రి గా అన్ని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఆదిలాబాద్ అభివృద్ధి కి పాటుపడుతామని.. సీఎంతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దళిత గిరిజనులకు మూడు కోట్ల వరకు కాంట్రాక్టులు ఇస్తామని హామీ ఇచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి వలన రిజర్వు బ్యాంకు ఏర్పడిందని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. నాయకులు ఎప్పుడూ పేదల వైపు ఉండాలని బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారని గుర్తు చేశారు. కుల వివక్ష పోవాలంటే అందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. బాబసాహెబ్ అంబేద్కర్ వల్ల తెలంగాణ రాష్ట్రము ఏర్పడిందని తెలిపారు.ధర్మారం స్కూల్ లో ఫర్నిచర్ పంపిణీ ప్రారంభించామని మంత్రి వివేక్ తెలిపారు. ఇప్పటి వరకు రెండు వేల పాఠశాలల కు ఫర్నిచర్ పంపిణీ చేశామని.. కానీ చేసింది చెప్పుకోవడం ఇష్టం ఉండదని ఈ సందర్భంగా అన్నారు. తాను ఎప్పటికీ సింపుల్ గానే ఉంటానని.. తమ తండ్రి మంత్రి గా ఉన్నా అప్పట్లో ఎక్కడా చెప్పుకోలేదని చెప్పారు.

తన తండ్రి కాకా గడ్డం వెంకటస్వామి మంత్రిగా ఉన్న సమయంలో.. పనుల కోసం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఏడు గంటలు నిరీక్షించినట్లు తెలిపారు. అప్పట్లో తమ తండ్రి కేంద్ర మంత్రని చెప్పుకోలేదని అన్నారు. సింపుల్ గా ఉండమని తమ తండ్రి చెప్పేవారనీ..ఇప్పటికీ ఆయన మాటలను, సూచనలను పాటిస్తూనే ఉంటానని ఈ సందర్భంగా మంత్రి వివేక్ చెప్పారు.

# రేవంత్‌కు బిసీల ధన్యవాదాలు



హైదరాబాద్: ముఖ్యమంత్రి గారు 42% బీసీలకు రిజర్వేషన్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే మురళి గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు హైదరాబాద్లోని కృష్ణానగర్లో జరిగిన ఈ కార్యక్రమంలో మురళి గౌడ్ మాట్లాడుతూఎన్నో ఏళ్లుగా బీసీలు ఎదురు చూస్తున్న బీసీ బిల్లుకు రేవంత్ సర్కారు ద్వారా మోక్షం లభించిందని, ఇందుకు సిఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇప్పుడు జీవో రెడీ అయిపోయింది ఆర్డినెన్స్ రెడీ అయిపోయింది కనుక స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీసీలకు పదవులలో మంచి అవకాశాలు రావటం ఖాయమన్నారు. తమ ఆకాంక్షలు నెరవేరినందుకు అంతా ఆనందంగా ఉన్నారని, త్వరలో నోటిఫికేషన్ కూడా వస్తుందని ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో 90% పైగా స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. మీ పరిపాలన ఇంకో పని సంవత్సరాలు 20 సంవత్సరాలు కచ్చితంగా కొనసాగాలని మీరు బీసీలకు ఆరాధ్య దైవం అని బీసీలంతా ముఖ్యమంత్రిని పొగుడుతున్నారని మన తెలుగు ప్రజలందరూ కూడా ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటు పలు బీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

### 42 శాతం బీసీ రిజర్వేషనల్ల ఆర్డినెన్స్ అమలుపై

# సీఎం రోడ్ మ్యాప్ ప్రకటించాలి

### బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా బీసీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశం హరిత హెూటల్ , గద్వాల పట్టణం నందు గద్వాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అక్కల రమాసాయిబాబా నేత్రు త్వంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ హాజరయ్యారు. బిసి రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోటి మంది బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా బీసీ నాయకులతో ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన బీసీ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేష్ స్థానిక బీసీ నాయకులు వెల్లడించిన పలు బీసీ నాయకత్వ నిర్మాణ సమస్యలపై చర్చించారు. తదనంతరం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేష్ మీడియా తో మాట్లాడుతూరాష్ట్ర క్యాబినెట్ అనుకూల నిర్ణయంతో రాష్ట్రంలో బీసీ రాజ్యాధికార ఉద్యమం ఊపందుకున్నదని తెలిపారు.

ఇల్లు అలకగానే పండుగ కాదనీ ఆర్డినెన్స్ ఇచ్చినంత మాత్రాన 42% రిజర్వేషన్లు అమలు అయినట్టు కాదనీ వెల్లడించారు..42 శాతం బీసీ రిజర్వేషనల్ల ఆర్డినెన్స్ అమలుపై ముఖ్యమంత్రి రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 42% రిజర్వేషన్లు అమలయ్యేవరకు విశ్రమించేది లేదనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని నమ్మేది లేదు స్పష్టపరచారు..42% రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలుపడితేనే రేవంత్ రెడ్డిని నమ్మేది లేదన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో నడిగడ్డ బీసీ బిడ్డలు తీవ్ర వివక్షకు లోనవుతున్నారనీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమే అని వెల్లడించారు..బీసీలు కోరుకుంటున్నది సమాన అవకాశాలతో కూడిన ఆత్మగౌరవమనీ ఈ ప్రయాణంలో ఎవ్వరి అవకాశాలకూ గండి కొట్టే ఉద్దేశం తమకు లేదని తేల్చిచెప్పారు. బీసీ రాజ్యాధికార సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి క్యాబినెట్ సమావేశంలో 42% రేజర్వేషన్ల అమలుకై ఆర్డినెన్స్ తీసుకువస్తామనటం శుభసూచకమనీ ఇది ఏ పార్టీ గొప్పతనం కాదనీ తమ సుదీర్ఘ పోరాట ఫలితమేనని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల నాగరాజు,దుమా వీరన్న,గంజి వెంకటేశ్వర్లు ,సీనియర్ బీసీ నాయకులు గంజి శ్రీనివాస్ , బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ కన్వీనర్ రాచర్ల రాములు, రాష్ట్ర యువజన నాయకులు మడత కిషోర్, పొడకంటి సాయి, సట్ల ప్రభాకర్, వంగ రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు పూర్తి

### నేడు నీటిని విడుదల చేయనున్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ ( యూటీ) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రేపటి (సోమవారం )నుంచి 1500క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉదయం 10గంటలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఆదివారం ఆయన కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను ఆకస్మికంగా జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తో కలిసి తనిఖీ చేశారు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు సెప్టెంబర్లో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ ( యూటీ) కొట్టుకపోయిందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో యూటీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన రూ 14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించడం జరిగిందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిస్తాం. దీనివలన ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో రోజు కు రెండు షిఫ్ట క్రమంలో పనిచేసి గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు.






# తీన్మార్ మల్లన్నపై అగ్రకుల దాడి

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడిని ఖండిస్తున్నాం
- బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం
- ఇది పూర్తిగా అప్రజాస్వామిక చర్య
- గుండా లను పెంచి పోషించడం తగదు
- ఎమ్మెల్సీ కవితకు హితవు
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు

తెలంగాణ రాష్ట్రం భారత ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని ఎవరికైనా మాట్లాడే స్వేచ్ఛ ఉందని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్ పేర్కొన్నారు. ఆదివారం నాడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై ఆయన కార్యాలయం పై భారత రాష్ట్ర సమితి నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనుచరులైన భారత జాగృతి సంస్థ కార్యకర్తలు ఆదివారం నాడు దాడి చేసి గాయపరిచారు, కార్యాలయంలోని ఫర్నిచర్ అద్దాలను ధ్వంసం చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు పరామర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జాగృతి కార్యకర్తల దాడిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుడి చేతికి గాయం అయింది అని ఒక ప్రకటన విడుదల చేశారు. తీన్మార్ మల్లన్న తన ఉపన్యాసంలో భాగంగా తెలంగాణ నానుడి వాడారే తప్ప అందులో ఏ విధమైన దురుద్దేశం లేదని ఆయన పేర్కొన్నారు. బీసీల నాయకత్వం పట్ల, బీసీల పోరాటాల పట్ల అక్కసుతో బీసీ నాయకత్వాన్ని జీర్ణించుకోలేకనే బీసీ నాయకులు పై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీ సమాజం ఆధిపత్య వర్గాల కుట్రలు, మోసాల పట్ల ఇప్పుడిప్పుడే బీసీలు చైతన్యవంతమవుతున్నారని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. అంతేకాకుండా బీసీ నేతలపై బీసీ ఉద్యమకారులపై దాడులు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ఉద్యమకారులకు జరిగిన సంఘటనకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ ఇంటలెక్టివ్స్ కమిటీ కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు జాగృతి సంస్థను నిషేధించాలని అసాంఘిక శక్తులు భారత జాగృతిలో ఉన్నాయని తక్షణమే ఆ సంస్థను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాంస్కృతిక సంస్థ పేరు మీద రౌడీయిజము ప్రోత్సహిస్తున్నారని ఆమె మండలి సభ్యత్వంపై వేటు వేయాలని అని డిమాండ్ చేశారు. మరో కోర్ కమిటీ సభ్యులు కె వి గౌడ్ క్యూ న్యూస్ పై జరిగిన దాడి బీసీల గొంతు నొక్కడమేనని అన్నారు. తీన్మార్ మల్లన్నకు వై ప్లస్ సెక్యూరిటీ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ అవ్వారు వేణు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో దాడులు చేయడం తగదని చెప్పారు. కోఆర్డినేటర్ బైరు శేఖర్ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ మహా న్యూస్ పై దాడి చేసి ప్రస్తుతం క్యూ న్యూస్ పై దాడి చేసిందని దానికి ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు కు నిదర్శనం. ఇది గర్హణీయమని ఆయన ఆక్షేపించారు.

# 'డ్రోన్ దీదీ' పథకం ఈసారైనా అమలయ్యేనా?

### ఇప్పటికే తెలంగాణకు 381 డ్రోన్లు కేటాయించిన కేంద్రం

### గతేడాది కేటాయించిన 75 డ్రోన్లకు నిధులు మంజూరు చేయాలని కోరిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్ : మహిళా సాధికారతే లక్ష్యంగా ఆధునిక వ్యవసాయంలో స్త్రీల భాగస్వామ్యం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం 'డ్రోన్ దీదీ' పథకాన్ని ప్రారంభించింది. అయినా రాష్ట్రంలో మాత్రం దీని అమలుకు ఎదురుచూపులు తప్పడం లేదు. గత సంవత్సరం ఆగస్టు 15న ఈ పథకాన్ని ప్రధాని మోదీ ప్రకటించారు. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాల్లోని 15 వేల మంది మహిళలకు వీటిని పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కేంద్రం ఒక్కో డ్రోన్పై 80 శాతం సబ్సిడీని (గరిష్ఠంగా రూ.8 లక్షల వరకు) అందిస్తుంది. మిగిలిన 20 శాతాన్ని వ్యవసాయ మౌలిక వసతుల నిధి నుంచి మూడు శాతం వడ్డీతో రుణంగా ఇస్తారు. 2024-25లో రాష్ట్రానికి కేంద్రం 75 డ్రోన్లు కేటాయించింది. అయితే తెలంగాణలో 102 గ్రామీణ నియోజక వర్గాలు ఉన్నాయి. దీంతో మరో 27 డ్రోన్లను రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా అందించాలని భావించింది. పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) మహిళా సంఘాల సభ్యుల నుంచి 110 మందిని ఎంపిక చేసింది. వారికి రాజేంద్రనగర్లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పైలట్ శిక్షణ ఇచ్చింది. రాష్ట్రానికి డ్రోన్లను కేటాయించినా నిధులను మాత్రం కేంద్రం విడుదల చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు లేఖలు రాసినా ఫలితం లేకపోయింది. నిధులివ్వాలని కేంద్రానికి లేఖ : తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర వ్యవసాయ, రైతుసంక్షేమ శాఖ ఓ లేఖ రాసింది. తెలంగాణకు 381 డ్రోన్లు కేటాయిస్తున్నట్లు దీనిలో తెలిపింది. నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసి, 20శాతం వాటా రుణం పొందేందుకు అంగీకారపత్రం తీసుకున్న అనంతరం తమకు తుది జాబితా సమర్పించాలని సూచించింది. ఈతరుణంలో కేంద్రం కొత్తగా కేటాయించిన 381 డ్రోన్లతో పాటు గత సంవత్సరానికి సంబంధించిన 75 డ్రోన్లకు కూడా నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్ణయించారు.మహిళా సంఘాలకు డ్రోన్లు : గ్రామంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు డ్రోన్లు అందించింది. వాళ్ల ద్వారా రైతులకు సాయపడే విధంగా కేంద్రం నమో డ్రోన్ దీదీ కార్యక్రమానికి గతేడాది శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా వేయి మందికి పైగా మహిళలకు డ్రోన్లను అందజేశారు. గత ఏడాది రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మాణిక్యమ్మగూడలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొరమాండల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో 110 మంది మహిళలకు డ్రోన్లు అందజేశారు. డ్రోన్లు అందుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.డ్రోన్ నిర్వహణలో నైపుణ్య శిక్షణ : గ్రామాల్లోని స్వయం సహాయక మహిళా సంఘాల్లో సాంకేతికం పరిజ్ఞానం ఉన్న వారిని ఎంపిక చేశారు. కొరమాండల్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి 200 మందిని ఎంపిక చేశారు. వీరందరికీ డ్రోన్ నిర్వహణలో నైపుణ్య శిక్షణ ఇప్పించారు. తర్వాత డీజీసీఏ నుంచి సర్టిఫికెట్ను అందించారు. ఆపై డ్రోన్లు ఇచ్చి గ్రామంలో రైతులకు సాహాయపడే విధంగా రూపకల్పన చేశారు. ఒక్క రోజులో దాదాపు 30 ఎకరాల పంటకు పిచికారి చేసే విధంగా మహిళలకు శిక్షణ అందించారు. నమో డ్రోన్ దీదీలో భాగంగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నారు.

# కవిత ఇంటి వద్ద భారీ బందోబస్తు

- క్యూన్యూస్ కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడి
- ప్రతిగా మల్లన్న వర్గం దాడి చేస్తుందనే ప్రచారం తో పోలీసుల అప్రమత్తం



హైదరాబాద్ : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితపై చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా క్యూన్యూస్ కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి చేశారు. ఈ సందర్భంగా ఆఫీసులో పర్నీచర్ను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా నవీన్ గన్మెన్ లు కాల్పులు జరపడంతో జాగృతి కార్యకర్తలు గాయపడ్డారు. అయితే ఈ సందర్భంగా చింతపండు నవీన్ (మల్లన్న) మాట్లాడుతూ ఇకపై బీసీల తడాఖా చూపిస్తామని ఎమ్మెల్సీ కవితకు, జాగృతి కార్యకర్తలకు వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కవిత ఇంటిపై మల్లన్నవర్గం దాడి చేస్తుందన్న ప్రచారంతో హైదరాబాద్లోని కవిత నివాసం, ఆఫీసు వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రెండు రోజుల క్రితం ఓ సమావేశంలో చింతపండు నవీన్ (మల్లన్న) మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో ఆగ్రహించిన జాగృతి కార్యకర్తలు తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేయగా, ఆయన గన్మెన్ గాలిలో ఐదు రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ దాడిని తనను చంపే కుట్రగా మల్లన్న ఆరోపిస్తూ... ఇకపై తఢాఖా చూపిస్తామని హెచ్చరించారు. దీన్ని పరిగణలోకి తీసుకున్న పోలీసులు ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందన్న అనుమానంతో ఆమె ఇంటికి వెళ్లే మార్గాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎలాంటి అవాంఛిత సంఘటనలను జరగకుండా ప్రత్యేక బృందాలను మోహరించారు. కాగా చింతపండు నవీన్ చేసిన వ్యాఖ్యలు, గన్మెన్ కాల్పులను ఖండిస్తూ కవిత శాసనమండలి అధ్యక్షులు, డీజీపీని కలిసి ఫిర్యాదు చేశారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య

- మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంచిర్యాల జిల్లాలో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు.. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ల అమలు చేస్తామని స్పష్టం చేసారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, ఇతర సౌకర్యాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోని అన్నిరాష్ట్రాల కంటే ముందు ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో గత ప్రభుత్వం కంటే తాము చాలా ముందు ఉన్నామని తెలియజేశారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నామని, ఇటీవలే మంచిర్యాల నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేశామని పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 3 లక్షలకు పైగా అడ్మిషన్లు నమోదు అయ్యాయి. వీరందరికీ నాణ్యమైన విద్య అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థులకు చదువుల గుడులుగా మారాయని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగంలో చేస్తున్న సంస్కరణలకు, సామాజిక సమానత్వానికి తీసుకుంటున్న చర్యలే ప్రతిపక్షాలకు సమాధానం చెబుతాయని శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు.

సూర్య కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
సోమవారం
14 జూలై 2025


















# వైవిధ్య నటనకు పెట్టని కోట

**తొలి చిత్రం నుంచి అనేక విభిన్న పాత్రల పోషణ**
**హాస్యంలోనూ తనకంటూ ప్రత్యేకత ధోరణి**
**నటుడు కోట శ్రీనివాసరావు మృతిపై ప్రముఖుల సంతాపం**



**తెలుగు తెరపై క్యారెక్టర్ ఆర్టిస్టుగా, కామెడీ విలన్ గా , కమెడియన్ గా , విలన్ గా, వందల సినిమాల్లో నటించారు కోట శ్రీనివాసరావు. ఈయనని అభిమానించే వారందరు ముద్దుగా కోట అని పిలుస్తారు. సినిమాల్లోకి రాకముందు స్టేట్ బ్యాంకులో పని చేసిన కోట.. మంచి ఉద్యోగం, మంచి జీతం వదిలేసి తనకు సినిమాల్లోకి అడుగులు వేశారు. ప్రాణం ఖరీదు (1978) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యాడు. అలా ఒక్కొక అడుగు ముందుగు వేస్తూ స్టార్ ఆర్టిస్ట్ గా ఎదిగి అశేష అభిమాన వర్గాన్ని కూడగట్టుకున్నారు కోట శ్రీనివాసరావు. దాదాపు 750కి పైగా సినిమాల్లో నటించి, తనదైన ముద్ర వేశారు. ఏ రోల్ ఇచ్చినా సరే.. అందులో పరకాయ ప్రవేశం చేసే నటన కోట సొంతం. అసలు తెరపై కోట శ్రీనివాస రావు నటిస్తారు అనడం కంటే జీవించాడు అనడం సబబు.**

మాటలో విరుపున్నా.. కంటితో నిప్పులు కురిపించాలన్నా.. మనసు నిండిన ఆనందం పండాలన్నా భావోద్వేగాలతో కన్నీటి పర్యంతం కావాలన్నా%ొ% పొరుగింటి పుల్లయ్య, ఎదురింటి ఎల్లయ్య.. పల్లెటూరి పెద్ద, పట్నంలో పిసినారి, మధ్యతరగతి మనిషి, కొడుకు కోసం తపించే తండ్రి, వార సుడి కోసం కలలు కనే ఇంటి పెద్ద%ొ% సందర్భం ఏదైనా, ఆ పాత్రలో కోట ఉంటే డైరక్టర్ బేఫికర్గా ఉండొచ్చనే క్రెడిట్ని సొంతం చేసుకున్న నటుడు కోట శ్రీనివాసరావు. ఇవాళ 750 ప్లస్ సినిమాలతో కోట శ్రీనివాసరావు నవరసనటనానుభవాన్ని గొప్పగా చెప్పుకుంటున్న ప్రతి ఒక్కరూ నెమరేసుకునే సినిమాల్లో కొన్ని మైలురాళ్లున్నాయి. వాటిలో ప్రాణం ఖరీదు సినిమాకి ప్రాధాన్యం ఉంది. అందులో ఆయన చేసింది చాలా చిన్న కేరక్టర్. బాబయ్య అనే పాత్రలో కనిపించారు కోట శ్రీనివాసరావు. ఇతనిలో స్పార్క్ ఉందని డైరక్టర్ల దృష్టిలో పడేలా చేసింది ఆయన చేసిన బాబయ్య కేరక్టర్. తెలుగు సినిమా చరిత్రలో ప్రతిఘటన గురించి ఎవరు మాట్లాడుకున్నా%ొ% ఆ సినిమాలో వడ్డి కాసు సుబ్బయ్యగా కోట శ్రీనివాసరావు చేసిన కేరక్టర్ని మర్చిపోలేరు. తెలంగాణ యాసలో ఆయన చెప్పిన డైలాగులు, పలికించిన రౌద్రం, అడుగు అడుగున కనిపించిన క్రూరత్వం.. ఆయన కేరక్టర్ని చిరస్థాయిగా నిలిపాయి. ప్రతిఘటన విడుదలయ్యాక కోట శ్రీనివాసరావు బయట కనిపిస్తే.. ఆయన్ని కోపంగా చూసిన మహిళలు కోకొల్లలట. తెరమీద ఆయన పలికించిన క్రూరత్వానికి అంతగా కనెక్ట్ అయ్యారు జనాలు.నాలుగు దశాబ్దాల కాలంలో వందలాది చిత్రాల్లో విలక్షణ పాత్రలు పోషించి ప్రేక్షకులను మెప్పించారు. విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్, హాస్య నటుడిగా తెలుగు ప్రేక్షకుల మనసుల్లో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారు. అనారోగ్యం కారణంగా కొంతకాలంగా సినిమాలకు దూరమయ్యారు. కోట మృతితో సినీ పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది.

### వ్యక్తిగత జీవితం

కోట శ్రీనివాస రావు 1942 జులై 10న కృష్ణా జిల్లా కంకిపాడులో జన్మించారు. చిన్ననాటి నుంచే నాటకాలపై ఎక్కువ ఇష్టం కలిగిన కోటా, స్టేట్ బ్యాంకులో ఉద్యోగం చేస్తుండగానే తన నటనా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకున్నారు. 1968లో రుక్మిణి దేవిను వివాహమాడిన ఆయనకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. కొడుకు కోట ప్రసాద్ 2010లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆయనకు తీరని విషాదాన్ని మిగిల్చింది. కోట శ్రీనివాసరావు సినిమాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేశారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికై ప్రజలకు సేవ చేశారు



### సినీ జీవితం

1978లో ప్రాణం ఖరీదుతో సీనీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చారు కోట అహ నా పెళ్లంట సినిమాలో హీరోయిన్ తండ్రిగా చేసిన పాత్ర కోటకు మంచి గుర్తింపు తెచ్చింది. 1985లో విడుదలైన ప్రతిఘటనతో విలన్ గా ప్రశంసలు అందుకున్నారు. ఆయన కెరీలరో ఓ మైలురాయిగా నిలిచింది. అహంకారి, గణేశ్, శత్రువు,శివ, వందేమాతరం, యముడికి మొగుడు, శివ, బొబ్బిలి రాజా,యమలీల, సంతోషం,బొమ్మరిల్లు,అతడు,రేసుగుర్రం,అత్తారింటికి దారేది, ఖైదీ నం 786, వంటి ఎన్నో సినిమాలు ఆయనకు గుర్తింపు తెచ్చాయి. తెలుగులో చివరగా 2023లో రిలీజ్ అయిన సువర్ణ సుందరి అనే సినిమాలో నటించారు.

### హాస్య పాత్రల్లో

క్రూరమైన విలన్గా నటించిన కోట శ్రీనివాసరావు కేవలం విలన్ పాత్రలకే పరిమితం కాకుండా, అనేక హాస్య పాత్రల్లో నటించి ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. ఆయన డైలాగ్ డెలివరీ, హావభావాలు, శరీర భాష హాస్య పాత్రలకు కొత్త ప్రాణం పోసేవి. కోట శ్రీనివాసరావు తెలుగు సినిమాల్లో హాస్య పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన సహజమైన నటన, విశిష్టమైన డైలాగ్ డెలివరీ, మరియు టైమింగ్తో హాస్యాన్ని పండించడంలో సిద్ధహస్తుడు. కోట శ్రీనివాసరావు, బాబు మోహన్ కాంబినేషన్ తెలుగు సినిమా కామెడీకి ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. వీరిద్దరూ కలిసి దాదాపు 60కి పైగా చిత్రాలలో నటించారు. ముఖ్యంగా మామగారు వంటి కొన్ని చిత్రాలో వీరి ద్దరూ పండించిన హాస్యం నేటి ప్రేక్షకులపై కూడా చెరగని ముద్రను వేసింది. వీరి కామెడీ ట్రాక్లు ఇప్పటికీ ప్రేక్షకులను నవ్విస్తాయి. అహ! నా పెళ్ళంట సినిమాలో లక్ష్మీపతి అనే పిసినారి పాత్రలో కోట శ్రీనివాసరావు అద్భుతంగా నటిం చారు. ఈ పాత్ర తెలుగు సినిమా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోయింది. బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్ వంటి గొప్ప హాస్యనటులతో కలిసి ఆయన పండించిన కామెడీ ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో చెరిగిపోలేదు. ఈ పాత్రలో ఆయన డైలాగులు, మేనరిజమ్స్ చిరస్థాయిగా నిలిచిపోతాయి. హలో బ్రదర్ సినిమాలో తాడిమట్టయ్య పాత్రలో కోట శ్రీనివాసరావు తనదైన శైలి హాస్యాన్ని పండించారు. ఇది కూడా ఆయన కెరీర్లో చెప్పుకోదగ్గ హాస్య పాత్రల్లో ఒకటి. హాస్యనటుడు మల్లికార్జునరావుతో కలిసి చేసిన కామెడీ చిత్ర విజయానికి ఎంతగానో దోహదపడింది. మామగారు, ప్రేమ విజేత, సీతారత్నం గారి అబ్బాయి చిత్రాలలో కోట హాస్యరసాన్ని అద్భుతంగా పండించారు.

### 750కి పైగా సినిమాల్లో

40 ఏళ్ల సినీ కెరీర్ లో తెలుగు,హిందీ, కన్నడ,మలయాళంలో మొత్తం 750కి పైగా సినిమాల్లో నటించారు. విలన్ గా, కమెడియన్ గా, తండ్రిగా ఇలా ఎన్నో రకాల పాత్రలకు ఆయన జీవం పోశారు. విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన మిమిక్రీ చేయగలిగే నైపుణ్యం, హావభావాలు, డైలాగ్ డెలివరీ అన్నీ కలిసి ఒక యాక్టర్ లో ఉండాల్సిన అన్ని లక్షణాలను కలిగి ఉన్నారు. పిసినారి పాత్రలు, అల్లరి తాతయ్య, అవినీతి నాయకుడు, కామెడీ విలన్, పోలీసు, మాంత్రికుడు వంటి విభిన్న పాత్రల్లో ఆయన జీవించారు. ఎస్.వి.రంగారావు, కైకాల సత్యనారాయణ, రావు గోపాలరావు వంటి మహానటుల తర్వాత ఆ లోటును పూరించిన నటుడు కోటా శ్రీనివాసరావు. ఆయన నటనకు అలీ నుంచి అమితాబ్ బచ్చన్ వరకు అభిమానులుగా మారారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఆయన స్థానం చిరస్థాయిగా ఉంటుంది. ఆయన నటనకు గానూ 9 నంది అవార్డులు, ఒక సైమా అవార్డు గెలుచుకున్నారు 2015లో పద్మశ్రీ అవార్డు లభించింది.

**– షేక్ అబ్దుల్ హకీం జాని, 9949429827**



### తెలంగాణ యాసమీద మక్కువ

తెలుగు సినిమాల్లో తెలంగాణ యాసను చాలా అరుదుగా వినియోగించేవారు. అదీ విలన్, కమెడియన్ క్యారెక్టర్లకు మాత్రమే మన యాసను వాడేవారు. అయితే తెలంగాణ యాసపై ఆసక్తి పెంచుకున్న కోట శ్రీనివాసరావు ( .. ఆ పదాలను ఎలా పలకాలో నేర్చుకుని మరీ సినిమాల్లో డైలాగులు చెప్పారు 1985లో ప్రతిఘటన సినిమాలో తొలిసారి మన యాసలో డైలాగులు చెప్పారు. అది అందరినీ ఆకట్టుకోవడంతో రాత్రికి రాత్రే ఆయనకు స్టార్డమ్ వచ్చింది. దీంతో తెలంగాణ ప్రజలకు కోట మరింత దగ్గరయ్యారు. ఆయన విలన్గా చేసిన చాలా పాత్రల్లో యాస.. నైజాందే ఉంటుంది. అరే భయ్, ఏందిరా భయ్, మస్తు ఉంది, పరేషన్ నై ఇలాంటి పదాలు బాగా ఆకట్టుకున్నాయి.



# 192 కి ఇంగ్లాండ్ ఆలౌట్




లార్డ్స్ టెస్ట్‌లో ఇంగ్లండ్ స్టార్ మిడిలార్డర్ ఆటగాడు జో రూట్ ఓ అత్యంత అరుదైన మైలురాయిని తాకాడు. ఈ మ్యాచ్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో రూట్ టెస్ట్‌ల్లో నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 8000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. తద్వారా సచిన్ టెండూల్కర్ (13492), మహేళ జయవర్దనే (9509), జాక్ కల్లిస్ (9033) తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈ మైలురాయిని తాకే క్రమంలో రూట్ టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిని (7564) అధిగమించాడు.కెరీర్ తొలినాళ్లలో మూడో స్థానంలో బ్యాటింగ్ చేసిన రూట్.. నాలుగో స్థానానికి మారిన తర్వాత సంచలనాలు నమోదు చేశాడు. ఈ స్థానంలో రూట్ ఎన్నో మరపురాని ఇన్నింగ్స్‌లు ఆడి తన జట్టుకు అపురూప విజయాలనందించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సూపర్ సెంచరీ చేసిన రూట్.. రెండో ఇన్నింగ్స్‌లో తన జట్టును గాడిలో పెట్టే పనిలో ఉన్నాడు. లంచ్ విరామం తర్వాత రూట్ 31 పరుగులతో క్రీజ్‌లో కొనసాగుతున్నాడు. అతనికి జతగా బెన్ స్టోక్స్ (14) ఉన్నాడు. 35 ఓవర్ల తర్వాత ఇంగ్లండ్ స్కోర్ 129/4గా ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 250 పరుగులు చేసినా పెద్ద స్కోరే అవుతుంది. ఈ పిచ్‌పై ఛేజింగ్ చాలా కష్టంగా ఉండనుంది. భారత బౌలర్లు ఇంగ్లండ్‌ను 200లోపు ఆలౌట్ చేస్తేనే ఛేజింగ్‌కు సులువుగా ఉంటుంది.ఇవాళ తొలి సెషన్‌లో టీమిండియా పేసర్లు చెలరేగిపోయారు. సిరాజ్ (7-2-11-2), నితీశ్ రెడ్డి (5-1-20-1), ఆకాశ్‌దీప్ (5-2-23-1) పదునైన బంతులతో ఇంగ్లండ్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. భారత పేస్ అటాక్ ధాటికి ఇంగ్లండ్ 87 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. డకెట్ (12), ఓలీ పోప్‌ను (4) సిరాజ్ పెవిలియన్‌కు పంపగా.. జాక్ క్రాలేను (22) నితీశ్, ఓలీ పోప్‌ను (4) సిరాజ్ పెవిలియన్‌కు పంపగా.. జాక్ క్రాలేను (22) నితీశ్, హ్యారీ బ్రూక్‌ను (23) ఆకాశ్‌దీప్ ఔట్ చేశారు.ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు తొలి ఇన్నింగ్స్‌ల్లో ఒకే స్కోర్ (387) చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్యాటింగ్ .

# నిరాశపరిచిన వైభవ్ సూర్యవంశీ




ఇంగ్లండ్ అండర్ 19 జట్టుతో జరుగుతున్న తొలి యూత్ టెస్ట్‌లో టీమిండియా భారీ స్కోర్ చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 540 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ ఆయుశ్ మాత్రే (102) సూపర్ సెంచరీతో కదంతొక్కగా.. విహాన్ మల్హోత్రా (67), అభిగ్యాన్ కుందు (90), రాహుల్ కుమార్ (85), ఆర్ఎస్ అంబరీష్ (70) అర్ధ సెంచరీలతో రాణించారు. కుర్ర చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఈ ఇన్నింగ్స్‌లో నిరాశపరిచాడు. వైభవ్ 13 బంతుల్లో 3 ఫోర్ల సాయంతో 14 పరుగులు చేసి అలెక్స్ గ్రీన్ బౌలింగ్‌లో రాల్ఫీ ఆల్బర్ట్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు.మిగతా బ్యాటర్లలో చవ్డా 11, మొహమ్మద్ ఎనాన్ 23, హెనిల్ పటేల్ 38, దీపేశ్ దేవేంద్రన్ 4, అన్మోల్‌జీత్ సింగ్ 8 (నాటౌట్) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో గ్రీన్, ఆల్బర్ట్ తలో 3 వికెట్లు తీయగా.. జాక్ హోమ్, ఆర్చీ వాన్ చెరో 2 వికెట్లు దక్కించుకున్నారు.

కాగా, ఈ మ్యాచ్‌కు ముందు ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 3-2 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. చివరి మ్యాచ్ మినహా తొలి నాలుగు మ్యాచ్‌ల్లో చెలరేగిపోయాడు.

తొలి మ్యాచ్‌లో 19 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 48 పరుగులు చేసిన వైభవ్.. రెండో వన్డేలో 34 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 45 పరుగులు.. మూడో వన్డేలో 31 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సర్ల సాయంతో 86 పరుగులు.. నాలుగో వన్డేలో ఆకాశమే హద్దుగా చెలరేగి 78 బంతుల్లో 13 ఫోర్లు, 10 సిక్సర్ల సాయంతో ఏకంగా 143 పరుగులు చేశాడు.ఐదో వన్డేలో 42 బంతులు ఎదుర్కొన్న వైభవ్ 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో, 78.57 స్ట్రయిక్‌రేట్‌తో 33 పరుగులు చేశాడు. ఈ సిరీస్‌లో వైభవ్ ఇంత తక్కువ స్ట్రయిక్‌రేట్‌తో బ్యాటింగ్ చేయడం ఇదే మొదటిసారి.

ఐదో వన్డేలో 42 బంతులు ఎదుర్కొన్న వైభవ్ 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో, 78.57 స్ట్రయిక్‌రేట్‌తో 33 పరుగులు చేశాడు. ఈ సిరీస్‌లో వైభవ్ ఇంత తక్కువ స్ట్రయిక్‌రేట్‌తో బ్యాటింగ్ చేయడం ఇదే మొదటిసారి. వైభవ్ తొలి నాలుగు మ్యాచ్‌ల్లో 130కి పైగా స్ట్రయిక్‌రేట్‌తో పరుగులు చేశాడు. వన్డే సిరీస్‌లో వైభవ్ విధ్వంసం ధాటికి ఇంగ్లండ్ యువ బౌలర్లు బెంబేలెత్తిపోయారు. వైభవ్ ప్రతి మ్యాచ్‌ల కనీసం రెండైనా సిక్సర్లు కొట్టాడు.

# వింబుల్డన్ క్వీన్ స్వియాటెక్




లండన్: పోలండ్ స్టార్ ఇగా స్వియాటెక్ అసాధారణ ఆటతో వింబుల్డన్‌లో విజయకేతనం ఎగురవేసింది. గ్రాస్ కోర్టుపై తిరుగులేని ప్రదర్శన కనబర్చిన ఇగా 2025 వింబుల్డన్ చాంపియన్‌గా నిలిచింది. శనివారం పూర్తి ఏకపక్షంగా సాగిన ఫైనల్లో ఎనిమిదో సీడ్ స్వియాటెక్ 6%-0, 6-%0తో 13వ సీడ్ అమండా అనిసిమోవా (అమెరికా)ను చిత్తు చిత్తుగా ఓడించింది. కేవలం 57 నిమిషాల్లోనే ముగిసిన ఈ పోరులో స్వియాటెక్ ముందు అమండా ఏమాత్రం నిలవలేకపోయింది. స్వియాటెక్ కెరీర్‌లో ఇది తొలి వింబుల్డన్ టైటిల్ కాగా...ఓవరాల్‌గా ఇది ఆరో గ్రాండ్‌స్లామ్. ఈ గెలుపుతో మూడు సర్ఫేస్ (హార్డ్, క్లే, గ్రాస్)లలోనూ గ్రాండ్‌స్లామ్ నెగ్గిన ప్లేయర్‌గా స్వియాటెక్ గుర్తింపు పొందింది. నాలుగు ఫ్రెంచ్ ఓపెన్‌లు, ఒక యూఎస్ ఓపెన్ ట్రోఫీ నెగ్గిన పోలండ్ స్టార్ కెరీర్‌లో ఇక ఆస్ట్రేలియన్ ఓపెన్ మాత్రమే మిగిలి ఉంది.

ఫటాఫట్...

మ్యాచ్‌కు ముందు మాజీ వరల్డ్ నంబర్‌వన్ స్వియాటెక్‌పై సహజంగానే గెలుపు అంచనాలు ఉన్నాయి. అయితే సెమీస్‌లో వరల్డ్ నంబర్‌వన్ సబలెంకాపై సంచలన విజయం సాధించిన అనిసిమోవా గట్టి పోటీనిస్తుందని అంతా భావించారు. అయితే పోలండ్ స్టార్ ముందు అమెరికన్ ప్లేయర్ ఆటలు ఏమాత్రం సాగలేదు. తొలి సెట్‌లో ఏకంగా 14 అన్‌ఫోర్స్‌డ్ ఎర్రర్స్ చేసిన అనిసిమోవా...రెండో సెట్‌లోనూ మరో 14 అన్‌ఫోర్స్‌డ్ ఎర్రర్స్‌తో ప్రత్యర్థికి మ్యాచ్‌ను అప్పగించింది. తొలి ఫైనల్ ఆడుతున్న ఒత్తిడి అమెరికన్‌లో కనిపించగా...స్వియాటెక్ మాత్రం ఎలాంటి అవకాశం ఇవ్వకుండా చెలరేగిపోయింది. 3 ఏస్‌లు సంధించిన పోలండ్ ప్లేయర్ ప్రత్యర్థి సర్వీస్‌ను 6 సార్లు బ్రేక్ చేసింది. ఆరో గ్రాండ్‌స్లామ్‌తో ఇగా విజయగర్జన చేయగా... ఓటమి అనంతరం అనిసిమోవా కన్నీళ్లపర్యంతమైంది. 2018లో స్వియాటెక్ బాలికల సింగిల్స్‌లో వింబుల్డన్ టైటిల్ నెగ్గింది. 6 స్వియాటెక్ కెరీర్‌లో ఇది ఆరో గ్రాండ్‌స్లామ్ టైటిల్ 100 గ్రాండ్‌స్లామ్‌లో స్వియాటెక్‌కు ఇది వందో విజయం. 2019లో తొలి సారి బరిలోకి దిగిన ఆమె 120 మ్యాచ్‌లలో 100 గెలిచింది.114 వింబుల్డన్ ఫైనల్ ఇలా 6%-0, 6-%0 (డబుల్ బీగెల్)తో ముగియడం 114 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. 1911 వింబుల్డన్ ఫైనల్లో డొరొతియా లాంబర్ట్ 6%-0, 6-%0తో డొరా బుత్‌బైని ఓడించింది. 1988 ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో స్టెఫీగ్రాఫ్ 6%-0, 6-%0తో నటాషా జ్వెరెవాను చిత్తు చేసింది.

## లివర్‌పూల్ ఆటగాళ్ళకు 'భావోద్వేగాలొద్దు



లివర్‌పూల్ బాస్ ఆర్నే స్లాట్ తన ఆటగాళ్ళు తమలాగే ఉండాలని మరియు జట్టు సహచరుడు డియోగో జోటా మరణాన్ని అంగీకరించినప్పుడు వారి భావోద్వేగాలను అనుసరించాలని చెప్పాడు.పోర్చుగల్ ఫార్వర్డ్ జోటా మరియు అతని సోదరుడు ఆండ్రీ సిల్వా జూలై 3న స్పానిష్ ప్రావిన్స్ జమోరాలో జరిగిన కారు ప్రమాదంలో మరణించారు.ఆదివారం కి ప్రెస్టన్ నార్త్ ఎండ్‌లో జోటా మరణించిన తర్వాత రెడ్స్ తమ మొదటి ప్రీ-సీజన్ స్నేహపూర్వక మ్యాచ్‌ను ఆడుతున్నారు.జోటా మరణం తర్వాత తన మొదటి ఇంటర్వ్యూలో, స్లాట్ లివర్‌పూల్ టీవీతో ఇలా అన్నాడు: "మనం నవ్వాలనుకుంటే, మనం నవ్వుతాముబీ మనం ఏడవాలనుకుంటే, మనం ఏడవబోతున్నాం.వారు శిక్షణ పొందాలనుకుంటే వారు శిక్షణ పొందవచ్చు, వారు శిక్షణ పొందకూడదనుకుంటే వారు శిక్షణ పొందలేరు. కానీ మీరే ఉండండి, మీ భావోద్వేగాలు మీకు చెప్పే మీరు అనుకోకండి.మేము ఎక్కడికి వెళ్లినా అతన్ని ఎల్లప్పుడూ మా హృదయాలలో, మా ఆలోచనలలో మాతో తీసుకువెళతాము."సోదరుల అంత్యక్రియలు గత శనివారం వారి స్వస్థలమైన గొండోమర్‌లో జరిగాయి, సహా పెద్ద లివర్‌పూల్ ప్రతినిధి బృందం గత శనివారం సోదరుల అంత్యక్రియలు వారి స్వస్థలమైన గొండోమర్‌లో జరిగాయి, ఆ సమయంలో స్లాట్ సహా పెద్ద లివర్‌పూల్ ప్రతినిధి బృందం హాజరైనారు.

శుక్రవారం నాడు జోటా భార్య రూట్ కార్డోసో, సోదరుల కుటుంబ సభ్యులు మరియు లివర్‌పూల్ బృందం అందరూ నివాళు లర్పించడానికి సందర్శించిన ఆన్‌ఫీల్డ్‌లో కూడా పుష్పగుచ్ఛాలు నివాళులర్పించారు.

# నదీమ్‌తో నీరజ్ ఢీ



సిలేసియా (పోలాండ్): భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా... దాయాది పాకిస్తాన్ జావెలిన్ త్రోయర్ అర్షద్ నదీమ్‌తో పోటీకి సిద్ధమవుతున్నాడు. వచ్చే నెల 16న పోలాండ్ వేదికగా జరగనున్న సిలేసియా డైమండ్ లీగ్‌లో వీరిద్దరూ బరిలోకి దిగనున్నారు. ఈ మేరకు ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య శనివారం వివరాలు వెల్లడించింది. గతేడాది పారిస్ ఒలింపిక్స్‌లో చివరిసారిగా ఈ ఇద్దరు తలపడగా... నదీమ్ జావెలిన్‌ను 92.97 మీటర్ల దూరం విసిరి స్వర్ణం కైవసం చేసుకున్నాడు. నీరజ్ 89.45 మీటర్ల దూరంతో రజతం గెలుచుకున్నాడు.అంతకుముందు 2020 టోక్యో ఒలింపిక్స్‌లో చోప్రా పసిడి పతకం నెగ్గాడు. ఇటీవల భారత్ వేదికగా తొలిసారి జరిగిన అంతర్జాతీయ జావెలిన్ త్రో ఈవెంట్ 'నీరజ్ చోప్రా క్లాసిక్' టైటిల్ గెలిచిన 27 ఏళ్ల నీరజ్ చోప్రా జోరు మీదున్నాడు. ఈ సీజన్‌లో వరుసగా మూడు టైటిల్స్‌తో అతను ఇప్పటికే 'హ్యాట్రిక్' నమోదు చేశాడు. 'నదీమ్, నీరజ్ మధ్య ఆసక్తికర పోరు ఖాయం. పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఈ ఇద్దరు ఒకే టోర్నమెంట్‌లో పాల్గొంటుండటం ఇదే తొలిసారి. ఒకరు ప్రపంచ చాంపియన్, మరొకరు ఒలింపిక్ చాంపియన్. వారి మధ్య సమరాన్ని చూసేందుకు పోలాండ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పాకిస్తాన్ అథ్లెట్ యూరోపియన్ లీగ్‌ల్లో పాల్గొనడం చాలా తక్కువ. మరి ఈ సారి అతడికి నీరజ్‌కు మధ్య పోటీ ఎలా సాగుతుందో చూడాలి' అని లీగ్ నిర్వాహకులు వెల్లడించారు. ఈ ఏడాది తొలిసారి 90 మీటర్ల మార్క్ దాటిన నీరజ్ చోప్రా... మే నెలలో జరిగిన దోహా డైమండ్ లీగ్‌లో జావెలిన్‌ను 90.23 మీటర్ల దూరం విసిరి తన అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసుకున్నాడు.పారిస్ ఒలింపిక్స్ తర్వాత వరుసగా టోర్నీల్లో పాల్గొంటున్న నీరజ్ దిగ్గజ కోచ్ జాన్ జెలెజ్నీ దగ్గర శిక్షణ తీసుకుంటున్నాడు. మరోవైపు 28 ఏళ్ల నదీమ్... ఒలింపిక్ చాంపియన్‌గా నిలిచిన అనంతరం కేవలం ఒక్క టోర్నీలో మాత్రమే పాల్గొన్నాడు. సెప్టెంబర్‌లో టోక్యో వేదికగా ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ జరగనున్న నేపథ్యంలో ఈ లీగ్ ప్రాధాన్యత సంతరించుకుంది. 2023లో వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన నీరజ్ దాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు

# జ్యోతి ట్రిపుల్ ధమాకా




ఆర్చరీ ప్రపంచకప్‌లో భారత ఆర్చర్లు పతక బోణీ కొట్టారు. తెలుగమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ.. ఏకంగా మూడు విభాగాల్లో పతకాలు సాధించి సత్తాచాటింది.మాడ్రిడ్: ఆర్చరీ ప్రపంచకప్‌లో భారత ఆర్చర్లు పతక బోణీ కొట్టారు. తెలుగమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ.. ఏకంగా మూడు విభాగాల్లో పతకాలు సాధించి సత్తాచాటింది. కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో రజతం సాధించిన జ్యోతి.. కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌తో పాటు మిక్స్‌డ్ విభాగంలోనూ మెడల్స్ సొంతం చేసుకుంది. శనివారం జరిగిన మహిళల కాంపౌండ్ ఇండివిడ్యువల్ ఫైనల్‌లో జ్యోతి.. 147-148తో బ్రిటన్ ఆర్చర్ ఎల్లా గిబ్సన్ చేతిలో ఓడి రజతంతో సరిపెట్టుకుంది. ఇక కాంపౌండ్ ఈవెంట్ ఫైనల్‌లో జ్యోతి, పర్‌నీత్ కౌర్, ప్రతీక ప్రదీప్‌తో కూడిన భారత త్రయం.. 225-227తో చైనీస్ తైపీ చేతిలో ఓడింది.తొలి గేమ్‌లో ఇరు జట్లు తలా 57 పాయింట్లు సాధించగా.. రెండో గేమ్‌లో ప్రత్యర్థి కంటే భారత్ 2 పాయింట్లు ముందంజలోనే ఉంది. మూడో గేమ్‌లో తైపీ ఆర్చర్లు భారత్ ఆధిక్యాన్ని ఒక పాయింట్‌కు తగ్గించగా కీలకమైన నాలుగో గేమ్‌లో జ్యోతి బృందం 55 పాయింట్లు స్కోరు చేయగా తైపీ ఆటగాళ్లు 58 పాయింట్లతో స్వర్ణాన్ని ఎగురేసుకుపోయారు. ఇక ఇదే విభాగం మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ కాంస్య పోరులో జ్యోతి, రిషభ్‌తో కూడిన భారత్.. 156-153తో ఎల్ సాల్వెడార్‌ను ఓడించి కాంస్యం గెలుచుకుంది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో సెమీస్ చేరిన పర్‌నీత్ కౌర్.. నాలుగో స్థానంలో నిలిచింది.

# ఆఖరి ఓవర్ థ్రిల్లర్ ఇంగ్లండ్‌దే గెలుపు



ఇంగ్లండ్ గడ్డపై తొలి టీ20 సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు చివరి మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఓపెనర్ షఫాలీ వర్మ(75) అర్ధ శతకంతో పోరాడినా మిడిలార్డర్ వైఫల్యంతో భారీ స్కోర్ చేయలేకపోయింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో ఓదార్పు విజయం సాధించింది. ఇప్పటికే మూడింటా గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఐదు టీ20ల సిరీస్‌ను 3-2తో కైవసం చేసుకుంది. ఆద్యంతం గొప్పగా రాణించి 10 వికెట్లు తీసిన తెలుగమ్మాయి శ్రీ చరణికి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది.నామమాత్రమైన ఐదో టీ20లో భారత మహిళల జట్టు పేలవ ప్రదర్శన కనబరిచింది. ఓపెనర్ స్మృతి మంధాన(8) విఫలమైనా.. షఫాలీ వర్మ(75) అర్ధ శతకంతో మెరుపు ఆరంభం ఇచ్చింది. ఆమె జోరుతో భారీ స్కోర్ అందుకోవడం ఖాయమనిపించింది. కానీ, చార్లీ డీన్ టాపార్డర్‌ను కూల్చి పరుగుల వేగాన్ని అడ్డుకుంది. జెమీమా .

సూర్య

హైదరాబాద్

సోమవారం

14 జూలై 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

## మంచి ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా

# 'జూనియర్'

### సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్



**పముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్టైనర్ 'జూనియర్'తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. వారాహి చలన చిత్రం బ్యానర్పై రజని కొర్రపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమా పాటలు చార్టస్టర్ హిట్ అయ్యాయి. టీజర్, ట్రైలర్ కి ట్రిమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రానికి స్టార్ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ డివోపీగా పని చేస్తున్నారు. సినిమా జూలై 18న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.**

**ఈ ప్రాజెక్టు ఎలా స్టార్ట్ అయింది?**

-నిర్మాత సాయి గారితో నాకు మంచి పరిచయం ఉంది. ఆయనతో 'ఈగ' సినిమా చేశాను. ఆర్ఆర్ఆర్ తర్వాత ఈ సినిమా గురించి చెప్పారు. డైరెక్టర్ రాధాకృష్ణ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. మంచి ప్రొడక్షన్ హౌస్, టెక్నికల్ టీం కూడా చాలా బాగుంది. అలా ఈ ప్రాజెక్ట్ చేయడం జరిగింది.

**ఈ కథలో మిమ్మల్ని అట్రాక్ట్ చేసిన ఎలిమెంట్ ఏమిటి ?**

-కొత్తవారిని పరిచయం చేసినప్పుడు ఫ్యామిలీ డ్రామా జానర్ కి వెళ్ళరు. డాన్సు ఫైట్లు ఉంటే చాలు అనుకుంటారు. కానీ ఈ సినిమాలో స్ట్రాంగ్ ఎమోషన్ ఉంది. అది నాకు చాలా ఇంప్రెస్ చేసింది. కొత్త హీరో ఇలాంటి ఛాలెంజ్ తీసుకొని చేయడం అనేది నాకు చాలా నచ్చింది

**హీరో కిరీటి గురించి?**

-కిరీటి చాలా హార్డ్ వర్కర్. చాలా అద్భుతమైన డాన్సర్. యాక్షన్ చాలా బాగా చేస్తాడు. తన యాక్టింగ్ కూడా చాలా బాగుంది. తను బ్యాలెన్స్డ్ యాక్టర్. తను వన్ ఆఫ్ ది బెస్ట్ న్యూ కమ్మర్.

**మీరు రాజమౌళి గారితో పెద్ద కాన్వాస్ సినిమాలు చేశారు. ఇప్పుడు జూనియర్ లాంటి న్యూ కమ్మర్ సినిమాని ఎంచుకోవడానికి కారణం?**

-ప్రతి సినిమా దేనికదే ప్రత్యేకం. ఒక హెవీ గ్రాఫిక్స్ సిజీ వర్క్ ఉన్న సినిమా తర్వాత ఇలాంటి సినిమా చేయడం నాకూ రిఫ్రెష్ గా అనిపించి చేశాను. ఇందులో ఉన్న కోర్ ఎమోషన్ నాకు చాలా నచ్చింది. ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాస్ రావడం తగ్గిపోయింది. ఇలాంటి సమయంలో ఈ సినిమా చేసే అవకాశం రావడం ఆనందంగా ఉంది.

**-ఈ సినిమా పాటలు జనాలకి నచ్చాయి. వైరల్ వయ్యారి**

పాటలో కిరీటి శ్రీలీల డ్యాన్సులు అందరినీ ఆకట్టుకున్నాయి. ట్రైలర్ కూడా బాగా నచ్చింది. ప్రమోషనల్ కంటెంట్ అంతా బాగా రీచ్ అవుతుంది. కచ్చితంగా సినిమాని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు.

**మీరు ఒక సినిమాని సెలెక్ట్ చేసుకోవాలంటే కథలో ఎలాంటి ఎలిమెంట్స్ చూస్తారు?**

స్టోరీ ఎమోషనల్ గా మూవ్ అవుతుందో లేదో చూస్తాను. అది చాలా ఇంపార్టెంట్. ఎమోషన్ మనల్ని కదిలించకపోతే మిగతా ఎలాంటి ఎలిమెంట్స్ ఉన్నా కూడా వర్కౌట్ అవ్వదు.

**మీరు రాజమౌళి గారితో కంటిన్యూగా పని చేశారు కదా..ఇప్పుడు చేస్తున్న సినిమాకి గ్యాప్ రావడానికికారణం ఏమిటి?**

-ఇప్పుడే కాదండి. గతంలో కూడా రాజమౌళి గారు నేను వరుసగా సినిమాలు చేస్తున్నప్పుడు మధ్యలో గ్యాప్ ఉండేది. విక్రమార్కుడు, మర్యాద రామన్న నేను చేయలేదు. దీనికి షాక్ అవ్వాల్సిన అవసరం లేదు(నవ్వుతూ) తర్వాత మేము కలిసి పని చేస్తాం.

**రవిచంద్రన్ గారితో పనిచేయడం ఎలా అనిపించింది?**

రవిచంద్రన్ గారు గ్రేట్ యాక్టర్. ఆయన ఏజ్ లో ఆయనకున్న ఎనర్జీ చూస్తే అన్ బిలియబుల్ అనిపిస్తుంది. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ గ్రేట్ ఎక్స్పీరియన్స్

**జెనీలియా గారి క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో చాలా డిఫరెంట్ జెనీలియాని చూశారు. ఈ సినిమాలో ఆమె పాత్ర, పెర్ఫార్మన్స్ సరికొత్తగా ఉంటుంది. ఆడియన్స్ చాలా సర్ప్రైజ్ అవుతారు.

**డైరెక్టర్ గారి గురించి ?**

-డైరెక్టర్ రాధాకృష్ణ చాలా క్లియర్ విజన్ ఉన్న డైరెక్టర్. ఆయనకు ఏం కావాలో చాలా క్లారిటీ ఉంటుంది. ఆయన కథ చెప్పిన విధానం తీసిన విధానం నాకు చాలా నచ్చింది. డైరెక్టర్ కి క్లారిటీ చాలా ఇంపార్టెంట్. ఆ క్లారిటీ ఆయనలో ఉంది.

**నిర్మాత సాయి గారి గురించి?**

-ఒక కొత్త హీరోని ఎంత అద్భుతంగా లాంచ్ చేయాలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ప్రొడక్షన్ చేశారు. ఒక మంచి సినిమా అందించాలనే పాషన్ తో పని చేశారు. చాలా అద్భుతమైనటువంటి టెక్నికల్ టీం ని ఎంపిక చేసుకున్నారు దేవిశ్రీప్రసాద్ గారి మ్యూజిక్, పీటర్ హెయిన్ లాంటి ఫైట్ మాస్టర్.. టెక్నికల్ గా సినిమా చాలా స్ట్రాంగ్ గా ఉంటుంది వారాహి ప్రొడక్షన్ లో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మీకు దర్శకత్వం చేసే ఆలోచన ఉందా?**

-ఆలోచన అయితే ఉంది. అదే అయితే అది ఇప్పుడే కాదు. దానికి ఇంకా చాలా సమయం ఉంది. కొన్ని కథల మీద వర్క్ చేయడం జరుగుతుంది.

**మీ జర్నీని చూసుకున్నప్పుడు ఎలా అనిపిస్తుంది?**

-ఇండస్ట్రీ లోకి వచ్చి 25 ఏళ్ల అవుతుంది. ఈ 25 ఏళ్ళు మంచి సినిమాలు చేస్తున్నాం, చక్కగా పనిచేస్తున్నామనే పేరు తెచ్చుకోవడం చాలా ఆనందంగా ఉంది. బాహుబలి, ఆర్ఆఆర్ లాంటి సినిమాలు చేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

**కొత్తగా చేస్తున్న సినిమాలు గురించి?**

-స్వయంభు చేస్తున్నాను. అది బహుబలి లాంటి జోనరు. రాజులనాటి కథ. అలాగే ఇండియన్ హౌస్ సినిమా చేస్తున్నాను.



## 'పెద్ది'లో సూపర్ స్టార్

# శివ రాజ్ కుమార్ ఫస్ట్ లుక్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.కన్నడ సూపర్స్టార్ శివరాజ్కుమార్ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈరోజు ఆయన పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ శివరాజ్కుమార్ ఫస్ట్ లుక్ని రిలీజ్ చేశారు. ఇంటెన్స్ చూపు, రఫ్ అండ్ టఫ్ లుక్తో శివరాజ్కుమార్ కనిపించే తీరు అదిరిపోయింది. ఈ చిత్రంలో 'గౌర్నాయుడు' అనే పవర్ ఫుల్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్గా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రానికి స్టార్ డివోపీ ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటర్. వినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ చేశారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది

# VISA - వింటారా సరదాగా'

## టీజర్ విడుదల

ఒక వైపు అగ్ర కథానాయకులతో భారీ చిత్రాలు చేస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తోంది ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్. సితార సంస్థ నుంచి వస్తున్న మరో విభిన్న చిత్రం 'VISA- వింటారా సరదాగా'.

'VISA- వింటారా సరదాగా' టీజర్ ఆవిష్కరణ శనివారం(జూలై 12) ఉదయం జరిగింది. అమెరికా నేపథ్యంలో సాగే ఈ చిత్ర టీజర్ అద్భుతంగా ఉంది. ఎన్నో కలలతో కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టిన తెలుగు విద్యార్థుల ప్రయాణాలను చూపిస్తూ టీజర్ ఎంతో అందంగా సాగింది. స్నేహం, ప్రేమ, గందరగోళం, ఊహించని సవాళ్లు వంటి అంశాలతో టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా నడిచింది. భావోద్వేగాల తో నిండిన ఓ మధుర ప్రయాణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నామనే హామీని టీజర్ ఇచ్చింది. 'VISA- వింటారా సరదాగా' టీజర్ లో కథానాయకుడికి పాడ్కాస్టింగ్ అలవాటు ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాత్రకు మరియు ఆధునిక విద్యార్థి అనుభవాలకు అది కొత్తదనాన్ని తీసుకొచ్చింది.

ఈ యూత్ ఫుల్ ఎంటర్టైనర్ లో అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇద్దరూ ఆయా పాత్రల్లో చక్కగా ఒదిగిపోయి టీజర్కి అందాన్ని తీసుకొచ్చారు. రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, హర్ష చెముడు కూడా ముఖ్య పాత్రల్లో నటించారు. ఇంటి నుండి దూరంగా జీవితాన్ని గడుపుతున్న ఒక తరం జీవితాలను ప్రతిబింబించేలా వీరి పాత్రలు ఉన్నాయి. ఉద్భవ్ రఘు దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్న 'VISA% - వింటారా సరదాగా', తెలుగు సినిమాకు ఒక కొత్త స్వరాన్ని తీసుకువస్తుంది. ప్రేమ, హాస్యం, భావోద్వేగాల మేళవింపుతో ఓ మంచి కథను ఈ తరం మెచ్చేలా తెరపైకి తీసుకొస్తున్నారు ఉద్భవ్. సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ అందించిన అద్భుతమైన నేపథ్య సంగీతం ఈ టీజర్ను మరింత ఉన్నతంగా మలిచింది. హృదయాలను తాకే మధుర సంగీతానికి ఈ చిత్రం వేదిక కానుందని టీజర్ తోనే అర్థమవుతోంది.

అమెరికా నేపథ్యంలో గొప్ప నిర్మాణ విలువలు, సుందరమైన విజువల్స్ తో సాంకేతికంగా ఉన్నతమైన చిత్రాన్ని చూడబోతున్నాం. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులు మెచ్చేలా వినోదాత్మక చిత్రంగా "VISA- వింటారా సరదాగా' రూపుదిద్దుకుంటోంది.



# 16న నేషనల్ క్రష్ రశ్మిక "ది గర్ల్ ఫ్రెండ్"

## 'నదివే...' లిరికల్ సాంగ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఈ రోజు "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి 'నదివే...' లిరికల్ సాంగ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ పాటను ఈ నెల 16వ తేదీన రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. 'నదివే...' పాటను బ్యూటిఫుల్ మెలొడీగా కంపోజ్ చేశారు మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్. చిత్రీకరణ తుది దశలో ఉన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయబోతున్నారు.

# 'మయసభ' టీజర్ విడుదల

## ఆగస్ట్ 7 నుంచి సోనీ లివ్లో స్ట్రీమింగ్



వైవిధ్యమైన కంటెంట్తో ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తోన్న వన్ అండ్ ఓన్లీ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ సోనీ లివ్ తాజాగా మరో డిఫరెంట్ వెబ్ సిరీస్తో అలరించటానికి సిద్ధమవుతోంది. అదే 'మయసభ'. 'రైజ్ ఆఫ్ ది టైటాన్స్' ట్యాగ్ లైన్. వెర్సటైల్ ఫిల్మ్ మేకర్ దేవా కట్టా, కిరణ్ జయ కుమార్ దర్శకత్వంలో హిట్ మ్యాన్ అండ్ ప్రూడోస్ ప్రొడక్షన్స్ ఎల్.ఎల్.పి బ్యానర్పై విజయ్ కృష్ణ లింగమనేని, శ్రీహర్ష రూపొందించారు.

ఇద్దరు గొప్ప స్నేహితులు.. అయితే వారి రాజకీయ ప్రస్థానాలు వారి మధ్య తెలియని దూరాన్ని పెంచాయి. మానసికంగా ఎంత దగ్గరి వారైనా రాజకీయ చదరంగంలో ఒకరిపై ఒకరు ఎత్తులు వేసుకోక తప్పలేదు. అలాంటి ఇద్దరు స్నేహితుల కథే 'మయసభ'. ఇందులో కాకర్ల కృష్ణమ నాయుడు పాత్రలో ఆది పినిశెట్టి, ఎం.ఎస్.రామిరెడ్డి పాత్రలో చైతన్య రావు, ఐరావతి బసు పాత్రలో దివ్య దత్తా నటించారు.

జీవితంలో ఏదో సాధించాలి, ప్రజలకు అండగా నిలబడాలనే లక్ష్యంతో రాజకీయాల్లో అడుగు పెట్టిన ఇద్దరు స్నేహితుల దారులు ఎలా మారాయి? చెట్టాపట్టాలేసుకుని తిరిగిన వారే.. రాజకీయ గమనంలో ప్రత్యర్థులుగా ఎలా మారారు. ఇద్దరి గొప్ప స్నేహితుల మధ్య ఉండే స్నేహం, మానసిక సంఘర్షణ.. పొలిటికల్ జర్నీలో వారు ఎదుర్కొన పరిస్థితులను భావోద్వేగంగా ఆవిష్కరించిన వెబ్ సిరీస్ 'మయసభ'. ఈ సిరీస్ సోనీ లివ్లో ఆగస్ట్ 7 నుంచి తెలుగు, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈసందర్భంగా శనివారం రోజున సోనీ లివ్ 'మయసభ' ట్రైలర్ను విడుదల చేశారు. .

# 'కొత్తపల్లిలో ఒకప్పుడు' డిఫరెంట్ మూవీ

## డైరెక్టర్ ప్రవీణ పరుచూరి

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ చేస్తున్న రూరల్ కామెడీ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. %జ/ా% కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అనుబంధం కలిగిఉన్న నటి-చిత్రనిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఫస్ట్ లుక్, టీజర్ ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఈ నెల 18న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా టీం ప్రెస్ మీట్ నిర్వహించింది. ప్రెస్ మీట్ లో హీరో మనోజ్ చంద్ర మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. 'కొత్తపల్లిలో ఒకప్పుడు' సినిమాలో ఇది ఒక చోటు. కానీ ఈ సినిమా మా గుండెల్లో చోటు. 18 వ తారీఖున మీ గుండెల్లోకి దూసుకొస్తున్నాము. మా కలని నిజం చేసిన ప్రొడ్యూసర్, డైరెక్టర్ ప్రవీణ గారికి కృతజ్ఞతలు. స్పిరిట్ మీడియా ద్వారా నన్ను పరిచయం చేస్తున్న రానా గారికి ధన్యవాదాలు. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఆర్టిస్టు టెక్నీషియన్ కష్టాన్ని నేను దగ్గర నుండి చూశాను. వారికి నేను జీవితాంతం రుణపడి ఉంటాను. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మీరందరూ థియేటర్స్ కొచ్చి సపోర్ట్ చేసి మా సినిమాని ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. ప్రవీణ పరుచూరి సినిమాల్లో నటించాలంటే నటిస్తే సరిపోదు జీవించాలి. అలా రామకృష్ణ క్యారెక్టర్ కి నేను ప్రాణం పోశాను. మీరందరూ కూడా ఈ సినిమాని ఆస్వాదిస్తారని భావిస్తున్నాను. తప్పకుండా థియేటర్స్ లోకి రండి. మిమ్మల్ని డిసప్పాయింట్ చెయ్యము. థాంక్యూ సో మచ్'అన్నారు.

డైరెక్టర్ ప్రవీణ పరుచూరి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇది నా మూడో సినిమా. అందులో ఏదో ఒక ప్రత్యేకత ఉండాలని అనుకున్నాను. ఒక పల్లెటూర్ని ఒక ఫారిన్ సినిమాటోగ్రాఫర్ తో షూట్ చేయించాం. ఈ సినిమాకి ఒక ఫారిన్ డీవోపీ పనిచేస్తున్నారు. నేను ఫస్ట్ సినిమా కేరాఫ్ కంచరపాలెం తీశాను. జీవితంలో ఒక్క సినిమా చాలు అనుకున్నాను. ఆ సినిమాకి ఆడియన్స్ చాలా పెద్ద విజయాన్ని ఇచ్చారు. ఆడియన్స్ ఎంకరేజ్మెంట్ నన్ను చాలా ఆశ్చర్యపరిచింది. ప్రేక్షకుల ప్రోత్సాహం వలన నేను మరో సినిమా తీయగలిగాను. కేరాఫ్ కంచరపాలెం సినిమాని చాలామంది థియేటర్స్ లో చూడలేదని చెప్తుంటారు. దయచేసి ఈ సినిమాని మాత్రం థియేటర్స్ లో మిస్ అవ్వొద్దు. సినిమా చాలా గమ్మత్తుగా ఉంటుంది. సినిమా చూస్తున్నప్పుడు చాలా హాయిగా నవ్వుకుంటారు. సెకండ్ హాఫ్ లో నా స్టైల్ లో కొన్ని సెన్సిబిలిటీస్ కాన్సెప్ట్స్ ఉంటాయి. తప్పకుండా ఆలోచన కలిగించేలా ఉంటుంది. జులై 18న ఎవరు కూడా థియేటర్స్ లో మిస్ అవ్వొద్దు అని కోరుకుంటున్నా. నేను ఈసారి నేను డైరెక్షన్ చేసిన సినిమా ఇది. మీ మీద నమ్మకంతోనే చేశాను. ఈ సినిమాని ఆదరిస్తారని మీపై నాకు పూర్తి నమ్మకం ఉంది'అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040